1

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

'ఆరెకటికల సమస్యలను పరిష్కరించాలి'



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లు గడుస్తున్న విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో అత్యంత వెనుకబడ్డ ఆరెకటిక సామాజిక వర్గాన్ని ఏ ప్రభుత్వం పట్టించుకోలేదని, వారు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఆరెకటిక సంఘం జాతీయ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ చెకోలేకర్ శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అన్ని రంగాలలో వెనుకబడ్డ ఆరెకటికల సమస్యల డిమాండ్ల సాధనకై 10న నగరంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరెకటికలకు ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని, ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.200 కోట్ల నిధులను విడుదల చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని, జియాగూడలోని మండీని అభివృద్ధి చేయాలని, అలాగే మూసీవేసిన వాటిని తిరిగి పునరుద్ధరించాలని ఆయన కోరారు. 10న నిర్వహించే బహిరంగ సభను ఆరెకటికలు అధిక సంఖ్యలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

స్థానిక సమస్యల పరిష్కారాన్ని కృషి



నవతెలంగాణ-అంబర్‌పేట

స్థానిక సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్ న్యూ పటేల్‌నగర్, నరేంద్ర నగర్‌లో అంబర్‌పేట కార్పొరేటర్ ఇ.విజయ్‌కుమార్ గౌడ్ స్థానిక అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ స్థానిక బస్తీ ప్రజలతో సంబంధిత అధికారులతో కలిసి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ న్యూ పటేల్ నగర్‌లో నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని అందుకు కావాల్సిన ఏర్పాట్లను త్వరితగతిన పరిశీలించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డీఈ ప్రశాంతి, ఏఈ శ్రీగంధ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు డివిజన్ మాజీ అధ్యక్షులు మల్లేష్ యాదవ్, డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్, వంగల శేఖర్, శివ, లక్ష్మణ్, రేణుకా, మేకల మారుతి, ప్రణయ్, అరుణమ్మ, కలమ్మ, తదితరులు పాల్గొన్నారు.



బస్తీలలో మౌలిక సదుపాయాలకు చర్యలు తీసుకుంటాం

- ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలోని బస్తీలో మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ తెలిపారు. మంగళవారం జెమినీ కాలనీ, దయారా మార్కెట్, మనమ్మ గల్లి, సాగర్లాల్ హాస్పిటల్ రోడ్, పాదయాత్ర నిర్వహించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జెమినీ కాలనీవాసులు కలుషిత నీటి సరఫరా జరుగుతుందని రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఫిర్యాదు చేశారు. వీధి దీపాలు పనిచేయడం లేదని దయారా మార్కెట్‌లో రోడ్లతో ఇబ్బందులు పడుతున్నామని దుమ్మి ధూళి సమస్య వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడానికి వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిరక్షించాలని కోరారు. మణమ్మ గల్లీలో డ్రయినేజీ పైప్‌లైన్ ఏర్పాటు కోసం వెంటనే పనులు ప్రారంభించాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ డీఇలు సన్నీ, గీత, వాటర్ వర్క్స్ డీజీఎం మోహన్ రాజ్, జీఎం శివ సాయి, బీఆర్‌ఎస్ నాయకులు ముఠా జై సింహా, డివిజన్‌ల అధ్యక్షులు కొండ శ్రీధర్ రెడ్డి, శంకర ముదిరాజ్, మీడియా ఇన్‌చార్జీ ముచ్చకుర్తి ప్రభాకర్, దీన్ దయాల్ రెడ్డి, అరుణ్ కుమార్, డేవిడ్ రాజ్, బల్ల శ్రీనివాస్ రెడ్డి, కడప సురేందర్, నేత శ్రీనివాస్, మహమ్మద్ ఖదీర్, సురేందర్, ధర్మేందర్, సత్యనారాయణ బాబు, పూస గోరఖ్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

అంబర్‌పేట ఫ్లైఓవర్ కింద అగ్నిప్రమాదం

- ఎగిసి పడిన మంటలు



నవతెలంగాణ-అంబర్‌పేట

అంబర్‌పేట చే నంబర్ వద్ద ఫ్లైఓవర్ కింది భాగంలో నిర్మాణ సామగ్రి ఉంచిన ప్రదేశంలో మంగళవారం ఉదయం అగ్ని ప్రమాదం సంభవించింది. ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి కావడంతో క్రింది భాగంలోని నిర్మాణ సామాగ్రిని సిబ్బంది తరలిస్తున్నారు. వెల్డింగ్ చేసే క్రమంలో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగాయి. దట్టమైన పొగతో మంటలుఎగిసిపడుతుండడంతో స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు. దీంతో అంబర్‌పేట, కాచిగూడ పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని నీళ్లను చల్లి మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణా నష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

బస్తీలోని సమస్యలను పరిష్కరించాలి

కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్‌కు దోభి ఘాట్ బస్తీ వాసుల వినతి



నవతెలంగాణ-ముషీరాబాద్

గాంధీనగర్ డివిజన్,అశోక్ నగర్ సమీపంలోని దోభీ ఘాట్ బస్తీ వాసులు తమ బస్తీలోని సమస్యలను పరిష్కరించాలని మంగళవారం గాంధీనగర్ డివిజన్ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్‌ని తన కార్యాలయంలో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. దోభిఘాట్ బస్తీ వాసులు బస్తీలో శబాద్ బండల ఏర్పాటు, సేవరేజీ, మంచినీటి నూతన పైప్ లైన్లు ఏర్పాటు చేయాలని, అలాగే స్థానికుల అవసరం మేరకు బస్తీలో ఒక మంచినీటి నల్లా ఏర్పాటు చేయాలని వీటితో పాటు దోభి ఘాట్‌లో తమ బస్తీ వాసుల కొరకు కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని కార్పొరేటర్ కోరారు. సానుకూలంగా స్పందించిన కార్పొరేటర్ పావని బస్తీ వాసులతో మాట్లాడుతూ ప్రజల అవసరాలు వినతి మేరకు దోభి ఘాట్‌లో కావాల్సిన అభివృద్ధి పనులపై వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి త్వరలో పనులను ప్రారంభించే దిశగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ధోభి ఘాట్ బస్తీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, శ్రీ శాంతి రజక సహకార సంఘం ప్రతినిధులు నాగేష్,రమేష్, మల్లికార్జున్, సురేష్, నాగరాజ్,పలువురు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని డాక్టర్ సాయి ప్రియ అన్నారు. రోజు రోజుకూ ఎండలు మండుతు న్నాయని మధ్యాహ్నం వేళ ఎండ ఎక్కువగా ఉన్నప్పు డు బయటకు వెళ్లకుండా ఉంటే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవి తాపానికి వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ఎండకు వెళ్తే ప్రజలు డీహైడ్రేషన్‌కు గురయ్యే అవకాశం ఉందని మేతర్ బస్తీ సూర్య నగర్ బస్తీ దవాఖాన డాక్టర్ సాయి ప్రియ అన్నారు. మంగళవారం బస్తీ దవాఖా నాలో ఆమె మాట్లాడుతూ.. వేసవి కాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. పిల్లలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండల్లో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఏదైనా పని మీద వెళితే టోపీ పెట్టుకొని వెళ్లాలని అరగంటకోసారి నీరు, ఏమాత్రం అవకాశం ఉన్న కొబ్బరినీళ్లు , పండ్ల రసాలు, మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. తల నొప్పి, కళ్లమంటలు, నీరసంగా అనిపిస్తే వడదెబ్బకు సంకేతంగా గుర్తించుకోవాలన్నారు. వెంటనే వైద్యుని సంప్రదించాలని తెలిపారు. ఎండలో తిరిగి తిరిగి ఇంటికి రాగానే ఫ్రిడ్జ్‌లోని చల్లని నీరు తాగ కూడదన్నారు. విశ్రాంతి తీసుకున్న తరువాత కుండలో నీరు తాగితే మంచిదని చెప్పారు. ఈ సీజన్‌లో అతిసార, కలరా వంటివి సోకుతుంటాయని చెప్పారు. వీటికి కారణం ఆహార కల్తీ ముఖ్య కారణమన్నారు. రోడ్ల పక్కన విక్రయించే పానీపురి, బజ్జీలు వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ఈసీజన్ లో కాటన్ దుస్తులు ధరించాలని సూచించారు.

'భారతీయ కిసాన్ సంఘ్'

రైతుల సంక్షేమానికి పనిచేసే సంస్థ

- భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర నాయకులు మాదిరెడ్డి రాజిరెడ్డి



నవతెలంగాణ-నాగోల్

భారతీయ కిసాన్ సంఘ్ రాజకీయ పార్టీల కు అతీతంగా నిరంతరం రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తూ రైతులందరిని ఒకే తాటిపై తెచ్చేందుకు పనిచేస్తుందని భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ సంఘటన మంత్రి మాదిరెడ్డి రాజిరెడ్డి అన్నారని భారతీయ కిసాన్ సంఘ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి నోముల గోవర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం రం గారెడ్డి జిల్లా కందుకూరు, మహేశ్వరం మం డలాలకు సంబంధించిన రైతులు పండించిన కూరగాయలు అమ్ముకునే ఫలక్నుమా రైతు బజార్ సందర్శించి వారి సమస్యల్ని తెలుసుకొని భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాజిరెడ్డి మాట్లాడుతూ భారతీయ కిసాన్ సంగ్ ఆవశ్యకతను వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు బజార్ సెక్రటరీ శ్రీ ఆరిఫ్, రంగారెడ్డి జిల్లా మహిళా ప్రముఖ్ శ్రీ రామేశ్వరి దేవి, కార్యవర్గ సభ్యులు రవిందర్ రెడ్డి, బండ ఆంజనేయులు, కందుకూ రు మండల కార్యదర్శి ఈశ్వర్ గౌడ్,ట్రెసరర్ జె.కె శ్రీనివాస్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శ్రీ శంకర్ రెడ్డి, భారతీయ కిసాన్ సంఘ్ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నట్లు గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

డిప్యూటీ డైరెక్టర్ సమావేశం..

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

బీసీ కార్పొరేషన్ డిప్యూటీ డైరెక్టర్ ఆశన్న మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానమంత్రి విశ్వకర్మ మార్గదర్శకాలు వాటి అమలులో వస్తున్న కళానైపుణ్య, వృత్తులను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ సంప్రదాయ వృత్తుల వారికి ఆధునిక దృక్పతంతో ఆర్థిక పుష్టిని కలిగించి వ్యాపార అభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మొగిలిగిద్ద వినోద్ కుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి.చక్రవర్తి, రాష్ట్ర నాయకులు యు శ్రీనివాస్, పి.శివకుమార్, పి.దేవేందర్ బీసీ కార్పొరేషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగించుకోవాలి

- జిల్లా బీసీ అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు ఆశన్న



నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లాలోని అర్హులైనవారు పీఎం విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు ఆశన్న కోరారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయంలో బీసీ కుల సంఘాలు, ఎన్‌జీవోస్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీఎం విశ్వకర్మ పథకం గురించి అలాగే ఎలా దరఖాస్తు చేసుకోవాలనీ దానిపై వారికి అవగాహన కల్పించారు. అనంతరం ఆశన్న మాట్లాడుతూ చేతి వృత్తులు, పనిముట్లతో పనిచేస్తూ, కుటుంబ సాంప్రదాయ వృత్తులలో నిమగ్నమైన హస్తకళాకారుడు లేదా వృత్తికళాకారుడు పీఎం విశ్వకర్మ పథకానికి అర్హులనీ, లబ్ధిదారునికి రిజిస్ట్రేషన్ తేదీ నాటికీ కనీసం 18 ఏండ్ల వయసు ఉండాలన్నారు. రిజిస్ట్రేషన్ తేదీ నాటికీ పై వృత్తులలో ఉండాలనీ, గత 5 ఏండ్లలో స్వయం ఉపాధి, వ్యాపార అభివృద్ధికి కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ పథకాల కింద రుణంపొంది ఉండకూడదన్నారు. కుటుంబంలో ఒకరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందనీ, దరఖాస్తుదారునికి పాన్‌కార్డు తప్పనిసరిగా ఉండాలన్నారు. పైఅర్హతలు కలిగిన కుల వృత్తుల వారు కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి.. పీఎం విశ్వకర్మడార్ట్‌జీఓవీ డార్ట్‌ఇన్‌వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు దారులకు పీఎం విశ్వకర్మ పథకం ద్వారా ప్రభుత్వం 5 రోజులు శిక్షణ ఇస్తుందనీ, శిక్షణ సమయంలో రోజుకు రూ.500 స్టైఫండ్ అందిస్తుందన్నారు. భోజన వసతులు ఉచితంగా అందిస్తామనీ, వృత్తికి సంబందించిన రూ.15వేలు విలువ చేసే కిట్‌ను అందిస్తామన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ఇస్తామనీ, సర్టిఫికెట్ పొందిన వారికి కేంద్ర ప్రభుత్వం, పీఎం విశ్వకర్మ పథకం ద్వారా రెండు విడతలలో రుణ సహాయం అందిస్తుందన్నారు. మొదటి విడతలో రూ.లక్ష రుణ సహాయం, రెండవ విడతలో రూ.2లక్షలు రుణం అందిస్తుందన్నారు. వడ్డీ చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ పవన్ కుమార్, జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ హేమ లత, సహాయ అభివృద్ధి అధికారులు ఎం.వినోద్ కుమార్, బి.చక్రవర్తి, కృష్ణమాచారి తదితరులున్నారు.

72 కుటుంబాలకు 'డబుల్' ఇండ్ల పట్టాలు ఇవ్వాలి

సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్..



నవతెలంగాణ-ధూల్‌పేట్

72 కుటుంబాల పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్ల పట్టాలు ఇవ్వాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి కృష్ణ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జంగంమేట్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలపై సమావేశం నిర్వహించారు. జంగంమేట్ ఎంసీహెచ్ కాలనీలో జరిగిన ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. స్థానికులకు పట్టలివ్వకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. పట్టా సర్టిఫికెట్, కరెంటు, మంచి నీరు సమస్యలను పరిష్కరించాలని గత ప్రభుత్వం క్వార్టర్ ఉన్న స్థలాన్ని ఖాళీ చేయించి ఇప్పటికే 10 ఏండ్లయిందన్నారు. గత ప్రభుత్వం పట్టాలు ఇవ్వకుండా ప్రజలను మోసం చేశారన్నారు. దీంతో ప్రస్తుతం 72 కుటుంబాలకు అద్దెలు కట్టలేక, పూట గడవని పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. ఈ ప్రభుత్వం కూడా పేదవాళ్లను పట్టించుకోవడం లేదని అర్హులైన వారు రోజువారీగా ఆందోళన చెందుతున్నారన్నారు. డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం పూర్తి 5ఏండ్లు గడుస్తున్నప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వం పట్టాలు జారీ చేసే విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని వెంటనే 72 కుటుంబాలకు పట్టాలతో పాటు మంచి నీరు, కరెంటు సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు రాంకుమార్, జంగయ్య, శ్రీను, వీరమ్మ, సంగీత, సబిత, పార్వతమ్మ, లావణ్య, సుగుణ, నరి, స్వప్న, అనిత, అనురాధ, తదితరులున్నారు.

ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

సంక్షేమ బోర్డు పథకాలను ప్రయివేట్ కార్పొరేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలని ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సంక్షేమ బోర్డు ద్వారానే ఆ పథకాలను అమలు చేయడానికి మరింత నిర్మాణాత్మక చర్యలు చేపట్టాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్‌టీయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్ తెలంగాణ భవన ఇతర నిర్మాణ రంగ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.అనురాధలు లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌టీయు జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మంగళవారం చిక్కడపల్లిలోని లేబర్ ఆఫీసులో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి గంగాధర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక ప్రతినిధులు శ్రీనివాస్, అనురాధలు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం తీవ్రంగా నిర్లక్ష్యాన్ని అలసత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 50 సంవత్సరాలు నిండిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి రూ. 10వేల పెన్షన్ ఇవ్వాలని ప్రమాదాలకు గురైన కార్మికు లందరికీ అయ్యే వైద్యం ఖర్చులను బోర్డు భరించాలన్నారు. కార్మికులకు ఈఎస్ఐపీఎఫ్ సౌకర్యాలు కల్పించడానికి కృషి జరుగుతుందని అడ్డాల వద్ద కార్మికులకు మంచినీటి సౌకర్యం, టాయి లెట్ సౌకర్యం, షెడ్‌ల ఏర్పాటుకు చర్యలు చేపడతామని డిప్యూటీ కమిషనర్ గంగాధర్ హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు అరుణ, సహయ కార్యదర్శి పి.శివ బాబు, భవన ఇతర నిర్మాణ రంగా కార్మిక సంఘం నాయకులు ఈ మన్యం బి.సత్య నారాయణ, బి.నరసింహ, డి.యాదన్న, జై.బాలరాజు తదితరులున్నారు.

'మహిళలపై హింసను నిరోధించడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలి'

- ఎఫ్ఐజీఓ కోశాధికారి డా.ఎస్.శాంతా కుమారి



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మహిళలపై హింసను నిరోధించడానికి ఖచ్చితమైన, నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎఫ్ఐజీఓ కోశాధికారి, ఫోగ్సీ అధ్యక్షురాలు డాక్టర్ ఎస్.శాంతా కుమారి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసింది. మంగళవారం హైదర్ గూడ, ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 8న నిర్వహించే సభకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.శాంతా కుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని 8న హైదరాబాద్ ప్రసూతి, గైనకాలజీకల్ సొసైటీ, ఫోగ్సీ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉదయం 6 గంటలకు నెక్లెస్ రోడ్‌లోని ప్రసాద్ ఐమాక్స్ థియేటర్ ప్రక్కన ఉన్న హెచ్ఎండీఏ మైదానంలో 'ధీరా మహిళలపై హింసకు నో' అనే అంశంపై బహిరంగ సభ నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొంటారని, అలాగే ఐటీఈ అండ్ సీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఐఏఎస్ జయేష్ రంజన్, యశోద ఆస్పత్రి ఎండీ డాక్టర్ సురేంద్ర రావు తదితరులు పాల్గొంటారని చెప్పారు. అనంతరం వాక్ థాన్ కార్యక్రమం ఉంటుందని, ఇందులో అన్ని వర్గాలకు చెందిన 1,000 మందికి పైగా పాల్గొంటారని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓజీఎస్ హెచ్ అధ్యక్షురాలు, ధీర కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.జము నాదేవి, కార్యదర్శి డాక్టర్ మంజులరావు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్



గన్ ఫౌండరీ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులను గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.రాజా సింగ్, స్థానిక కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ భీష్మతో ప్రారంభించారు. మంగళవారం ఇసామియా బజార్‌లో రూ. 8.50 లక్షలతో 3 సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. కోఠి ఆంధ్ర బ్యాంకు వద్ద రూ.12 లక్షలతో వాటర్ పైప్ లైన్ ప్రారంభించినట్లు తెలిపారు. గన్ ఫౌండ్రీ లో రూ.7.8 లక్షలతో సీసీ రోడ్డు, భారతీయ విద్యా భవన్ జర్మన్ బేకరీ వద్ద రూ.11 లక్షలతో డ్రయినేజీ లైన్, నేతాజీ నగర్ కాలనీలో రూ. 5 లక్షలతో డ్రయినేజీ పైప్ లైన్, బిర్లా మందిర్‌లో రూ.10 లక్షలతో కమ్యూనిటీ హాల్ రెనోవేషన్ పనులను, చౌదరిబాగ్‌లో రూ. 4.60 లక్షలతో కమ్యూనిటీ హాల్ రెనోవేషన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రాకేష్, వివేక్, జ్ఞానేశ్వర్, నిర్మల్, సంజయ్ గనాటే, నితిన్, దీపక్, విజయ్ సింగ్, రాజేష్, రంజిత్, సురేష్, రంజిత్ ప్రకాష్, దేవరాజె తదితరులున్నారు.

ఉపాధి కోల్పోయిన ఉద్యమ కళాకారులను ఆదుకోవాలి



- కవులు-కళాకారుల విస్తృత రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

నవతెలంగాణ-ముషీరాబాద్

సాంస్కృతిక సాంప్రదాయాన్ని చాటిచెప్పి, తెలంగాణ రాష్ట్ర సాధనలో క్రియాశీలకంగా ఉన్న తెలంగాణ ఉద్యమ కవులు, కళాకారుల వృత్తులు దెబ్బతిని ఉపాధి కోల్పోయిన వారిని ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమ కవులు, కళాకారులను అన్నిరకాలుగా ఆదుకోవాలని తెలంగాణ కళాకా రుల వేదిక(టీకేవీ) వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత కామల్ల అయిలన్న డిమాండ్ చేశారు. మంగళవారం బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, సోయబ్ హాల్‌లో కవులు-కళాకారుల విస్తృత రాష్ట్ర స్థాయి రౌండ్ టేబుల్ సమావేశం టీకేవీ రాష్ట్ర కన్వీనర్ మోహన్ బైరాగి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అయిలన్న మాట్లాడుతూ తెలంగాణ సామాజిక సాంస్కృతిక రాజకీయ అస్తిత్వాన్ని ముందువరుసలో నిలబడి, ఉద్యమ జెండానే తెలంగాణ ఏజెండాగా ఎత్తిపట్టింది తెలంగాణ కళాకారులేనని స్పష్టం చేశారు. తెలంగాణ సాంస్కృతిక పాలసీని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రకటించాలని, కళాకారుల కుటుంబాలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, సంక్షేమ కార్యక్రమాల అమలుకు కనీసం రూ. 1000 కోట్లు కేటాయించాలని కోరారు. 55 సంవత్సరాలు నిండిన వృద్ధ కళాకారులకు ఆర్థిక భరోసాగా నెలకు రూ.5వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రభుత్వ గుర్తింపు కార్డులను జారీ చేయాలని, గుర్తించిన ప్రతి కళాకారుని కుటుంబానికి ఆరోగ్య భద్రతను అందించాలని, ఆరోగ్య భద్రత కార్డులను జారీ చేసిన వారి కుటుం బాలకు హెల్త్ ఇన్సూరెన్స్ కార్డులను అందించాలని డిమాండ్ చేశారు. సంక్షేమ అభివృద్ధి ప్రచార కార్యక్రమాల్లో తెలంగాణ కళా కారులకు రిజర్వేషన్ల కోటలో భాగంగా ఆకాశాలు కల్పించాల న్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నలిగంటి శరత్, స్కైలాబ్ బాబు, భూపతి, రత్నం, తుమ్మల ప్రఫుల్ రాంరెడ్డి, సూర వెంక టయ్య, షేక్ షావలి, ఎర్రమల్లె, సిహెచ్ సాయి కిరణ్, పూలమ్మ రమా, శ్రావణి, ఆర్.రజిత, ఎం.బాగ్య, జె.సుజాత, వై.రాము, శ్రీనివాస్, సోమశేఖర్, గంగరాజు, మురళీదర్ దేశిపాండే, వెంకటాచారి, అంజినేయులు, ప్రకాష్, రషీద్, రాజేంద్రప్రసాద్, కెసిఎస్ ప్రసాద్ తదితర కవులు, కళాకారులు, రచయితలు, ప్రజాసంఘాల నేతలు పాల్గొన్నారు.

చెత్తను స్వచ్ఛ ఆటో వారికివ్వాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రతగా పాటించడం మనందరి బాధ్యత అని జీహెచ్ఎంసీ గోషామహల్ సర్కిల్-14 అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ (ఏఎంహెచ్ఓ) డాక్టర్ వెంకట రమణ అన్నారు. మంగళవారం అబిడ్స్‌లోనే మూడవ అంతస్తులో గల ఆయన ఛాంబర్‌లో మాట్లాడుతూ.. సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్‌ల ప్రజలు, ఇంటి యజమానులు, వ్యాపారస్తులు, చిరు వ్యాపారస్తులు చెత్తను ఎక్కడపడితే అక్కడ రోడ్ల పైన ఖాళీ స్థలాల్లో, ఫుట్‌పాత్‌పై ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద, నాలాల్లో చెత్త వేయకూ డదని, ఇలా చేయడం వల్లన దోమలు ఈగలు అభివృద్ధిచెంది, ప్రాణాంతకమైన అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. చెత్తను వీధికి వచ్చే స్వచ్ఛ ఆటోల వారికే అందజేయాలని, నెల వారి డబ్బులు చెల్లించాలన్నారు. సర్కిల్ పరిధిలోని ప్రయి వేట్ ఆస్పత్రులు, డయాగ్ని సెంటర్లు, ప్రభుత్వ ఆస్పత్రులకు ప్రత్యే క వాహనాలు పెట్టి అందులోని వ్యర్థాలను తరలిస్తామన్నారు. ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యమని పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని తెలిపారు. గోషామహల్ సర్కిల్‌ను స్వచ్ఛ సర్కిల్‌గా తీర్చిదించడానికి నగరంలో నెంబర్ వన్‌గా చేయడానికి ప్రజలందరూ సహకరించాలన్నారు. ఇంటర్మీడియట్ పరీక్ష జరు గుతున్న కళాశాలల వద్ద ఎప్పటికప్పుడు చెత్తను తీసివేసి వేస్తూ పరిశుభ్రంగా ఉంచుతున్నామన్నారు.

అవకాశం ఇస్తే ప్రజా సేవ చేస్తా..



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రజాసేవ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని గన్ ఫౌండ్రి డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రమోహన్‌యాదవ్ అన్నారు. మంగళవారం హనుమాన్ టెక్డిలోని ఆయన కార్యా లయంలో మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలోని గన్ ఫౌండ్రి డివిజన్ నుంచి రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికల్లో తాను పోటీకి సిద్ధంగా ఉన్నానని తనకు రాష్ట్ర పెద్దల ఆశీస్సులు ఉన్నట్లు తెలిపారు. డివిజన్‌లోని అన్ని వర్గాల ప్రజలతో మంచి సత్సం బంధాలు ఉన్నాయని తనకు ప్రజలకు సేవ చేయడం భాగ్యంగా భావిస్తానన్నారు. డివి జన్‌లో గతంలో పోటీ చేసి కొంత శాతంలో ఓటమి చూసానని, ఇప్పుడు ప్రజలు ఆ సానుభూతితో తనను గెలిపిం చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పార్టీ అవ కాశం కల్పిస్తే ఖచ్చితంగా గెలిచి పార్టీకి అంకితం చేస్తానని తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేస్తున్నానని తెలిపారు. ప్రజలకు ఏ అవసరం ఉన్న తనకు సమా చారం అందిస్తే వారి సమస్య పరిష్కారం అయ్యే విధంగా పనిచేస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్ మంత్రులు, పార్టీ పెద్దల ఆశీస్సులు తనకు ఉన్నాయన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్
బోరబండలోని భారత్‌నగర్‌లో నూతనంగా చేపడుతున్న రూ.23 లక్షల సీసీ రోడ్డు పనులను బోరబండ కార్పొరేటర్, జీహెచ్‌ఎంసీ మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు సయ్యద్ ఖయ్యుమ్, ఇమ్రాన్, శ్రీధర్ రెడ్డి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ భద్రత దినోత్సవం సందర్భంగా ఉచిత సేవలు



నవతెలంగాణ-బంజారాహిల్స్
దేశ రక్షణ కోసం కంటిమీద కునుకు లేకుండా కష్టపడుతూ ప్రాణాలు కూడా లెక్కచేయకుండా ప్రాణాలనూ పనంగా పెట్టే వీర జవాన్ల జాతీయ భద్రత దినోత్సవాన్ని పురస్కరించుకోనీ సామాజిక సేవకుడు కోడిచెర్ల ఆకుతోటపల్లి రమేష్ తన వంతు సహాయంగా యూసుఫ్ గూడలోనీ ఆశ్రమంలో మతిస్థిమితం లేనటువంటి పిల్లలకు కటింగ్స్ (కేశ ఖండన) చేశారు. దేశ రక్షణ కోసం ప్రాణాలర్పించిన ప్రతి ఒక్క జవాన్ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్టు ఆయన తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బేగంపేట్
సికింద్రాబాద్ 150 డివిజన్, ఈస్ట్ మారేడ్‌పల్లి హనుమాన్ టెంపుల్ లైన్, నర్సరీ పార్క్ ఎదురుగా మంగళవారం రూ.60 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శ్రీగణేష్, ఎంపీ ఈటెల రాజేందర్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలతా శోభన్ రెడ్డి శంఖుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ.. ఎన్నో ఏండ్లుగా ఇక్కడ సరైన రోడ్డు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కంటోన్మెంట్ అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. కంటోన్మెంట్ ప్రాంతంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆహ్వానం మేరకు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని, నగర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రతి నెలా రూ.300 కోట్లు కేటాయిస్తుందని మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీసీ సమ్మయ్య, ఈఈ సుబ్రమణ్యం, ఏఈ చంద్రశేఖర్‌తో పాటు, స్థానిక కార్పొరేటర్, 150 డివిజన్‌కు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు దీపిక, మాజీ బోర్డు సభ్యుడు బానుక మల్లికార్జున్, పిట్ల నాగేష్, సంతోష్, వెంకటేశ్వర్లు, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.



ఓయూ స్విమ్మింగ్ పూల్ సిద్ధం

- జోరుగా రిజిస్ట్రేషన్స్
- అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహణ
- రక్షణ కోసం ప్రత్యేక చర్యలు
- నిబంధనలు పాటించాలి : అధికారులు.
- ఓయూ విద్యార్థులకు అతి సాధారణ ఫీజు



నవతెలంగాణ-ఓయూ
ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఓయూ స్విమ్మింగ్ పూల్‌ను ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రొ.బి.సునీల్ కుమార్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ప్రొ.రాజేష్ కుమార్, స్విమ్మింగ్ పూల్ ఇన్‌చార్జి ప్రొ.కె.దీప్ల ప్రారంభించారు. మంగళవారం నుండి స్విమ్మింగ్ పూల్ సేవలు అందుబాటులో వచ్చాయని వారు తెలిపారు. స్విమ్మింగ్ పూల్‌కు వచ్చే వారు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని సూచించారు. అన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ స్విమ్మింగ్ పూల్‌ను నడిపిస్తున్నట్టు పేర్కొన్నారు.

నిబంధనలు...
స్విమ్మింగ్ పూల్ కాస్ట్యూమ్స్ తప్పనిసరి ఉండాలని, శవార్ బాత్ తప్పనిసరి అని సూచించారు. విధిగా మెడికల్ రిపోర్ట్ సర్టిఫికెట్స్ కావాలని కోరారు.

ప్రత్యేకంగా రక్షణ చర్యలు..
స్విమ్మింగ్ పూల్‌కు వచ్చే వారి సంరక్షణకు పెద్దపీట వేస్తున్నట్టు అధికారులు తెలిపారు. దానిలో భాగంగానే అన్ని అంతర్జాతీయ ప్రమాణాలతో స్విమ్మింగ్ పూల్‌ను నిర్వహిస్తున్నట్టు అధికారులు పేర్కొన్నారు. ఒక మెన్, ఒక ఉమెన్ కోచ్‌లను పూల్‌లో అందుబాటులో ఉంచామని, ఇక పది మంది లైఫ్ గార్డ్స్‌ను అందుబాటులో ఉంచామని స్విమ్మర్స్ కూడా కాస్త స్వీయ రక్షణ చర్యలు పాటించాలని సూచించారు.

ఉదయం 4, సాయంత్రం 3 సెషన్స్..
ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు, మొత్తం నాలుగు సెషన్స్, సాయంత్రం 3-30 నుండి 5 - 45 వరకు మూడు సెషన్స్‌లలో స్విమ్మింగ్ నిర్వహించను న్నారు. ప్రతి సెషన్‌కు 40 నిమిషాల సమయం ఇచ్చారు. ఇక గర్ల్స్‌కు ఉదయం 8- 15 నుండి 9 గంటల వరకు అవకాశం కల్పించారు.

ఫీజుల వివరాలు..
ఓయూ విద్యార్థులు రూ.100 చెల్లించి దరఖాస్తు ఫామ్ ను స్విమింగ్ ఫుల్ నుండి స్వీకరించాలని, ఓయూ విద్యార్థులకు నెలకు రూ 100, ఔటర్స్‌కు నెలకు రూ 2000, అఫి యేటెడ్ కాలేజ్ విద్యార్థులు రూ 700, ఉస్మానియా విశ్వవిద్యాలయం ఉద్యోగులకు నెలకు రూ.500 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. అందరికీ మొదటి నెలలో మాత్రమే ప్రత్యేక ఫీ 50 రూపాయలు చెల్లించాలని సూచించారు. ఫీజును ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రెజరీ ఎకౌంట్ నెంబర్ 52198267279, IFSC కోడ్ SBIN 0020071, OU SBI బ్రాంచ్ పేరు మీద చెల్లించాలని కోరారు.

సూచిక బోర్డు ఏర్పాటు



- నిర్దేశిత సమయంలోనే భారీ వాహనాలు రావాలి
- ఏసీపీ శంకర్ రాజ్



నవతెలంగాణ-కంటోన్మెంట్
భారీ వాహనములు హైదరాబాద్ నగరంలోని ప్రవేశించకుండా ఉండేవిధంగా మంగళవారం నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజ్ తిరుమలగిరి ట్రాఫిక్ సీఐ మధుబాబు ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు సూచిక బోర్డు ఏర్పాటు ఏర్పాటు చేశారు. తిరుమలగి శివారులోని హకీంపేట్ నేషనల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ అకాడమీ వద్ద ఈ సూచక ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అక్కడి నుండి భారీ వాహనదారులు నగరములోనికి వారి ఇష్టానుసారంగా రావడం వలన ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని అలాగే ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని సూచిక బోర్డులను ఏర్పాటు చేపినట్టు పేర్కొన్నారు. పెరుగుతున్న రోడ్డు ప్రమాదాల వల్ల ఆ కుటుంబం మొత్తం కూడా రోడ్డున సంఘటన లేకపోలేదని అన్నారు. ఈ భారీ వాహనాలు వల్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడి అత్యవసర సమయాల్లో ప్రయాణికులు వారి గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారని ఏసీపీ శంకర్ రాజ్ చెప్పారు. హైదరాబాద్ కమిషనర్ భారీ వాహనముల ప్రవేశమును నిషేధిస్తూ ఉత్తర్వులను జారీ చేయటంతో అందులో భాగంగా హకీంపేట్ గ్రామ శివారులో పెద్ద సూచిక బోర్డు ఏర్పాటు చేశామన్నారు. స్పష్టంగా వాహనముల యొక్క ప్రవేశ నిషిద్ధ సమయాలు ఆ బోర్డుపై పేర్కొన్నారు. భారీ వాహనముల యజమానులు డ్రైవర్లు సూచిక బోర్డు అనుసరించి తమ వాహన కేటగిరీని బట్టి వారికి నిర్దేశించిన సమయాలలో మాత్రమే హైదరాబాద్ నగరంలోకి ప్రవేశించాలని తిరుమల్గిరి పోలీస్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ శ్రీరెడ్డి నాయక్, హెడ్ కానిస్టేబుల్ దీను ప్రకాష్, కానిస్టేబుల్ రవి కాంత్, వెంకట రమణ మహేష్ పాల్గొన్నారు.

డిప్యూటీ మేయర్‌ను కలిసిన ఈఈ



నవతెలంగాణ-ఓయూ
సికింద్రాబాద్ సర్కిల్ జీహెచ్ఎంసీ ఇంజినీర్ విభాగ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా (ఈఈ) బాధ్యతలు స్వీకరించిన కవిత గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు శోభన్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ తార్నాక డివిజన్, సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో ఉన్న సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేయాలని డిప్యూటీ మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ ఇంజినీర్ సువర్ణ, అసిస్టెంట్ ఇంజినీర్ వేణు పాల్గొన్నారు.

సుమన్ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే

- డ్రయినేజీ సమస్య సత్వరమే పరిష్కరిస్తాం
- ఎమ్మెల్యే శ్రీగణేష్



నవతెలంగాణ-కంటోన్మెంట్
కంటోన్మెంట్ నియోజకవర్గం సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన బస్తీ పర్యటనలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ మారేడ్‌పల్లిలో పర్యటించారు. ఈస్ట్ మారేడ్‌పల్లి మెయిన్ రోడ్‌లోని సుమన్ కాలనీ వాసులు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న డ్రయినేజీ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే జీహెచ్ఎంసీ వాటర్‌వర్క్స్ డీజీఎం విద్యాసాగర్ కంటోన్మెంట్ హెల్త్ సూపరింటెండెంట్ దేవేందర్‌లతో కలిసి కాలనీలోని సమస్యను పరిశీలించారు. అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే వెంటనే తగు చర్యలు తీసుకొని డ్రయినేజీ సమస్యను పరిష్కరిస్తానని హామి ఇచ్చారు. ఈ బస్తీ పర్యటనలో కాలనీ వాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బస్తీలలో పర్యటించిన సీపీఐ(ఎం) నాయకులు



- సమస్యలు పరిష్కరించాలని కోరిన స్థానికులు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్
బోరబండ సైట్ 3 లోని వీకర్ సెక్షన్ బస్తీ, అంబేద్కర్ నగర్, జ్యోతి నగర్, సంతోష్ నగర్‌లో జూబ్లీహిల్స్ జోన్ సీపీఐ(ఎం) నాయకులు రెండవ రోజు పర్యటించి సర్వే చేసి స్థానిక ప్రజల ఎదుర్కొనే సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంతోష్ నగర్‌లో ఎస్సీ కార్పొరేషన్ నిర్మించిన దుకాణ సముదాయాలు దశాబ్దాలుగా కొంతమందికే ఇస్తున్నారని, ప్రతి రెండు మూడు ఏండ్లుగా వేలంపాట వేయకుండానే నిత్యం వేరే ప్రాంతాల్లో ఉన్న దళితులకు ఇస్తున్నారని, ఆ దుకాణ సముదాయం పక్కనే ఉన్న బస్తీల్లో నివసించే నిరుద్యోగులైన విద్యావంతులకు కేటాయించటం లేదని స్థానికులు తెలియజేశారు. అంబేద్కర్ నగర్‌కు సంబంధించి రాధ అనే మహిళా మాట్లాడుతూ.. తమ కుటుంబంలో నలుగురు పిల్లలు ఉంటే వారిని రేషన్ కార్డులో కొత్తగా చేర్చటానికి ఎనిమిది ఏండ్లు పట్టిందని, అయినా కూడా ఇప్పటికీ పిల్లల పేర్లు నమోదు అయినట్టు తెలియని పరిస్థితి అని, అధికారులు ఏ సంగతి చెప్పటం లేదని పేర్కొంది. పొదుపు గ్రూపు మహిళలు మాట్లాడుతూ.. లోన్లు పొందాలంటే అనేకసార్లు జీహెచ్ఎంసీ ఆఫీస్‌కి, బ్యాంకులకు తిరగవలసి వస్తుందని తెలిపారు. జోన్ నాయకులు టీ.సాయి శేషగిరిరావు మాట్లాడుతూ.. ప్రజలు అనేక సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తున్నారని, కొన్ని సమస్యలు అధికారులు పట్టించుకుంటే వెంటనే పరిష్కారం అవుతాయని, కొన్ని దీర్ఘకాలిక సమస్యలు అలానే మిగిలి ఉన్నాయని, వీటన్నిటిమీద ఒక కార్యాచరణ రూపొందించి, ప్రజలతో కలిసి పరిష్కారానికై పోరాటం చేస్తామని, ప్రతి రోజు కూడా ఏదో ఒక బస్తీలో పూర్తిస్థాయిలో సర్వే చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, బాలయ్య, లాలమ్మ తిరుపతమ్మ, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎఫ్ 5వ రాష్ట్ర మహాసభ విజయవంతం చేయండి



- డాక్టర్ పిడమర్తి రవి

నవతెలంగాణ-ఓయూ
బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ (బీఎస్ఎఫ్) ఐదవ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని బీఎస్ఎఫ్ వ్యవస్థాపకులు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ డా.పిడమర్తి రవి పిలుపునిచ్చారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్ ఆధ్వర్యంలో బీఎస్ఎఫ్ ఐదవ రాష్ట్ర మహాసభ కరపత్రం విడుదల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. మార్చి 15న భారతదేశ బహుజన సిద్ధాంతకర్త బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్య శ్రీ కాన్షీరం జయంతిని పురస్కరించుకుని నిర్వహించ తలపెట్టిన బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఐదవ రాష్ట్ర మహాసభ ఓయూ ఆర్ట్స్ కాలేజ్, న్యూ సెమినార్ హాల్లో నిర్వహిస్తామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థిలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జేఏసీ చైర్మెన్ రాపోలు రాములు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా.మీసాల మల్లేశం, మాదిగ విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డా.రామగల్ల సుందర్, ముస్లిం జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ రహీం, బీఎస్ఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మొగిలిగిద్ద ప్రసాద్, టీబీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాదుగుల శివ, బీఎస్ఎఫ్ ఓయూ ఇన్‌చార్జి కల్వకుర్తి శ్రీశైలం, బీఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు అరెకంటి శ్రీకాంత్, గోవిక్, సాయిలు, ఉదయ్, రమేష్, సైదులు, మోహన్ పాల్గొన్నారు.

పాటను నమ్మిన కళాకారులం.. పాటతోనే పాతరేయగలం

- తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం



నవతెలంగాణ-బంజారాహిల్స్
పాటను నమ్మిన కళాకారులం.. పాటతోనే పాతరేయగలం అని నిరుద్యోగ కళాకారుల సంఘం అంటుంది. తమని ఆదుకోండంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. లేని పక్షంలో అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించింది. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు అనవోజు వెంకన్న మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ముందుండి పోరాడిన కళాకారుడికి రాష్ట్ర ఏర్పాటు జరిగి పదేండ్ల పరిపాలనలో వెనుక వరుసలో కళాకారులను ఉంచిందని విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం కళాకారులను గుర్తించి కోటి రూపాయలతో పాటు భూములను కేటాయిస్తూ సన్మానించడం అభినందనీయమని అలాగే తమను కూడా గుర్తించి నిరుద్యోగులుగా గత ప్రభుత్వం సారధి ఆధ్వర్యంలో పలువురిని భర్తీ చేసి సుమారు 33 జిల్లాల నుండి 1000కి పైచిలుకు నిరుద్యోగులను విస్మరించిందని అన్నారు. తామందర్నీ ఉద్యోగంలోకి తీసుకొని ప్రభుత్వం చేసే ప్రతి సంక్షేమ ఫలాల్లో భాగస్వాములు చేసుకోవాలని తమ కుటుంబా ఆర్థిక, సామాజిక, విద్యా, వ్యవస్థలు చిన్నాభిన్నమవుతున్నాయని ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలన్నారు. లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడించడానికి తాము వెనుకాడబోమని హెచ్చరించారు. పాటలు పాడే తాము గత ప్రభుత్వాన్ని పాతరేసినట్టే ఈ ప్రభుత్వాన్ని కూడా పాతరేసే పరిస్థితి తీసుకురావద్దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కళ వేదిక సభ్యులు కిరణ్ కుమార్, ప్రతాప్, ప్రవీణ్ కుమార్, రాజు, రమేష్, సత్యనారాయణ, మహిళా నాయకురాలు కవిత, శారద, నర్మదా, హైమద్, సలీం, భూమయ్యలు పాల్గొని మద్దతు తెలిపారు.

నేడు కుల సంఘాలతో సమావేశం

- సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కోటజీ



నవతెలంగాణ-సిటీబ్యూరో
డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కుల సంఘం ప్రతినిధులతో సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్టు సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు కోటాజీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్,14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని బుధవారం మధ్యాహ్నం 2గంటలకు రోడ్డు నెంబర్ 10, జూబ్లీహిల్స్‌లోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో సమావేశం నిర్వహిస్తున్నామని అయన తెలిపారు. కుల సంఘాల ప్రతినిధులు ఇదే ప్రత్యేక ఆహ్వానంగా భావించి సమావేశానికి హాజరై తమ అమూల్యమైన సందేశాలను ఇవ్వాల్సిందిగా ఆయన కోరారు.

'8న బహిరంగ సభను విజయవంతం చేయండి'



- డ్వాక్రా మహిళలతో సమావేశమైన కార్పొరేటర్ సీఎన్ రెడ్డి

నవతెలంగాణ-జూబ్లీహిల్స్
కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలను నిజం చేసేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రణాళికలు సిద్ధం చేస్తుందని రహమత్ నగర్ కార్పొరేటర్ సీఎన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన కార్యాలయంలో డివిజన్ మహిళా సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 8న జరగబోయే ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా, పరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే భారీ బహిరంగ సభకు రహమత్ నగర్ డివిజన్ నుండి పెద్ద ఎత్తున మహిళలు తరలిరావాలని మహిళా సంఘాలను కోరారు. ఇందులో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ సంఘాలతో కలిసి కేక్ కట్ చేసారు. ఈ యొక్క కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీపీఓ వెంకట కిషన్‌రావు, జీహెచ్ఎంసీ సీఓ వెంకటయ్య, డివిజన్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఇబ్బంది పెట్టొద్దు...



- ఎమ్మార్పీఎస్ నాయకుల హెచ్చరిక

నవతెలంగాణ-కంటోన్మెంట్
ప్రయివేట్ విద్యా సంస్థల యాజమాన్యాలు పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులను పరీక్షల సమయంలో ఇబ్బందులు పెట్టవద్దని ఎమ్మార్పీఎస్ నాయకులు అజిత్ కళ్యాణ్ ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలకు హెచ్చరించారు. మంగళవారం బాపూజీ నగర్‌లోని ముత్యాలమ్మ ఆలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. ఏండ్లుగా విద్యార్థులు ఎంతో కష్టపడి చదివి పరీక్షలకు హాజరయ్యే సమయంలో విద్యా సంస్థల యాజమాన్యం ఫీజులు కట్టాలంటు, హాల్ టికెట్లు ఇవ్వకుండా వారిని ఇబ్బంది పెడుతుంటారని అన్నారు. యాజమాన్యం అలాంటి సంఘటనకు స్వస్తి చెప్పకపోతే తాము ఉద్యమిస్తామని హెచ్చరించారు. విద్యార్థుల నుండి రావా ల్సిన ఫీజుల బకాయిలు ఏమైనా ఉంటే పరీక్షల సమయం ముగిసిన అనంతరం ఫీజులు వసూలు చేసుకోవాలే తప్ప ఇదే అదునుగా పరీక్షల సమ యంలో విద్యార్థులను ఇబ్బంది పెట్టి వారిని తీవ్ర మానసిక క్షోభకు గురి చేసే విధంగా వ్యవహరించే వారిపై తమ ఉద్యమం తప్పదని అన్నారు. ఈ సమా వేశంలో శ్రీకాంత్, రామారావు, దుబాయ్ అశోక్, బాబిందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సాంకేతికత అందించాలి

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రైతులు



నవతెలంగాణ-బంజారాహిల్స్
బయోటెక్నాలజీ ఆధారిత పంటలు ముఖ్యంగా జన్యుపరంగా మార్పు చేసిన (జెనిటికల్లి మోడిఫైడ్, జీఎం) పంటలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతున్న తరుణంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రైతులు విధాన నిర్ణయాల్లో శాస్త్రీయ దృక్పథాన్ని అనుసరించాలని, ఆధునిక వ్యవసాయ సాంకేతికతను వినియోగించే హక్కును తమకు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో జాతీయ రైతు సాధికారత కార్యక్రమం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ నిపుణులు రామ్ కౌండిన్య, గుంటూరుపల్లి గ్రామానికి చెందిన పత్తి రైతు వెల్లంగం రెడ్డి, వికారాబాద్ జిల్లా రుద్రారం గ్రామానికి చెందిన రైతు ద్యావారి నారాయణలు మాట్లాడారు. రైతులకు సాంకేతికత అందించాలనీ బయోటెక్నాలజీ ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, జీవనోపాధిని రక్షించడం, దేశ ఆహార భద్రతను పరిరక్షించడం ముఖ్యమన్నారు. ఈ అంశం కేవలం శాస్త్రానికి మాత్రమే పరిమితం కాకుండా అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతికతను ఉపయోగించే హక్కుతో కూడినదని స్పష్టం చేశారు. ప్రపంచ వ్యవసాయ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో అమెరికా, బ్రెజిల్, అర్జెంటీనాలో రైతులకు లభిస్తున్న అవకాశాలను భారత రైతులు ఎందుకు పొందకూడదని ప్రశ్నించారు. ఇరవై ఏండ్ల క్రితం బీటీ పత్తి ప్రవేశపెట్టినప్పుడు అది భారతదేశ పత్తి వ్యవసాయాన్ని పూర్తిగా మార్చేసిందన్నారు. పురుగు మందుల వినియోగం తగ్గి, దిగుబడి పెరిగిందని పేర్కొన్నారు. భారతదేశ పత్తి రైతుల జీవితాలను బయోటెక్నాలజీ ఎలా మార్చగలదో ప్రత్యక్షంగా నిరూపించిందన్నారు. ఈ నేపథ్యంలో వీటిని తట్టుకోగలిగే, అధిక దిగుబడి ఇచ్చే పంటలు అత్యవసరం అన్నారు. వారికి మద్దతుగా అలయన్స్ ఫర్ అగ్రి ఇన్నోవేషన్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్రామ్ వసంతవాడ మాట్లాడుతూ.. శాస్త్రీయ వ్యవసాయ విధానాలను అనుసరించాలని చెప్పారు. భారతదేశం ఆహార భద్రతను, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు నిజమైన ప్రయత్నం చేయాలంటే, ఈ సాంకేతికతను విస్మరించలేమని వెల్లడించారు.

3
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

విద్యార్థులు సమస్యలను ఎదుర్కొంటూ ముందుకెళ్లాలి



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రతి విద్యార్థి సమాజంలో సమస్యలను ఎదుర్కొని ముందుకు వెళ్లాలని అవుషాపూర్ మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి అన్నారు. గ్రామంలో గో-ఇండియా ఆర్గనైజేషన్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. గో-ఇండియా సంస్థ గ్రామీణ ప్రాంతాలను ఎంచుకోవటమే కాకుండా విద్యార్థులకు జీవన విధివిధానాలపై అవగాహన కల్పించటం సంతోషంగా ఉందని అదేవిధంగా గో-ఇండియా సంస్థ వారు ఇలాంటి కార్యక్రమం కోసం మా గ్రామాన్ని ఎంపిక చేసుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గో-ఇండియా ఫౌండర్ ఎల్లికా ,అశోక్ ఎస్పీ పోలీస్, సంస్థ ప్రతినిధులు ఎస్తేర్ ,డానియల్ ,మండల విద్యాధికారి ,పాఠశాల ప్రధానోపాధ్యాయరాలు శైలజ ,నాయకులు ఏనుగ మచ్చేందర్ రెడ్డి ,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

కరాటేలో డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - చర్లపల్లి

కరాటేలో డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం గర్వకారణం అని నాచారం డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ ఛైర్మెన్ నవనీతా రావు, మేనేజింగ్ డైరెక్టర్ మిస్టర్ నవీన్ కుమార్ అన్నారు. డెక్కన్ స్ప్రింగ్స్ గ్లోబల్ స్కూల్ సుమన్ తాల్వార్ లెజెండ్రీ కప్ 2025 టోర్నమెంట్‌లో తెలంగాణ స్టేట్ లెవల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్, 2025 మార్చి 2న సరోర్ నగర్ ఇండోర్ స్టేడియం, ఎల్.బి.నాగర్, హైదరాబాద్ వద్ద నిర్వహించిన ఇండియన్ షాటోకాన్ కరాటేలో ఉత్తమ ప్రదర్శనలో 8 బంగారు, 3 సిల్వర్ పతకాలను సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ కమాలా మనోహర్, కోర్ హెడ్ ఆపరేషన్ మిస్టర్ కిషోర్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ సుమా మీనన్ తదితరులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే, కమిషనర్



నవతెలంగాణ-కాప్రా

మీర్పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్‌లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి ఫంక్షన్ హాల్ వెనకాల పెండింగ్‌లో ఉన్న బాక్స్ డ్రైన్ వర్క్‌ను సందర్శించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బాక్స్ డ్రైన్ వర్క్‌ను వర్షాకాలంలోపు పూర్తి చేస్తే కాలనీ వాసులు ఇబ్బందులకు గురికాకుండా ఉంటుందని తెలిపారు. ఈ అభివృద్ధి పనులపై జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే పనుల కార్యచరణ చేపడుతామని హామీ ఇచ్చారని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, కాప్రా డిప్యూటీ కమిషనర్ జగన్, ఈఈ నాగేందర్, డీఈ బాలకృష్ణ, ఏఈ లింగారవు, నాయకులు చారి, బాలయ్య గౌడ్, పూస రమేష్, నిస్సార్, అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



● ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ - చర్లపల్లి

ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోని అన్ని కాలనీల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ పరిధిలోని వీఎన్ రెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరై నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాలనీలో ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తేవాలని సూచించారు. కాలనీవాసులందరూ ఐక్యంగా కాలనీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. అధ్యక్షుడుగా సీ హెచ్.వెంకట్రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కనకరాజ్ గౌడ్, కోశాధికారి డి.రామచంద్రయ్య, గౌరవ అధ్యక్షుడు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు వాసుదేవరెడ్డి, వీరయ్య, రంగారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా హన్మంత్ రెడ్డి, బాల్ రాజ్, బుచ్చిరెడ్డి, రవీందర్ గౌడ్, కార్యనిర్వక కార్యదర్శిగా రాజేందర్ రెడ్డి, బాలరెడ్డి, నగేష్, రాజశేఖర్ రెడ్డి, కళాధారులుగా తిరుపతయ్య గుప్తా, సూర్య భగవాన్, లక్ష్మణ్ చారి, లక్ష్మణ్ సింగ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా గెలిచిన మల్క కొమురయ్య విద్యారంగ సమస్యలపై గళమెత్తాలి



నవతెలంగాణ-కాప్రా

టీచర్స్ ఎమ్మెల్సీగా గెలిచిన మల్క కొమురయ్య ప్రభుత్వ విద్యారంగ సమస్యలపై గళమెత్తాలని, కొమురయ్య ఛైర్మెన్‌గా ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు ఉచిత సీట్లు కేటాయించాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం టి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ.. టీచర్స్ ఎమ్మెల్సీగా గెలిచిన మల్క కొమురయ్యకు అభినందనలు తెలిపారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని, ధనార్జనే పరమావధిగా వ్యవహరించకుండా ఇప్పటికైనా పేద విద్యార్థుల పక్షాన ఉండాలని వారు డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఎన్నికలు వ్యాపారమయం అయ్యాయని, కార్పొరేట్ వ్యవస్థలను నడిపే వ్యక్తులే ప్రజాప్రతినిధులుగా వాళ్ళ వ్యాపార సామ్రాజ్యాన్ని కాపాడుకోవడానికి కుయుక్తులు పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది సమాజానికి చెడు సంకేతాన్ని ఇస్తుందన్నారు. అందుకే యువత అవినీతి, ధన కాంక్ష లేని రాజకీయాలకు ఆకర్షితులై సమసమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు కిరణ్, నదీమ్, మనోహర్, రమేష్, కీర్తన్, ప్రభాస్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు సంతోష్‌కు నివాళి



● కాప్రా ప్రెస్ క్లబ్ నుంచి రూ.10వేల ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-కాప్రా

S1tv రిపోర్టర్ కమల్ సంతోష్ గౌడ్ అకాల మృతి పట్ల TUWJ-IJU రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బి.విజయ్ కుమార్, కోశాధికారి రుద్రగోని నర్సింగ్ గౌడ్‌తో పాటు పలువురు జర్నలిస్టులు సంతోష్ భౌతిక కాయానికి నివాళులర్పించి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ.. సంతోష్ మృతి బాధాకరమన్నారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వం తరఫున ప్రెస్ అకాడమీ నుంచి తగిన సహాయం అందించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. తక్షణ సహాయం కింద కాప్రా ప్రెస్ క్లబ్ నుంచి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు చుక్క రమేష్, రమేష్ యాదవ్, సత్యం, రాము, వెంకటేష్ పాల్గొన్నారు.

పార్టీ మారితే సీలింగ్ కూడా సక్రమమేనా ?

● నాడు అక్రమమని కూల్చివేతలు ● నేడు పూర్తైన నిర్మాణాలు ● పార్టీ మారిన ఆ నేతకు ప్రత్యేక బహుమానమా ! ● హైడ్రాకు పట్టని సీలింగ్ భూముల వ్యవహారం..!





నేడు అదే నిర్మాణం పూర్తైన దృశ్యం

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం పీర్జాదిగూడ కార్పొరేషన్ పర్వతాపూర్ రెవెన్యూ పరిధిలోని సాలర్జంగ్ కంచె భూముల కథ కంచికేనా! అంటే అవుననే వాదనలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా కంచె భూములకు ఫెన్సింగ్ ఏర్పాటు చేయగా సర్కారు కలుగజేసుకోని జీవో నెంబరు 118 తీసుకువచ్చింది. కానీ అది పూర్తి స్థాయిలో కార్య రూపందాల్చలేదు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు, అక్రమాలను నిగ్గు తేల్చటానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్ (హైడ్రా) కమిటీ హైడ్రా ఆధ్వర్యంలో చేపడుతున్న కూల్చివేతల కార్యక్రమం పర్వతాపూర్‌లో ఉంటుందా అంటే ఏమో అనే సమాధానాలు వినిపిస్తున్నాయి.

అసలేం జరిగింది

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పర్వతాపూర్ రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 1,10,11లో సుమారు 37 ఎకరాలకుపైగా సాలార్జంగ్ కంచె భూమి ఉన్నట్లు రికార్డులు చెప్తున్నాయి. అయితే ఇవన్నీ గతంలో ఇక్కడ లే అవుట్ చేసిన వ్యక్తులు తప్పుడు సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేసి పక్క సర్వే నెంబరుతో సాలార్జంగ్ కంచె భూమిని ప్లాట్లుగా చేసి క్రయవిక్రయాలు జరిపారు. అనంతరం అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సర్వే నెంబర్లలో రిజిస్ట్రేషన్లు చెయ్యవద్దని రాతపూర్వకంగా సబ్ రిజిస్ట్రార్‌కు లేఖ రాశారు. అది అలా ఉండగానే పీర్జాదిగూడ కార్పొరేషన్ పాలక వర్గం ఏర్పాటు అనంతరం ప్రభుత్వ భూముల పరిరక్షణకు సాలార్జంగ్ కంచె భూమిలోని సర్వే నెంబరు 10,11లో భూమిలో మేడిపల్లి మండల తహసీల్దారు కార్యాలయం అధికారులు, పీర్జాదిగూడ కార్పొరేషన్ అధికారులు సంయుక్తంగా ఫెన్సింగ్ వేశారు. దీంతో అక్కడ ప్లాట్లు కొనుగోలు చేసిన బాధితులు లబోదిబో మంటూ అప్పటి బీఆర్ఎస్ సర్కారుకు తమకు న్యాయం చేయాలంటూ మెర పెట్టుకున్నారు. అనేక రకాల ఆలోచనల అనంతరం బీఆర్ఎస్ సర్కారులో మున్సిపల్ మినిస్టర్‌గా ఉన్న కేటీఆర్ జీవో నెంబరు 118 ని తీసుకువచ్చారు. అయితే అందరూ ఇక మా ప్లాట్లు మాకు దక్కుతాయని ఊపిరి పీల్చుకునేలోపే ఓ పిడుగులాంటి వార్తా బయటపడింది. సదరు జీవో ఉన్న సారాంశం ఏటంటే అప్పటికే ఇంటి నిర్మాణం ఉండి ప్రభు త్వ భూమి అని సర్కారు వారు ఇబ్బందులు పెడితే దానిని నామినల్ ఫీజుల కింద చెల్లించుకోని క్రమబద్దీకరణ చేసు కోవాలని ఉండడంతో అప్పటి పీర్జాదిగూడ కార్పొరేషన్ పాలక వర్గంలోని కొందరు ఖాళీ ప్లాట్ల ఓనర్ల నుండి ప్లాట్ కు ఇంతా అంటూ వసూళ్లు చేశారు. (రాత్రికి రాత్రే రూం నిర్మాణం చేసుకుంటే ఇంటి నెంబరు కరెంటు మీటర్ ఇప్పించే బాధ్యత తీసుకోని) కానీ ఆ పని వర్కౌట్ కాకపో వడంతో కథ మళ్ళీ మొదటికి వచ్చింది. ఈలోగా సర్కారు మారడంతో రెవెన్యూ అధికారులు విడతల వారిగా సర్వే నెంబరు 1,10,11 లో చేపట్టిన నిర్మాణాలను కూల్చేశారు. కానీ పాలక వర్గాలు కాంగ్రెస్ వశం కావడంతో నాడు కూల్చిన నిర్మాణాలు నేడు పూర్తి అయ్యాయి.

నాడు ప్రభుత్వ భూమంటూ గగ్గోలు

2023 డిసెంబరులో రాష్ట్రంలో బీఆర్ఎస్ సర్కారు మారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సాలార్జంగ్ కంచె 10,11 సర్వే నెంబరు భూములలోని నిర్మాణాలను నెల మట్టం చేశారు. అనంతరం గత నెల రోజుల క్రితం సర్వే నెంబరు1లో సీలింగ్‌కు సంబంధించిన భూమి ఉందం టూ భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు. అయితే పీర్జాదిగూడ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డిపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సరిపడా బలం కావాలంటే సదరు భూములతో సంబంధాలున్న నేతలు చేపట్టిన నిర్మాణాలను టార్గెట్ చేసిన సర్కారు ఇప్పుడు అవిశ్వాస తీర్మానం ముగిసిన తరువాత కనీసం ఆ నిర్మాణాల జోలికి వెళ్ళలేదు. నాడు వందలాది మంది పోలీసులు రెవెన్యూ సిబ్బంది తో బలవంతంగా కూల్చివే తలు చేపట్టిన అధికారులు నాడు కూల్చిన నిర్మాణాలను చకచక పూర్తి చేస్తుంటే కనీసం అటు వైపు చూడ డం లేదంటే నాడు చేపట్టిన కూల్చివేతలు కేవలం రాజకీయ కక్షసాధింపు చర్యల కోసమేనా అనే భావన ప్రజల్లో వస్తుంది. మరీ పార్టీ మారిన నేతలు సీలింగ్ భూములను చేరపడతుంటుంటే వారిని నిలువరించేందుకు వెళ్లిన అధికారులపై వత్తిల్లు అనేక ఉన్నాయనే విమర్శలు వస్తున్నాయి. ఈ విషయంలో మండల స్థాయి అధికారులు చర్యలు తీసుకోవడానికి వీలు లేకుండా జిల్లా, ఆర్డీవో స్థాయిలో సొంత శాఖ అధికారు లపై వత్తిడులు వచ్చాయని అందుకే అటు కుల్చకుండా ఇటు నిర్మాణాలను ఆపకుండా తీవ్ర మనోవేదన పడుతున్నామని మండల స్థాయిలోని రెవెన్యూ అధికారులు వాపోతున్నారు. పై స్థాయిలో ఉండే అధికారులు రాజకీయ నాయకుల వత్తిడిలకు తలొగ్గి సొంత శాఖ సిబ్బందిపై విరుచుకుపడడం ఎంత వరకు కరెక్ట్ అనే అనుమానాలు వస్తున్నాయి.



జూలై 8-2024న కూల్చివేతలు చేపట్టిన దృశ్యం

మరి హైడ్రా పట్టించుకునేనా...

హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటల్లో చేపట్టిన నిర్మాణాలను తొలగించి ప్రభుత్వ భూములను పరిరక్షించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఛైర్మెన్‌గా, ఐపీఎస్ అధికారి ఏవీ రంగానథ్ కమిషనర్‌గా ఏర్పాటు చేసిన హైడ్రా పర్వతాపూర్ సీలింగ్ భూమి పరిరక్షణకు కృషి చేస్తుందా లేక గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న నేతలు ఇప్పుడు పార్టీ మారారు కాబట్టి ఇక సదరు భూముల అక్రమం కాదు సక్రమమే అంటూ చేతులు దులపుకుంటారా వేచి చూడాలి.

హైడ్రా పారదర్శకంగా పనిచేయాలి



ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఏర్పాటు చేసిన హైడ్రా ప్రజల మన్ననలు పొందాలంటే సదరు కమిషనర్ పై ఎలాంటి వత్తిడిలు లేవు అనులోవాలంటే పారదర్శకంగా పని చేయాలి. సుమారు 37 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంటే సర్కారు పెద్దలు ఎందుకు నోరు మూయాలి. ఇక్కడ కావాల్సింది రాజకీయం కాదు ప్రభుత్వ భూముల పరిరక్షణ ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి.

-ఎన్.సృజన, సీపీఐ(ఎం) మేడిపల్లి మండల కార్యదర్శి

అరెస్టులతో పోరాటం ఆగదు

● అంగన్‌వాడీ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి బి.శోభారాణి

● అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి

● సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

అరెస్టులు చేసినా తమ పోరాటం ఆగదని అంగన్‌వాడీ వర్కర్లు తేల్చి చెప్పారు. మినీ అంగన్‌వాడల్లో ఏడాది నుంచి జీతాలు ఇవ్వడం లేదని యూసఫ్‌గూడలోని ఐసీడీఎస్ ప్రజావాణిలో వినతిపత్రాలు అందజేయాలని అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా వెళ్తున్న అంగన్‌వాడీలను ఎక్కడికక్కడ అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లకు తరిలించారు. ఈ సందర్భంగా కీసర, జవహర్‌నగర్, మల్కాజిగిరి, నేరెడ్‌మెట్‌తో మరికొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో అరెస్టులు జరిగాయి. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి




బి.శోభారాణి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు ఏడాది కాలంగా వేతనాల్లేకుండా పని చేస్తూ, వేతనం కోసం అడగటానికి వెళ్లిన వారిని అరెస్టులు చేయించడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనం అన్నారు. ప్రజాపాలన పేరుతో ప్రజల సమస్యలను తీరుస్తామంటూ చెబుతున్న ప్రభుత్వానికి అంగన్‌వాడీ టీచర్లు ప్రజల్లా కనిపించడం లేదా..? వారి సమస్యలు ప్రభుత్వానికి పట్టవా..? ఇదేనా ప్రజా పాలన అంటే..? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ నిర్బంధ పాలనకు తెరతీస్తోందన్నారు. తమది ప్రజా పాలన అని చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి.. అంగన్‌వాడీలను అరెస్టులు చేయడమేంటని ప్రశ్నించారు. అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అక్రమంగా అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లలో పెట్టడం, నిర్బంధాన్ని ప్రయోగించడం చేయడం వల్ల సమస్య పరిష్కారం కాదన్న సంగతి ప్రభుత్వం గ్రహించాలన్నారు. జిల్లాలోని మల్కాజిగిరి, మేడ్చల్, జవహర్‌నగర్, కీసర శామిర్‌పేట, నేరెడ్‌మెట్, మేడిపల్లి, అల్వాల్ తదితర మండలాల్లో అరెస్ట్ చేసిన అంగన్‌వాడీలను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అల్వాల్ ప్రాజెక్టు పరిధిలో డ్యూటీలో ఉన్న అంగన్‌వాడీని అరెస్టు చేయడం అత్యంత శోచనీయం అన్నారు. అరకొర జీతాలతో పనిచేస్తూ ప్రజలకు సేవలందించే మహిళా కార్యకర్తలపై ఇలాంటి ఘటనలు చేయడం ప్రభుత్వం సిగ్గుపడే విషయంగా పరిగణించాలన్నారు.

అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి : ఉన్నికృష్ణన్

అంగన్‌వాడీల అక్రమ అరెస్టులను ఖండించాలని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి ఉన్నికృష్ణన్ అన్నారు. ఏడాది కాలంగా పెండింగ్‌లో ఉన్న మినీ అంగన్‌వాడీల వేతనాలను విడుదల చేయాలనీ, పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని తమ గోడును విన్నవించుకోవడానికి, తమ సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రం ఇవ్వడానికి వెళ్తున్న మినీ అంగన్‌వాడీలను ప్రభుత్వం పోలీసులతో అక్రమ అరెస్టులకు పాల్పడుతోందన్నారు. అంగన్‌వాడీలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించడం, హౌస్ అరెస్టులు చేయడం సరికాదన్నారు. అంగన్‌వాడీలపై సర్కార్ నిర్బంధ కాండను ఆపాలని కోరారు. ఏడాది కాలంగా జీతాల్లేకుండా ఏ సీఎం, మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా పని చేస్తారా అని ప్రశ్నించారు.

నాచారం దళిత సంఘాల జేఏసీ కన్వీనర్‌గా కరాటే శ్రీరామ్



నవతెలంగాణ - చర్లపల్లి

ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న దళిత సంఘాల జేఏసీ డీఎస్ జేఏసీ సంస్థను విస్తరింపజేసే దిశలో భాగంగా నాచారం డివిజన్ కన్వీనర్‌గా కరాటే శ్రీరామ్‌ను నియమిస్తూ దళిత సంఘర్షణ సమితి వ్యవస్థాపకులు నల్ల రాధాకృష్ణ ఉత్తర్వు జారీ చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ.. సామాజిక పరివర్తన ఉద్యమమార్గ దర్శకులు అయిన సంత్ గురు రవిదాస్, మహాత్మ జ్యోతిరావు పులే, డా.బి ఆర్. అంబేద్కర్, డా.బాబు జగ్జీవన్ రామ్, మాన్యశ్రీ కాన్షిరామ్‌ల ఆశయాలకనుగుణంగా పనిచేస్తూ వారి సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

కాన్షీరాం జయంతికి ఘనంగా ఏర్పాట్లు

నాచారం దళిత సంఘాల జేఏసీ కన్వీనర్‌గా నాచారం డివిజన్ వీరారెడ్డి నగర్ కాలనీకి చెందిన కరాటే శ్రీరామ్ ఎన్నుకోవడం పట్ల ఆయన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కరాటే శ్రీరామ్ మాట్లాడుతూ.. ఉప్పల్ నియోజకవర్గంలో దళిత సంఘాల జేఏసీ బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. మార్చి 10న సావిత్రిబాయి పూలే వర్ధంతి, 15న మాన్యశ్రీ కాన్షిరామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహిస్తామన్ని, త్వరలోనే పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● జీహెచ్ఎంసీ పద్మశాలి సంఘం కన్వీనర్ పాశికంటి మల్లేష్

నవతెలంగాణ - చర్లపల్లి

చేతి వృత్తులకు ఆదరణ కరువై ఆత్మహత్యలకు పాల్పడుతున్న చేనేత కార్మికులకు అండగా నిలుస్తామని గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ పద్మశాలి సంక్షేమ సంఘం కన్వీనర్ పాసికంటి మల్లేష్ అన్నారు. గత కొన్నేండ్లుగా పద్మశాలీల సంక్షేమం కోసం కృషి చేస్తున్న మల్లేష్ సేవలను గుర్తించి ఆయనను గ్రేటర్ హైదరాబాద్ జీహెచ్ఎంసీ కన్వీనర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 75ఏండ్లు దాటినా పద్మశాలీల ఆత్మహత్యలు ఆగడం లేదన్నారు. పద్మశాలిల పట్ల గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరించాయన్నారు. పద్మశాలీల సంక్షేమానికి ప్రభుత్వాలు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక సహకారం అందిస్తానని స్పష్టం చేశారు. పేద యువతులకు వివాహాలకు అండగా నిలుస్తామన్నారు. తనకు పదవి కట్టబెట్టిన పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వలకటి రాజ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పాశికంటి మల్లేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు, చీఫ్ అడ్వైజర్ డాక్టర్ మారుత రమేష్, ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్ కోశాధికారి బింగి నవీన్ తదితరులు పాల్గొన్నారు.



వంతెన పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ - చర్లపల్లి

నాచారంలోని వంతెన నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అధికారులకు సూచించారు. నాచారం భవానీ నగర్ రోడ్డులో అంబేద్కర్ విగ్రహం వద్ద ఉన్న నాచారం పెద్ద నాలాపై రూ.94 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను మంగళవారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అధికారులు నాలాకి అడ్డుగా ఉన్న మంచినీటి పైపు తొలగించాల్సిందిగా జలమండలి వారికి తెలియచేసినా రావడం లేదని తెలిపారు. దీంతో అప్పటికప్పుడు జలమండలి జీఎంతో మాట్లాడి తక్షణమే అడ్డుగా ఉన్న మంచినీటి పైపులైన్ తొలగించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, డీఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమార్, జలమండలి మేనేజర్ సిరాజ్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్

బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

8న జాతీయ లోక్ అదాలత్



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు.. కూకట్‌పల్లి కోర్ట్ కాంప్లెక్స్‌లో నెల 8న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు మండల లీగల్ సర్వీస్ సంస్థ న్యాయ అధికారి మూడవ అదనపు జిల్లా జడ్జి బి. తిరుపతి మంగళవారం తెలియజేశారు. ఈ లోక్ అదాలత్‌లో 9 బెంచీలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కోర్టు పెండింగ్‌లో ఉన్న అన్ని సివిల్ కేసులు, భార్యా, భర్తల తగాదాలు, 498 ఏ, డీవీసీ, మనీ రికవరీ, చెక్ బౌన్స్ కేసులు, రాజీ చేసుకోదగిన క్రిమినల్ కేసులు రాజీ చేసుకోవాలన్నారు. ఈ నేషనల్ లోక్ అదాలత్‌లో కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని వారి కేసులు రాజీ మార్గాలలో పరిష్కరించుకోవాలని తెలియజేశారు.

తీవ్ర అస్వస్థతకు గురై కార్మికుడు మృతి

నవతెలంగాణ - బాలానగర్

పరిశ్రమలో పనిచేస్తున్న ఓ కార్మికుడు అస్వస్థతతో మృతి చెందిన ఘటన బాలానగర్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ టి.నర్సింహ రాజు తెలిపిన వివరాల ప్రకారం జగద్గిరిగుట్ట ప్రాంతంలోని రంగుబస్తీకి చెందిన హీరాలాల్ యాదవ్(52) బాలానగర్ టిబ్ కాన్ పరిశ్రమలో గత కొన్నేండ్లుగా మెషిన్ ఆపరేటర్ పనిచేస్తున్నాడు. గత జనవరిలో అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స తీసుకున్నాడు. ఇటీవల 15 రోజులుగా విధులకు వెళ్తున్నాడు. కాగా సోమవారం యథావిధిగా ఉదయం కంపెనీకి వెళ్లగా మధ్యాహ్నం భోజనం తర్వాత అకస్మాత్తుగా రక్తం వాంతులతో ఇబ్బంది పడుతుండడంతో తోటి కార్మి కులు సమీపంలోని ప్రయివేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి అప్పటికే అతను మతి చెందినట్టు ధ్రువీకరించారు. మతుడి భార్య సరోజిని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మతుడికి కుమారుడు ఉన్నట్టు తెలిపారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

- 25వ వరకు నిర్వహణ
- మేడ్చల్-మల్కాజిగిరి ఇంటర్మీడియట్ అధికారి కిషన్

నవతెలంగాణ-సిటీబ్యూరో

నేటి నుంచి ఈ నెల 25వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కిషన్ తెలిపారు. ఇందు కోసం అన్ని రకాల ఏర్పాట్లు పూర్తయినట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 150 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో ప్రభుత్వ కాలేజీల్లో 4 కేంద్రాలు, మిగతా 141 ప్రయివేటు సెక్టార్లలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మొదటి సంవత్సరంలో 64,107 మంది, రెండో సంవత్సరంలో 62,316 మందితో కలిపి జిల్లా మొత్తం 1,26,423 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్టు తెలిపారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రిన్సిపాల్ హిమైతుల్లా, సీనియర్ లెక్చరర్ విద్యాసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో హై పవర్ కమిటీ పని చేస్తుందని తెలిపారు. 4 ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలు, 5 సిట్టింగ్ స్క్వాడ్ల టీంలు పని చేస్తాయని చెప్పారు. వీటితోపాటు డిస్ట్రిక్ ఎగ్జామినేషన్ కమిటీ ఉంటుం దనీ, దీనికి నిర్వాహకులుగా కూకట్‌పల్లి కాలేజీ ప్రిన్సిపాల్ బి.వెంకటయ్య, కుత్బుల్లాపూర్ కాలేజీ ప్రిన్సిపాల్ డి.నాగేందర్, మల్కాజిగిరి కాలేజీ ప్రిన్సిపాల్ ఉమా దేవి, సీనియర్ అధ్యాపకులు ఉపేందర్, శోభారాణి వ్యవహరిస్తారని తెలిపారు. వీరితోపాటు హెల్త్, ఆర్టీసీ, ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ల సహకారంతో పరీక్షలు సజావుగా జరిగేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెవెన్యూ, పోలీస్, ఆరోగ్య ఎలక్ట్రిసిటీ, ఆర్టీసీ శాఖలతో సమన్వయ సమావేశం నిర్వహించినట్టు తెలిపారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు 8:30 వరకు చేరుకోవాలనీ, పరీక్షలను ప్రశాతంగా నిర్వహిస్తామని కిషన్ తెలిపారు.



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్
- 'సెయింట్ మార్టిన్'లో యోగాసనాలపై సిటీ లీగ్ ప్రోగ్రామ్

నవతెలంగాణ-దుండిగల్

యోగాతో ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకోవచ్చని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తెలిపారు. దూలపల్లిలోని సెయింట్ మార్టిన్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం ఖేలో ఇండియా తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్‌తో కలిసి యోగాసన సిటీ లీగ్ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీ ఈటల రాజేందర్, గౌరవ అతిథిగా మేడ్చల్ ఎమ్మెల్యే సీఎచ్ మల్లారెడ్డి హాజరై మాట్లాడారు. క్రీడల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపడంలో యోగాసనాలు కీలక పాత్ర పోషిస్తాయని, విద్యార్థులు క్రీడల ద్వారా ఆరోగ్యవంతమైన జీవితాలను కొనసాగించేలా చైతన్యపరిచారు. ఎటువంటి ఆరోగ్య సమస్యలకైనా ధ్యానం ఉత్తమ ఔషధం అని తెలిపారు.అనంతరం కళాశాల ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్ డా.పి.సంతోష్ కుమార్ పాత్ర మాట్లాడుతూ విద్యార్థులు యోగాసనాలకి రోజుకు అరగంట సమయం కేటాయించాలని సూచించారు. చాలా మంది సెలబ్రిటీలు యోగాసనాలు వేయడం ద్వారా శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారన్నారు.కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ రన్నింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్‌లో నిత్యం పాల్గొనడం ద్వారా వ్యక్తిగత ఆరోగ్యవంతమైన జీవితానికి రోల్ మోడల్‌గా నిలవచ్చని కొనియాడారు. ఈ సందర్భంగా కార్యక్రమం గురించి వివరిస్తూ విద్యార్థులందరికీ క్రీడలు స్పోర్ట్స్ ఫర్ ఎక్సలెన్స్‌ను ప్రోత్సహించడానికి పాన్-ఇండియన్ స్పోర్ట్స్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ వారు ఆటల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఏటా అన్ని క్రీడలలో అత్యంత ప్రతిభావంతులైన 1000 మంది ఆటగాళ్లకు నిధులను ప్రదానం చేస్తారని తెలిపారు. ఈ విధానం ద్వారా క్రీడా క్రమశిక్షణలో ప్రతిభను గుర్తించడం, అభివృద్ధి చేయడం ప్రోత్సహించడం ద్వారా క్రీడా సంస్కృతి అభివద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 700 మంది పాల్గొన్నారు. అనంతరం ముఖ్య అతిథి గౌరవ అతిథులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, జి. చంద్ర శేఖర్ యాదవ్, ప్రొఫెసర్ గ్రూప్ డైరెక్టర్, డా.పి.సంతోష్ కుమార్ పాత్ర , జి.శ్రీధర్ రావు , టైసా తమిళనాడు ఇన్‌చార్జి ప్రెసిడెంట్, నందనం కపాకర్ , నేషనల్ సెక్రటరీ యోస్నాన కృపాకర్ , పాల్గొన్నారు.

జీహెచ్‌ఎంసీ పార్కులో ఎంట్రీ ఫీజా..?

- నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- హెచ్‌సీఎఫ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు, వీరయ్యలు

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

జిహెచ్ఎంసి పార్కులో ఎంట్రీ ఫీజు వసూలు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని హైదరాబాద్ సిటిజన్స్ ఫోరం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్ష కార్యదర్శులు ఎం.శ్రీనివాసరావు,వీరయ్యలు అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ కె.పి.హెచ్.బి కాలనీ ఫేజ్ -5లో పేరుకు మాత్రమే పబ్లిక్ పార్క్ అని.. వాకింగ్ కోసం ఆహ్లాదం కోసం పార్కులోకి వెళ్లాలంటే రూ.11 లు చెల్లించాల్సిందేనని.. పార్కుల మెయింటెనెన్స్ కూడా చేయలేనంత దుస్థితిలో జీహెచ్ఎంసి ఉన్నదా అని ప్రశ్నించారు. మెయింటెనెన్స్ కోసం ప్రయివేటుకు అప్పగించే చర్యలను ఖండించాలన్నారు. గతంలో ఇందిరాపార్క్, బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్కు మొదలగు పార్కులలో ఇలాంటి నిర్ణయాలనే తీసుకొని వాకర్స్ నిరసనలతో ఉపసంహరించుకున్నారన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేసి నిర్మించిన పార్కులలో ప్రజలకు ప్రవేశం కల్పించకుండా నిరోధించే ఇలాంటి ఆలోచనలు స్వార్థపూరితం అన్నారు. కొంతమంది అధికారుల స్వార్థపూరిత, అనాలోచిత నిర్ణయాల వలన ఇలాంటి ప్రజా వ్యతిరేక నిర్ణయాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రజలంతా ఈ చర్యలను నిరసించాలన్నారు. ఆ పార్కును రోజూ వాడుకునే పాదచారులు వెంటనే నిరసన వ్యక్తం చేయటం ఆహ్వానించదగిన పరిణామమన్నారు. ప్రజా ప్రతినిధి కూడా అండగా నిలవడం ఆహ్వానించదగినదన్నారు. కానీ చివరకు ఎంట్రీ ఫీజు వసూలుకు స్వస్తి చెప్పినప్పుడే నిజమైన న్యాయం జరుగుతుందన్నారు. ఆ దిశగా అధికారులు నిర్ణయాలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

పట్నంలో పాలమూరు బిడ్డలు వైద్య శిబిరానికి విశేష స్పందన

నవతెలంగాణ-కూకట్‌పల్లి



పట్నంలో పాలమూరు బిడ్డలు ఆధ్వర్యంలో వాసన్ ఐ కేర్ సౌజన్యంతో ఎల్లమ్మ బండలోని పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయంలో, మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక సభ్యులు ఎంఏ. కరీమ్, గోపాస్ రవీందర్, కుమార్, గోపాస్ చంద్రశేఖర్, బంగారి శ్రీను, శ్రీకాంత్, వాసన్ ఐ కేర్ సిబ్బంది బాల శివ కుమార్, ఆప్తమాలజిస్ట్ జాకీర్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

నాలాల్లోకి వ్యర్థ రసాయన జలాలు



- గ్రేటర్ నాలాల్లో వ్యర్థ రసాయనాలతో ఘాటు వాసనలు
- ఉక్కిరిబిక్కిరవుతున్న నాలా పరివాక ప్రాంత ప్రజలు

నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బాలానగర్, ఫతేనగర్ జంట సర్కిళ్లలో జల, వాయు, రసాయన వ్యర్థాల వల్ల ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమల నుంచి కొందరు నిర్వాహకుల వల్ల అక్రమంగా రసాయనాల ప్రవాహంతో పలు రూపాల్లో కాలుష్యం వెలువడుతోంది. దాంతో పారిశ్రామికవాడల పరిసర ప్రాంతాల్లో ఊపిరి పీల్చుకోవడం కష్టంగా మారింది. ప్రధానంగా రాత్రి పూట విషవాయువుల ప్రభావంతో పాటు ఈ ప్రాంతంలో ద్రవ రూపంలో వదులుతున్న రసాయన వ్యర్థాలు, రహదారులపై పారిశ్రామిక వ్యర్థాలు పెరిగిపోవడం స్థానిక నివాసిత ప్రాంతాల్లో ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. శివారు నగరంలోని ప్రాంతాలతో పాటు సనత్‌నగర్, ప్రశాంత్‌నగర్, గాంధీనగర్, బాలానగర్, ఫతేనగర్ తదితర ప్రాంతాల్లో గాలిలో ధూళి కణాలు ఎక్కువగా విడుదలవుతున్నాయని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికార వర్గాలు వెల్లడిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పరిశ్రమలు పారిశ్రామికవాడలో గతంలో 120 భారీ, మధ్యతరహా, చిన్నతరహా పరిశ్రమలు కొనసాగాయి. ఆ తరువాత మౌలిక సదుపాయాలు సరిపడా లేక కొన్ని పరిశ్రమలు తరలిపోగా, మరికొన్ని రసాయన పరిశ్ర మలు, చుట్టు పక్కల ఫార్మాస్యూటికల్, ల్యాబ్‌లు, పెయింట్ తయారీ పరిశ్రమలు పరిసర ప్రాంతాలలో ఉండిపోయాయి. చుట్టుపక్కల ప్రాంతా ల్లోని రసాయన, ఫార్మాస్యూటికల్ పరిశ్రమల్లో సాధారణంగా వినియోగించే మిథనాల్, రసాయన సాల్వెంట్లు, యాసిడ్, ఎసిటిక్ నైట్రేట్ తదితర పదార్థాల వ్యర్థాలను జీడిమెట్ల లేదా రసాయన శుద్ధి ప్లాంట్లకు తరలించాల్సి ఉండగా పరిశ్రమల నిర్వాహకులు ఖర్చు అధికమవుతుందని సమీప రహదారులు, నాలాల్లోనే వ్యర్థాలను రహస్యంగా డంపు చేస్తున్నారు.

నిబంధనల ప్రకారం గ్రీన్ జోన్‌గా మారిన పారిశ్రామికవాడలో పరిశ్రమలు ఉండకూడదు. ఆర్ అండ్ యూనిట్లకు మాత్రం అనుమతి ఉంటుంది. దీనికి విరుద్ధంగా ఔషధ ఉత్పత్తి, పెయింట్ల తయారీతో పాటు పలు రసాయన పరిశ్రమలు కొనసాగుతున్నాయి. ఇక్కడి కొన్ని పరిశ్రమ నిర్వాహకులు రోజూ రాత్రి వేళల్లో వాయురూపంలో ధూళి వెలువడుతూ స్థానిక నివాసితుల ఆరోగ్యంపై ప్రభావం చూపుతోంది. రసాయనాలను శుద్ధి చేసే ప్లాంట్లకు లక్షల్లో ఫీజు చెల్లిం చాల్సి ఉండటంతో పరిశ్రమల నుంచి రాత్రి పూట ఫతేనగర్, జింకలవాడ, ఇందిరాగాంధీపురం ప్రాంతాల్లో రసాయ నాలను, ద్రవరూప వ్యర్థాలను దొంగచాటుగా నాలాల్లో వదిలిపెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డంపింగ్ యార్డులా మారిన పారిశ్రామికవాడను నిర్మాణ వ్యర్థాలు పారబోసే డంపింగ్ యార్డుగా వినియోగించుకుంటున్నారని ప్రజలు తెలుపుతునారు. పారిశ్రామికవాడలోని రహదా రులపై అర్ధరాత్రి లారీల్లో తరలిస్తున్న నిర్మాణ వ్యర్థాలు, చెత్తను పారబోస్తున్నారు. పీసీబీ వెనుక వైపు లేన్, మెటాలికా ఇండస్ట్రీస్ లేన్, ఆగ్రో ఇండస్ట్రీస్ లేన్లలో రోడ్డుకు ఇరువైపులా నిర్మాణ వ్యర్థాలు, చెత్త కుప్పలు, పారిశ్రామిక వ్యర్థాలను కుప్పలుగా పోస్తున్నారు. తుప్పపట్టిన వాహ నాలు పేరుకుపోయాయని, పారిశ్రామికవాడ రహదారులపై ఇక్కడి రసాయన, ద్రవరూప వ్యర్థాలు వర్షపు నీటి కాల్వ ద్వారా ఫతేనగర్ రైల్వే ట్రాక్ కింద ఉన్న కల్వర్టు నుంచి బాలానగర్ నాలాలో కలుస్తున్నాయని, కొందరు పారిశ్రామిక వాడలోని డ్రెయిన్లలో విడిచిపెడుతుండటంతో రసాయన ఒత్తిడికి గతంలో మ్యాన్ హోళ్లు పేలిన సందర్భాలు ఉన్నాయని పలువురు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కాలుష్య నియమంత్రణ మండలి బోర్డు అధికారులు డంపింగ్ కేంద్రాలపై నిఘా పెట్టి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఘాటు వాసనతో జనం ఉక్కిరిబిక్కిరి...

పరిశ్రమలు వదులుతున్న రసాయన జలాల నుంచి వెలువడుతున్న వ్యర్థ పదార్థాలను వదలడంతో మురుగు నీటి నాలా నుంచి ఘాటు వాసనలు వెదజల్లడం వల్ల తమను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు పరిశ్రమ దారులు అక్రమంగా రసాయన జలాలను, వ్యర్థాలను నాలాల్లో వదులుతుండడంతో ఈ సమస్య తలెత్తుతున్నదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫతేనగర్ డివిజన్ పరిధిలోని నాలా నుంచి అర్ధరాత్రి వాసనలు వెలువడుతున్నాయని, దీంతో దీనదయాళ్ నగర్, జింకలవాడ, సమతానగర్ తదితర ప్రాంతాల్లో నాలా పరివాహక ప్రాంత వాసులు ఊరిపి తీసుకోలేక పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా కేవలం శని, ఆదివారాల్లో వాసనలు వెదజల్లు తున్నాయని దీనదయాళ్ నగర్ వాసులు వాపోయారు. తరచుగా ఘాటు వాసనలు వస్తుండడంతో స్థానికులకు రాత్రి వేళల్లో కంటిమీద కునుకు ఉండడం లేదని, వాటివల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ పరిధిలోని కార్మికనగర్, జింకలవాడ, సమతానగర్ తదితర ప్రాంతాల్లో కొందరు గుట్టుచప్పుడు కాకుండా రాత్రిళ్లు వ్యర్థ రసాయన జలాలను నాలాల్లోకి డంపింగ్ చేస్తుండడంతోనే ఈ సమస్య తలెత్తుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఈ అక్రమ వ్యర్థ, రసాయన జలావ వ్యవహారంలో కొందరు స్థానిక నేతల పాత్ర ఉందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొందరు స్థానిక వ్యక్తుల సహకారంతోనే ఇదంతా జరుగుతున్నదని, నెలవారీ మామూళ్ల కక్కుర్తితో ఈ వ్యవహారంలో భాగస్వాములై దగ్గరుండి నడిపిస్తున్నారని, ఈ విషయంలో దీనిపై పోలీసులు, పీసీబీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

జల కాలుష్యంతో స్థానికులు ఉక్కిరి బిక్కిరి



కలుషిత జల నీటి కాలుష్యం వల్ల బాలానగర్, ఫతేన గర్ డివిజన్ పరిధిలోని పరిసరాల ప్రాంతంలో ప్రజలకు అనేక రోగాలు సంభవిస్తున్నాయి. చట్టం ప్రకారం నీటి శుద్ధి చేసిన తర్వాత నాలాలో వదలకుండా నీటి శుద్ధి కర్మాగారాలకు తరలించాలి కానీ బాలానగర్ ఇండస్ట్రియల్ ఏరియాలో చట్టాలకి విరుద్ధంగా కెమికల్ వాటర్‌ను నాలాలోకి వదులుతున్నారు. పీసీబీ అధికా రులు అలాంటి కంపెనీలపైన చర్యలు తీసుకుం టే. కొంతలో కొంచెం మనం వాటర్ పొల్యూ షన్ కంట్రోల్ చేసుకోగలుగుతాం.

\- చింతల శ్రీను.

సామాజిక కార్యకర్త హైదరాబాద్

కాలుష్య కార్యకాలతో ప్రజారోగ్యానికి పెను ముప్పు



మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని దీన దయాళ్ నగర్ బస్తీ వాసు లు నిత్యం కాలుష్య కారకాలతో పలు సమస్యలు ఎదుర్కొం టున్నారు. ఇక్కడి పరిశ్రమలు వెదజల్లే గాలి, నీరు కాలుష్యం కారణంగా ఆరోగ్యానికి పెను ముప్పుగా మారుతోంది. పలు వ్యాధులు, ముందస్తు మరణాలకు అతిపెద్ద కారణం ఇక్కడి పర్యావరణం. నాలాల్లో పలు పరిశ్రమలు వెదజల్లుతున్న కెమికల్ కలుషితాల వల్ల స్థానిక పరివాహ ప్రజలు నిద్రాహారాలు మానుకుని దినదిగండంగా కంటిమీద కునుకు లేకుండా కాలం గడుపుతున్నారు. ఈ కలుషితాలను వాడిన వారు అంగవైకల్యానికి గురై ఎలాంటి పనులు చేసుకోలేక పోతున్నారు. కాలుష్య నియంత్రణ మండలి అధికారులు కాలుష్యం నివారణకు తక్షణమే తగు చర్యలు తీసుకోవాలి.

\-కాసు మహేందర్

దీన దయాళ్ నగర్ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు

ఇసుక వ్యాపారస్తులను ఇబ్బందులు పెట్టొద్దు

కలెక్టర్‌కు లేఖ రాసిన ఎమ్మెల్యే కృష్ణారావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఇసుక వ్యాపారం చేసుకుని బతుకుతున్న వారిని ఇబ్బందులకు గురిచేయొద్దని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కలెక్టర్‌కు లేఖ రాశారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని పర్వతనగర్ తదితర ప్రాంతాల్లో ఇసుక వ్యాపారం చేసుకొని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారులు మంగళవారం ఎమ్మెల్యేను వారి క్యాంపు కార్యాలయంలో కలిసి తమ ఇబ్బందులను తెలియజేశారు. అనేక సంవత్సరాలుగా తాము ఇసుక వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఇన్నేండెంలగా ఏ నాడు ఎవరూ తమను ఇబ్బంది పెట్టలేదని, ఇటీవల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించిందని పోలీసులు, రెవెన్యూ అధికారులు, వచ్చి తమ వాహనాలను, ఇసుక కుప్పలను సీజ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతే కాకుండా వేలాది రూపాయలు ఫైన్ విధిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. తమకు న్యాయం చేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. వారి ఆవేదనను అర్థం చేసుకున్న ఎమ్మెల్యే, వెంటనే జిల్లా కలెక్టర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌లకు లేఖ రాశారు. కేసులు నమోదు చేసి ఇబ్బందులు పెట్టొద్దని, ప్రభుత్వ ఆదేశాలపై ముందుగా, ప్రజలకు చిరు వ్యాపారులకు అవగాహన కల్పించాలని సూచించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్వయం ఉపాధితో బతుకుతున్న ప్రజలను ప్రభుత్వం లక్ష్యంగా చేసుకోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎన్నికల ఫలితాలను సీఎం సమీక్షించుకోవాలి

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార పార్టీ కాంగ్రెస్ ఆశించిన ఫలితాలు రాలేవని ఎందుకో గల కారణాలును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించుకోవాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఈ.ఉమామహేష్ అన్నారు. మంగళవారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి,మగ్దూం నగర్ సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు గతంలో అధికారంలో ఎవరుంటే వారికే అనుకూలంగా ఫలితాలు వచ్చేవని కానీ నేడు అది తలకిందులుగా మారి ప్రతిపక్షాలు గెలచుకోవడం ప్రజల్లో వస్తున్న మార్పును చూపిస్తున్నదని,దీనిపై సీఎం సమీక్షా చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గత ఎన్నికల సందర్భంగా ఉద్యోగులకు ఇచ్చిన ఓల్డ్ పెన్షన్ స్కీం హామీపై మాట్లాడక పోవడం వల్ల ఉపాధ్యాయులు నేడు తిరస్కరించారాని కావున హామీలను అమలు చేయాలని కోరారు. అలాగే కబ్జాదారులు దర్జాగా కబ్జాలను చేస్తున్నారని ఇది ముమ్మాటికి పాలకుల నిర్లక్ష్యమేనన్నారు. ప్రజల్లో గత బీఆర్ఎస్‌కు, నేటి కాంగ్రెస్ ప్రభుత్వానికి తేడా లేదని భావిస్తున్నారని దీని వల్ల బీజేపీ బలపడే ప్రమాదం ఉందన్నారు. సీఎం వెంటనే ప్రభుత్వ భూములను, చెరువులను కబ్జాదారుల నుండి వెన్నకి తీసుకోవడం,అలాగే గత హామీలను అమలు చేస్తేనే రాబోయే ఎన్నికల్లో గెలుస్తారని చెప్పారు. సమయం ఉన్నపుడల్లా సీపీఐ నాయకులతో సమావేశాలు ఏర్పాటు చేసి కార్మికులు,రైతులు,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలిసుకొని తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే గత ఎన్నికల సమయంలో సిపిఐ మిత్రపక్షానికి 2 ఎమ్మెల్సి స్థానాలు ఇస్తామని ఇచ్చిన హామీని నిలపెట్టుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యవర్గ సభ్యులు వి. హరినాథ్ రావు,వంగాల శ్రీనివాస్,కౌన్సిల్ సభ్యులు సామెల్,రవి,ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ ధ్వజస్తంభ ప్రతిష్టాపనలో పాల్గొన్న బండి రమేష్

నవతెలంగాణ - బాలానగర్



బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండ రాజు కాలనీలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ సంకట హర గణపతి సహిత విజయ దుర్గ ధ్వజస్తంభం ప్రతిష్టాపన కార్యక్రమాలు గత మూడు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, హెూమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ కూకట్ పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బండి రమేష్ ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఏ బ్లాక్ అధ్యక్షులు పటోళ్ల నాగిరెడ్డి, మాజీ వైస్ చైర్మన్ మల్లిగారి లక్ష్మయ్య, ఏ బ్లాక్ ఉపాధ్యక్షులు మాది రెడ్డి యుగేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, బోయినపల్లి మార్కెట్ డైరెక్టర్ నాలోల రాజేందర్, జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీటకోరు కృష్ణ, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఆకుల నరేందర్, అనిల్, స్థానిక మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

పిల్లల విద్యపై తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



నవతెలంగాణ - కుత్బుల్లాపూర్

పిల్లల విద్యపై తల్లిదండ్రులు కొంత సమయాన్ని కేటాయిస్తే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని బీఆర్ఎస్ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. 129 - సూరారం డివిజన్ షాపూర్ నగర్ రైతు బజార్ వద్ద గల ఎం.జె.గార్డెన్స్ నందు సోమవారం నిర్వహించిన "సాయి లతా మోడల్ హై స్కూల్" వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తును ఉజ్వలంగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులతో పాటు, తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు మధుమోహన్, సాజిద్, తాటి రవి కుమార్, జైపాల్, అంజి గౌడ్, నవీన్, పాఠశాల కరస్పాండెంట్ జె.దయాకర్, వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

రెయిన్ బో రైసింగ్ స్కూల్‌లో సైన్స్ ఫెయిర్



నవతెలంగాణ-దుండిగల్

దుండిగల్ మున్సిపల్ పరిధిలోని బహదూర్ పల్లి గ్రీన్ హిల్స్ లో గల రెయిన్ బో రైసింగ్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ అంబాదాస్, ప్రిన్సిపాల్ భారతి మాట్లాడుతూ పిల్లల సజనత్మక శక్తిని వెలికితీయడానికి సైన్స్ ఫెయిర్స్ ఎంతో దోహదపడతాయని తెలిపారు. అలాగే విద్యార్థులచే సైన్స్ నమూనాలు, ప్రయోగాలు ప్రదర్శింపజేశారు. విద్యార్థులు చిన్నప్పటినుంచే సర్ సివి రామన్ ను స్ఫూర్తిగా తీసుకొని, సైన్స్ పట్ల అభిరుచి పెంచుకొని శాస్త్రీయ దక్పథం అలవర్చుకోవాలని సూచించారు. తద్వారా భవిష్యత్తులో ఉన్నతంగా ఎదిగి భావి భారత శాస్త్ర వేత్తలు కావాలని ఆకాంక్షించారు. సైన్స్ ప్రాముఖ్యతను తెలియజేసేలా విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూడలేక బీఆర్ఎస్ ఆరోపణలు

- బాలానగర్ కాంగ్రెస్ నేతలు



నవతెలంగాణ - బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమమే జరగలేదంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం పైన బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే చేస్తున్న విమర్శలను కాంగ్రెస్ కూకట్ పల్లి నాయకులు తిప్పికొట్టారు. బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు చేస్తున్న విమర్శలపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అధ్యక్షుడు పటోళ్ల నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఏఐసీసీ ప్రోటోకాల్ ప్రతినిధి సూరజ్ కుమార్ తివారి, డివిజన్ ప్రెసిడెంట్ మాజీ కౌన్సిలర్ కుక్కల రమేష్, తదితరులు మంగళవారం బాలానగర్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబాసుపాలు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. స్థానిక ఎమ్మెల్యే కష్ణారావు ఎన్నికల ముందు 90 శాతం అభివద్ధి చేశామని గొప్పలు చెప్పి నేడు పార్కులు, స్మశానాలు తిరుగుతూ వాటిని అభివద్ధి చేయాలని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే చేసిన అభివద్ధి ఏమీ లేకపోవడంతో ఆయన ఇప్పుడు నిద్రలేచి కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో విఫలమైందని అవాస్తవాలు చెప్పడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తో పాటు కార్పొరేటర్లు సైతం ముఖ్యమంత్రిపై రాష్ట్ర ప్రభుత్వంపై స్థాయికి మించి ఆరోపణలు చేస్తున్నారని, ఇలాంటివి మానుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అభివృద్ధి జరిగిందంటే అది కేవలం కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధిలో బీఆర్ఎస్ చెందిన ఓ కార్పొరేటర్ శవాల మీద పేలాలు ఏరుకుని తిన్నట్టు బాలానగర్‌లో ఓ కంపెనీలో జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మరణిస్తే అతని కుటుంబానికి ఇచ్చిన రూ.7 లక్షల చెక్కును ఇవ్వకుండా వేధిస్తుండడంతో పోలీసుల జోక్యం చేసుకుంటే కానీ చెక్కును మృతుడి కుటుంబ సభ్యులకు ఇవ్వలేదని విమర్శించారు. గత 10 సంవత్సరాలలో చేయని అభివద్ధి కేవలం సంవత్సరంలోనే చేసి చూపించామన్నారు. నాళాలు, చెరువులు, కుంటలు స్మశాన వాటిక స్థలాలు కబ్జా చేసిన బీఆర్ఎస్ నాయకులు సిగ్గులేకుండా కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్, హమీద్ భాయ్, నవాబ్, అజాజ్, క్రాంతి, టైగర్ యాదగిరి, నరేందర్, రాజ్ కుమార్, కష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ ఐవీఎఫ్ అడ్వకేట్, లీగల్ సెల్ కన్వీనర్‌గా శ్రీధర్

నవతెలంగాణ-నాగోల్

అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ శాఖ అడ్వకేట్, లీగల్ కన్వీనర్‌గా కోటగిరి శ్రీధర్, కో కన్వీనర్లుగా బాదం జగదీష్, హేమంత్ ప్రవీణ్‌లను నియామకం చేసినట్లు అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు భూపాల శ్రీనివాస గుప్తా తెలిపారు. ఈ మేరకు ఐవీఎఫ్ న్యూ ఢిల్లీ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, ఐవీఎఫ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మెన్ గంజి రాజమౌళి గుప్తలతో కలిసి శ్రీనివాస గుప్త మంగళవారం వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీధర్ అడ్వకేట్‌గా 20 సంవత్సరాలు పేదలకు, బడుగు వర్గాలకు చేసిన కృషికి ఫలితంగా గుర్తింపుగా, ఈ పదవీని ఇస్తున్నట్లు తెలిపారు.



నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ -చంపాపేట్

రంజాన్ మాసం సందర్భంగా చంద్రయాన్‌గుట్ట హుడా కాలనీలోని హిందూ, ముస్లిం నిరుపేదలకు 150 కిలోల రేషన్, నిత్యావసర సరుకులతో పాటు నగదును మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా అల్ - ఖురేషి వెల్ఫేర్ సొసైటీ చైర్మెన్ అదిల్ ఖురేషి, అధ్యక్షులు అబ్దుల్ ఎల ఖురేషిలు మాట్లాడుతూ రంజాన్ పర్వదినాన్ని అందరూ కలిసి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని కోరారు. తమవంతుగా షహీన్ నగర్, వాడి - ఈ - ముస్తఫా కాలనీలో నిత్యావసర సరుకులతో పాటు నగదును అందజేసినట్టు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వ హిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ ఖలుద్, ఆల్ ఖురేషి, వాలంటీర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాలలో పురుషులతో పోటీ పడుతున్న మహిళలు

రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు



నవతెలంగాణ-నాగోల్

అన్ని రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు పోటీపడుతూ ముందుకు వెళ్తున్నారని రాచకొండ కమిషనరేట్ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాచకొండ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను నాగోల్‌లోని పీబీఆర్ కన్వెన్షన్ హాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమిషనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ.. మహిళలను గౌరవించే చోట దేవతలు కొలువై ఉంటారని అన్నారు. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, వారు ఏదైనా సాధించగలరని అన్నారు. తమ జీవితంలో ఎన్నో రకాల వివక్షలను ఎదుర్కొంటూ, వారి ప్రతిభను ప్రదర్శించడంలో ఎదురైన అవరోధాలను అధిగమిస్తూ అన్ని రంగాల్లోనూ ఉన్నత స్థాయికి చేరుకుంటున్నారని పేర్కొన్నారు. మన దేశంలో అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని, లాయర్లుగా, పోలీసు అధికారులుగా, ఇంజనీర్లుగా, డాక్టర్లుగా, శాస్త్రవేత్తలుగా, విద్యావేత్తలుగా, మరెన్నో ఇతర రంగాల్లో పని చేస్తూ తమ విజ్ఞానాన్ని నైపుణ్యాన్ని దేశాభివృద్ధికి అందిస్తున్నారని కొనియాడారు. మన దేశంలోనే కాక పొరుగు దేశాలైన శ్రీలంక, బంగ్లాదేశ్ మరియు పాకిస్తాన్‌లలో కూడా స్త్రీలు అధ్యక్ష, ప్రధాని పదవులు నిర్వహించే స్థాయికి చేరుకున్నారని గుర్తు చేశారు.

పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ..

మహిళలకు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ సమాన హక్కులు ఉన్నాయని, మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని, తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ అని, రాచకొండ పోలీసు కమిషనరేట్‌లో పలు విభాగాల్లో వందల మంది మహిళలు సమర్థవంతంగా పని చేయడం పట్ల కమిషనర్ హర్షం వ్యక్తం చేశారు. రిసెప్షన్ వంటి క్లరికల్ బాధ్యతలు మాత్రమే కాక ఎస్‌ఓటీ, ట్రాఫిక్, క్రైమ్ వంటి విభాగాల్లో కూడా క్లిష్టమైన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు అనేక రకాల విధులను మహిళా పోలీసు అధికారులు నిర్వహిస్తున్నారని అభినందించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న సేవను పేర్కొంటూ, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని, మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని సూచించారు. రాచకొండ కమిషనరేట్ మహిళా సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజిగిరి పద్మజ ఐపీఎస్, డీసీపీ యాదాద్రి రాజేష్ చంద్ర ఐపీఎస్, డీసీపీ ఎల్బీనగర్ ప్రవీణ్ కుమార్ ఐపీఎస్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, డీసీపీ రోడ్ సేఫ్టీ మనోహర్, డీసీపీ ట్రాఫిక్ 1 మల్లారెడ్డి, డీసీపీ ట్రాఫిక్ 2 శ్రీనివాసులు, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రిలతో పాటు పలువురు రాచకొండ కమిషనరేట్ మహిళా పోలీసు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



- పాఠశాల ఎదుట విద్యార్థులు, తల్లిదండ్రుల ఆందోళన
- ప్రిన్సిపాల్‌ను తొలగిస్తున్నట్టు యాజమాన్యం ప్రకటన

విద్యార్థిపై ప్రిన్సిపాల్ దాడి



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్‌మెట్

బొట్టు పెట్టుకున్నాడని ఓ విద్యార్థిపై ప్రిన్సిపాల్ దాడి చేసినట్టు ఆరోపణలు రావడంతో అతన్ని పాఠశాల యజమాన్యం తొలగించింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్ మెట్ మండలం, పెద్ద అంబర్‌పేటలోని క్యాండర్ ష్రైన్ హై స్కూల్‌లో చోటుచేసుకుంది. బాధితుడు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. క్యాండర్ ష్రైన్ హై స్కూల్‌లో చదువుతున్న ఓ విద్యార్థి మంగళవారం రోజూలాగే పాఠశాలకు వచ్చి అసెంబ్లీలో నిలబడి ఉన్నాడు. అయితే అతని నుదుటి పై ఉన్న బొట్టును చూసిన ప్రిన్సిపాల్ లక్ష్మయ్య దాన్ని చేరిపివేయాలని, బాత్ రూంకి వెళ్లి కడుక్కోవాలన్నాడు. ఈ క్రమంలో అతనిపై దాడి కూడా చేశాడని విద్యార్థి ఆరోపిస్తున్నాడు. దాంతో విద్యార్థి తల్లిదండ్రులు, స్థానికులు అక్కడకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కూడా పాఠశాల ప్రాంగణంలో ఇలాంటి పలు ఘటనలు చోటుచేసుకున్నా విద్యా శాఖ అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. నిబంధనలను అతిక్రమిస్తున్న పాఠశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గొడవ పెచ్చుమీరు తుండడంతో విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఈ క్రమంలో పాఠశాల యాజమాన్యం స్పందిస్తూ.. జరిగిన ఘటనకు చింతిస్తూ క్షమాపణ చెప్పుకొచ్చారు. ప్రిన్సిపాల్‌ను పాఠశాల విధుల నుంచి తొలగిస్తున్నట్టు ప్రకటించారు.

చెమట రావడంతో తుడుచారు

పాఠశాలలో విద్యార్థుల అసెంబ్లీ జరుగుతుండగా ఆ విద్యార్థికి చెమట రావడంతో నుదుటిపై ఉన్న బొట్టు కారడం వలన బాత్ రూంకు వెళ్లి ముఖం కడుక్కోవాలని ప్రిన్సిపాల్ చెప్పారు. ఈ విషయం వివాదస్పదం కావడం బాధాకరం. ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న లక్ష్మయ్య విద్యాబోధనలో చాలా అనుభవం ఉన్న వారు. ఇక నుంచి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పాఠశాల యాజమాన్యం తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

ఎంఈఓ వెంకటరెడ్డి

విద్యా హక్కులు కాలరాస్తున్న పాఠశాల

క్యాండర్ ష్రైన్ హై స్కూల్ యాజమాన్యం విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ..విద్యార్థుల హక్కులను కాలరాస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా కొత్త అడ్మిషన్స్ నిర్వహిస్తూ, అధిక ఫీజులతో దోపిడీ చేస్తోంది. అధిక ఫీజులను అరికట్టి, విద్యా దోపిడీని నిలువరించాలి. స్కూల్‌పై విద్యాశాఖ అధికారులు దృష్టి పెట్టి, చట్ట పరమైన చర్యలు తీసుకోవాలి.

ఎస్ఎఫ్ఐ నాయకులు శివకుమార్

అంగన్‌వాడీ పిల్లలకు
సోషల్ మీడియా కన్వీనర్ సాయం



నవతెలంగాణ- బడంగ్‌పేట్

అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న చిన్నారులకు తన వంతు సహాయం చేయడం ఆనందంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని జల్‌పల్లి మున్సిపాలిటీ రాయల్ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులకు 25 కిట్లను ఆయన మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ చిన్నారుల అవసరాలను గుర్తించి, వారికి సాయం అందించడం సమాజానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేయడం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అలీ సిద్ధికి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

డీఎఫ్‌ఓను కలిసిన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కాలనీ సంక్షేమ సంఘం నాయకులతో కలిసి సైఫాబాద్‌లోని అరణ్యభవన్‌లో ఉన్న డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డిని మంగళవారం కలిశారు. గత కొన్ని రోజులుగా వాట్సాప్ గ్రూపులలో ప్రచారం అవుతున్న బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సాహెబ్ నగర్ కలన్ 201/1 సర్వే నెంబర్‌లో రిజిస్ట్రేషన్లు నిలిపి వేయాలని గుర్రం గూడ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ నుంచి వనస్థలిపురం సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు ఉత్తరం రావడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్లు నిలిపివేశారని కాలనీవాసులు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. ఈ విషయంపై ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి సంబంధిత ఫారెస్ట్ అధికారులు డీఎఫ్ఓ సుధాకర్ రెడ్డితో కలిసి ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ రెడ్డిలకు ఫోన్ చేసి ఈ ల్యాండ్ స్వరూపాన్ని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది అటవీ భూమి కాదని, గతంలో హుడా లేఅౌట్ కోసం 77 ఎకరాలు ఫారెస్ట్ ఎన్ ఓ సి కూడా ఇచ్చారని గుర్తుచేశారు. అలాగే 118 జీఓ కింద కూడా ఈ కాలనీవాసులకు కన్వినియన్స్ డీడులు కూడా ఇచ్చారన్నారు. అలాగే రిజిస్ట్రేషన్స్ పునరుద్ధరణ కోసం డీఎఫ్ఓకి అడ్రెస్ చేస్తూ ఒక లెటర్ కూడా కాలనీవాసులతో పంపుతున్నట్టు తెలిపారు.

కాలనీవాసులు ఎవరు కూడా ఆందోళన పడాల్సిన అవసరం లేదని 201/1 సర్వే నెంబర్లలోని బీఎన్‌రెడ్డినగర్, ఎస్.కే.డి నగర్, శ్రీరామనగర్, బీఎన్‌రెడ్డి నగర్ ఫేస్ 3 కాలనీలకు కోర్ట్ కేసు వర్తించదని, కేవలం 102 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ పైనే ప్రైవేట్ వ్యక్తులు కోర్టులో కేసు వేశారాని, కేసు వేయడం వలన సంబంధిత ఫారెస్ట్ అధికారులు ఈ ల్యాండ్ అన్యాక్రాంతం కాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఫారెస్ట్ అధికారులు 201/1 రిజిస్ట్రేషన్ చేయకూడదని సబ్ రిజిస్టర్‌కి లేఖ రాస్తే సబ్ రిజిస్ట్రార్, 201/1 రిజిస్ట్రేషన్స్ ఆపడం జరిగిందని వివరించారు.

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని డీఎఫ్ఓ, ఎఫ్ఆర్ఓతో మాట్లాడి 102 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ వరకు మాత్రమే రిజిస్ట్రేషన్స్ ఆపి మిగతా కాలనీల్లో రిజిస్ట్రేషన్స్ పునరుద్ధరించాలని కోరినట్లు తెలిపారు. కొద్దీ రోజుల్లో సమస్య పరిష్కారం అవుతుందని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. దయచేసి పుకార్లు నమ్మొద్దని తెలిపారు. ఈ విషయంలో ఎలాంటి అవగాహన లేనివారు కూడా మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్క ఇంటికి కన్వీనెన్స్ డీడ్ ఇప్పించే బాధ్యత తనదే అని భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సమస్య తీవ్రతను గుర్తించిన డీఎఫ్ఓ సానుకూలంగా స్పందించారని, రిజిస్ట్రేషన్స్ పునరుద్ధరణ కోసం తాను ఇంకొక లెటర్‌ను ఎఫ్ఆర్ఓకి, వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్‌కి రాస్తానని తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఎన్‌రెడ్డి నగర్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికరెడ్డి అరవింద్ రెడ్డి, బీఎన్‌రెడ్డినగర్ కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, సెక్రెటరీ ధనరాజ్, ఎస్.కె.డీ.నగర్ కాలనీ గౌరవ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, సెక్రెటరీ సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్‌తో జీవనోపాధి, ఆర్థికాభివృద్ధి

టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ-నాగోల్

ఉచిత కుట్టు మిషన్ల పంపిణీతో పేద మహిళలకు జీవనోపాధితో పాటు ఆర్థిక అభివృద్ధికి ఎంతో ఉపయోగపడుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్య నిర్వహణ అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త అన్నారు. నాగోల్ డివిజన్ పరిధిలోని పోచంపల్లి బలవంత్ రెడ్డి కన్వెన్షన్ హాల్లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఐదు మంది పేద మహిళలకు ఐవీఎఫ్ సహకారంతో ఉప్పల శ్రీనివాస గుప్తా ఆధ్వర్యంలో కేఫ్ కేఫ్ నీలోఫర్ బాబురావు చేతుల మీదుగా కుట్టు మిషన్లను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ అభినందనీయమన్నారు. కుట్టు మిషన్లతో పేద మహిళలకు జీవనోపాధి, వారి కుటుంబానికి ఆసరాగా నిలుస్తుందని అన్నారు. అనంతరం ఈ కుట్టు మిషన్లను ఉచితంగా అందజేసిన ఐవీఎఫ్ వైస్ ప్రెసిడెంట్ వికారాబాద్ సంతోష్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐవీఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, ఐవీఎఫ్ మహిళ అధ్యక్షురాలు మంజుల, మహిళలు రోజా, సుమ, గీత శ్వేతా, విద్య తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 17 కేసులు నమోదు



నవతెలంగాణ-చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ కర్మన్‌ఘాట్ చౌరస్తా, రత్న దీప్ వద్ద రాచకొండ డీసీపీ శ్రీనివాసులు, ట్రాఫిక్ ఏసీపీ ఆదేశం మేరకు ట్రాఫిక్ సీఐ కే.మల్లారెడ్డి ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ మాట్లాడుతూ ఈ తనిఖీల్లో సుమారు 17 కేసులను నమోదు చేసినట్టు మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మంది ద్విచక్ర వాదారులపై కేసులు నమోదు చేసినట్టు పేర్కొన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మల్లారెడ్డి హెచ్చరించారు. ఎన్ని అవగాహన కార్యక్రమాలను నిర్వహించినా వాహనదారుల్లో ఎలాంటి మార్పు రావడం లేదన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎల్బీనగర్ ట్రాఫిక్ ఏఎస్ఐలు, ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన ఉద్యమకారులు



నవతెలంగాణ-తుర్కయంజాల్

తిరుమల హిల్స్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని టీయూఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ ఉద్యమకారులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొంతం యాదిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఇంటి స్థలాలను వెంటనే ఇవ్వాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి లేఖ రాసినట్టు తెలిపారు. ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేలా కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి ఎంతోమంది నాయకులు వెన్నుదన్నుగా నిలిచి, తమ ఆస్తులను సైతం పోగొట్టుకున్నారన్నారని అన్నారు. అలాంటి వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. ఉద్యమకారులకు ఇండ్ల స్థలాలు ఇప్పించే బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు డబ్బికార్ శ్రీనివాస్, బోసుపల్లి వీరేశ్‌కుమార్, నారాయణరెడ్డి, నక్క జంగయ్యగౌడ్, దుగ్గాని శ్యామల, మహేందర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

'చలివేంద్రాలు ఏర్పాటు చేయండి'



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని చౌరస్తాలలో చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ కమిషనర్ సరస్వతికి బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ 1,2 అధ్యక్షులు రాళ్ళగుడం రామకృష్ణా రెడ్డి, రామిడి వీరకర్ణా రెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని పలు చోట్ల చలి వేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు, ప్రయాణీకులకు తాగునీటి అవసరం ఎంతో ఉందన్నారు. ముఖ్యంగా ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రధాన చౌరస్తాల్లో తాగునీటి సౌకర్యం అందుబాటులో లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్పొరేషన్‌లో అన్ని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. వినతి అందజేసిన వారిలో కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు చిత్రం శ్రీనివాస్, మహిళా మోర్చా నాయకురాలు నివేదిత, అగ్రిసెట్టి సైదులు, ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రతిష్టలో ఇంజనీర్ల కృషి అపారమైనది

ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వర్ రావు

నవతెలంగాణ-సిటీబ్యూరో

దేశ ప్రతిష్టలో ఇంజనీర్ల కృషి అపారమైనదని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జీ.రామేశ్వర్ రావు తెలిపారు. యునెస్కో మరియు ప్రపంచ ఇంజనీరింగ్ సంస్థల సమాఖ్య (వరల్డ్ ఫెడరేషన్ అఫ్ ఇంజనీరింగ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూఎఫ్ఈఓ) ప్రతి ఏటా మార్చ్ 4న ఇంజనీరింగ్ రోజుగా జరుపుకోవాలని ప్రతి ఇంజనీర్ గుర్తుంచుకోవాలన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ ఇంజనీరింగ్ డే థీమ్ 'ఇంజనీరింగ్ ద్వారా మన స్థిరమైన భవిష్యత్తును రూపుదిద్దుకోవడం' అంటే, ప్రతిదేశం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను చేరుకోవాలంటే ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమైనదని గుర్తుంచుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విద్యలో ఇప్పటికే ఎన్నో విభాగాలున్నాయని, ప్రజలకు అవసరమైన మెరుగైన భవిష్యత్తును ఆవిష్కరించడంలో ఇంజనీర్లు పోషించే కీలక పాత్రను గుర్తించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకోవడంలోని గొప్పతనాన్ని గుర్తించాలని రామేశ్వర రావు అన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో వివిధ డివిజన్స్‌కు చెందిన ఇంజనీర్లతో మంగళవారం జరిగిన సమావేశంలో పురాతన కాలంలో మనిషి చక్రం కనిపెట్టిన రోజునే ఇంజనీరింగ్ అనే ఒక నూతన ఆవిష్కరణ ఏర్పడిందన్నారు. గడిచిన వందల వేల సంవత్సరాల్లో ఈజిప్టు పిరమిడ్స్‌తో సహా వేలాది అద్భుతాలను ప్రపంచ వ్యాప్తంగా ఇంజనీర్లు సృష్టించారని, ఇంజనీరింగ్ మార్వెల్స్‌గా చెప్పుకునే అనేక సాక్ష్యాలు మనముందు ఉన్నాయన్నారు. సుస్థిర అభివృద్ధి సాధనలో కొత్త ఆవిష్కరణల కోసం నిత్యం కృషి చేస్తూనే, అనేక పరిష్కారాలకు కూడా దిక్సూచిగా వ్యవహరిస్తూ ప్రపంచ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లే ఇంజనీరింగ్ వ్యవస్థ భవిష్యత్తులో మరింత బలోపేతం చేయడానికి యువ ఇంజనీర్లు రావాల్సిన అవసరం ఉందన్నారు. మనిషికి అవసరమైన స్వచ్ఛమైన నీరు, సమర్థవంతమైన రవాణా, బలమైన మౌలిక వసతుల పరిష్కారాల అభివృద్ధిలో యువ ఇంజనీర్లు కృషి చేసి భారత దేశ ప్రతిష్టను ప్రపంచానికి చూపెట్టాలన్నారు. స్మార్ట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్‌పై జీ. నరేష్, క్లయిమేట్ ఛేంజ్‌పై అనిత అగర్వాల్, అడ్వాన్స్ టెక్నాలజీపై డాక్టర్ సాగర్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్ మేషన్ పై పీ. సాయి కిశోర్, స్మార్ట్ బిల్డింగ్స్ అండ్ రోడ్స్‌పై సీ.హెచ్ తిలక్, క్లీన్ ఎనర్జీపై ఎం. శ్రీకాంత్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీపై జ్యోతి, సౌమ్య, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ మెషిన్ లెర్నింగ్‌పై మోహన్, వాటర్ రిసోర్స్‌పై డాక్టర్ మోహన్ తదితరులు మాట్లాడారు. ఈ సమావేశంలో ఇంజనీర్లు కె.జె. అమరనాథ్, డి.శ్రీధర్ బాబు, డాక్టర్ కృష్ణ మోహన్ రావు, రాజశేఖర రెడ్డి, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.



'పాతబస్తీ అభివృద్ధికి రూ.10వేల కోట్లు కేటాయించాలి'



నవతెలంగాణ-చంపాపేట్

పాతబస్తీ అభివృద్ధికి రూ.పదివేల కోట్ల ప్యాకేజీని వచ్చే బడ్జెట్ సమావేశాల్లోనే కేటాయించాలని సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. మంగళవారం సీపీఐ(ఎం) పార్టీ హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్ మాట్లాడుతూ ఎంతో పురాతన చరిత్ర కలిగిన మహానగరం అని చెప్పుకోవడం తప్ప.. ఆ చరిత్రకు ఉన్న ఆనవాలు సైతం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా అభివృద్ధికి ఆమడ దూరంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, చౌమొహల్లా ప్యాలెస్, గోల్కొండ, సాలార్జంగ్ మ్యూజియం, కులీకుతుబ్ షాహి టూంబ్స్ వంటి చారిత్రక ప్రదేశాలు నామమాత్రంగా పర్యాటకులకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. వీటి అభివృద్ధి కోసం ప్రత్యేక ప్యాకేజీని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతాలన్నీ పాతబడ్డ ప్రాంతాలుగా, రోడ్డు- రవాణా అసౌకర్యంగా ఉండడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి పాతబస్తీ పట్ల వివక్ష కొనసాగుతుందన్నారు. అధికారంలోకి రావడం కోసం ఎన్నో హామీలు ఇచ్చి.. వాటిని అమలు చేయడానికి ప్రత్యేక శ్రద్ధ పెట్టడం లేదని దుయ్యబట్టారు. చిన్న చిన్న వృత్తులు, ఫుట్‌పాత్ వ్యాపారాలు, ఆటో డ్రైవర్లు, మెకానిక్‌లు, గృహ పరిశ్రమ వంటి అసంఘటిత కార్మికులున్నారని, వీరి ఆర్థిక పరిస్థితి మెరుగు పరిచేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో పని చేయాలన్నారు. పాతబస్తీలో ఇండ్లు లేని వారికి వెంటనే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని కోరారు. లేని పక్షంలో రాబోయే రోజుల్లో ఉద్యమాలు, పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. జీవిటల్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి. నాగేశ్వర్, ఎల్. కోటయ్య ఎం. మీనా, ఎం. శ్రావణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ సత్తార్, అబ్దుల్ లతీఫ్, కిషన్, కృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

సీఎస్, డీఎస్‌లకు ఓరియంటేషన్ కార్యక్రమం



ఈవోలు వెంకటేశ్వర్లు, విశ్వనాథ్ గుప్తా, ఆదిత్య వర్ధన్, సౌమ్యా నాయక్, సుజాత, వరప్రసాద్ రెడ్డి, డిప్యూటీ ఐవోఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

పదో తరగతి వార్షిక పరీక్షల విధుల్లో పాల్గొనే చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు, కస్టోడియన్స్‌తో పాటు ఇతర విధులు నిర్వహించే ఉద్యోగులకు పరీక్షల నిర్వహణపై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ చేపట్టింది. హైదరాబాద్ డీఈవో ఆర్.రోహిణి ఆదేశాల మేరకు జిల్లా పరీక్షల విభాగం ఆధ్వర్యంలో మంగళవారం సక్సెస్ స్కూల్ సైదాబాద్‌లో సైదాబాద్, హిమాయత్ నగర్, నాంపల్లి చార్మినార్, బండ్లగూడ, బహదూర్‌పుర మండలాలకు చెందిన సీఎస్, డీఎస్‌లతో పాటు ఇతర అధికారులకు ఓరియంటేషన్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా డీఆర్వో వెంకటాచారి, డీఈవో ఆర్.రోహిణి ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ టెన్త్ వార్షిక పరీక్షల నిర్వహణలో సీఎస్, డీఎస్, ఇతర అధికారుల పాత్ర ఎంతో కీలకమైనదని, పరీక్షలపై వారికి దిశానిర్దేశం చేశారు. పరీక్షల సమయంలో అధికారుల విధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్లు జూపల్లి నర్సింగ్‌రావు, జహంగీర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ



ప్యూర్ ఆర్థో, శ్రీ రక్షా హాస్పిటల్స్‌లో డీఎంఅండ్‌హెచ్‌ఓ తనిఖీలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

వాయుపురిలోని ప్యూర్ ఆర్థో, శ్రీ రక్షా హాస్పిటల్స్‌ను మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరీ పీసీపీఎన్‌డీటీ చట్టం అమలు పర్యవేక్షణలో భాగంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయా హాస్పిటల్స్‌లో స్కాన్ యంత్రాలను పరిశీలించారు. నమోదిత ధ్రువపత్రాలు, ఫార్మ్ ఎఫ్ నమోదు (ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ సమర్పణలు) సహా పీసీపీఎన్‌డీటీ చట్ట నిబంధనలకు అనుగుణంగా నిర్వహణ జరుగుతుందా..? లేదా..? అని పరిశీలించారు. అలాగే అవసరమైన రికార్డులు, ప్రదర్శన పట్టికలు, అనుమతి పత్రాలను పరిశీలించడంతో పాటు, సంబంధిత రేడియాలజిస్టు సంతకంతో ఫార్మ్ ఎఫ్ ఉండేలా నిర్ధారించారు. పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం అన్ని అవసరమైన పత్రాలను కనీసం రెండేళ్లు భద్రపరచడం తప్పనిసరి అని తెలిపారు. గర్భనిరోధ పద్ధతుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు చట్ట నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరీ స్పష్టం చేశారు.

COURT NOTICE
IN THE COURT OF THE CHAIRMAN: M.A.C.T (1st ADDITIONAL DIST.JUDGE) AT NALGONDA.
M.V. O.P. NO. 444 OF 2024.
BETWEEN:-
Mohammed Haseeb ...Petitioner
And
Lunavath Aravind & two others ...Respondents
To
1. Lunavath Aravind s/o Lunavath Ramsingh, Age about: 24 years, Occu: Driver of Car bearing No.TS-07-UK-8514, R/o. H.No.8-2-269/19/118, Indira Nagar, Road No.2, Hyderabad.
2. Pidishetti Mahesh s/o Pidishetti Rajaiah, Age: Major, Occu: Owner of Car bearing No. TS-07-UK-8514, R/o. Plot No.A/33, NTR Nagar, LB Nagar, SaroorNagar, Ranga Reddy, Hyderabad.
Take Notice that the above named petitioner has filed the above case against you claiming compensation under the M.V.Act., and the same is posted to 20-03-2025 for your appearance. Therefore, you are hereby directed to appear before the above Hon'ble court on 20-03-2025 at 10-30AM., either in person or through an Advocate duly instructed, failing which the matter will be decided against you as per law.
//BY ORDER OF THE COURT//
M.M. VASIQ & Md.Azmeer Khan, Advocates, NALGONDA
Cell: 9848589742
05-03-2025
Nalgonda.

IN THE COURT OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT : AT: SECUNDERABAD
O.S.NO.185 OF 2025
Between:
1.Machiraju Samrajya Lakshmi C/o Late M. Vijaya Bhanu Aged about 58 years occ: Central Government Employee,
2.Machiraju Sai Krishna Sri Karthikeya S/o. Late M.Vijaya Bhanu Aged about 22 years, Occ: Student, Both are R/o. H.No.12-5-186 G-1, Zoin Eden Apartments, Vijayapuri Colony, Behind Axis Bank, Tarnaka, Secunderabad. ...Plaintiffs
AND
1.The Tahsildar, Marredpally Mandal Office, Marredpally, Hyderabad.
2.All concerned. ...Defendants
To
All concerned (Defendant No.2)
Take notice that the plaintiffs filed the above suit for declaration as legal heirs of the deceased Machiraju Vijaya Bhanu S/o. Late K.Mohan Rao, who died on 26-01-2023. The above suit is posted to 24-03-2025. If any person having any objection in respect of the claim made by the plaintiffs may appear before the said Hon'ble Court at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.
// BY ORDER OF THE COURT //
RANGA PRASAD
Advocate,
H.No.7-13/1,Plot No.C-89 HUDA Colony, Saroornagar, Hyderabad – 35.
Cell : 9397059397
Counsel for the Plaintiffs

IN THE COURT OF THEE HON'BLE I ADDL, SENIOR CIVIL JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MALKAJGIRI
I.A.NO. 125 OF 2025
IN
O.S.NO. 217 OF 2023
Between:
Smt. Vanteru Padma ...Petitioner/Plaintiff
And
1.Donthiri Chandra Reddy (Died per L.Rs.)
2.Dontihiri Venkat Ra, Reddy ...Respondent/Defendant
3. Smt. Dontiri Lakshmi ...Proposed Respondent/ ...Proposed Defendant
NOTICE TO RESPONDENTS/ PROPOSED DEFENDANT No.3
To,
1 Smt. Donthiri Lakshmi, W/o. Late Chandra Reddy age 75 years. Occ: House wife. R/o. H.No.5-63/3/1/1 Road No.2 Panchavati Colony, Medipally Village & Mandal Medchal-Malkajgiri District
.......Respondents /Proposed Defendant
Please take notice that the above named Petitioner/Plaintiff filed the above I.A.No. 125 of 2025 against you and same is stands posted to 06-03-2025 for your appearance. You are hereby requested to appear in person or by pleader before this Hon'ble Court on **06-03-2025** at 10: 30 A.M. . Otherwise, the matter will be called and decided ex-parte in your absence.
//BY ORDER OF THE HON'BLE COURT//
JUKANTI RAVINDER, Ch Ilaiah , Advocates
House No.7-84/6/1 Shanker Nagar Peerzadiguda, Medchal-Malakjgiri Dist

IN THE COURT OF THE HON'BLE IX ADDL.CHIEF JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.NO.81 OF 2024
Between:
Sri Nand V.Kumar, ...Plaintiff
And
Smt.Vipula Shah and another ...Defendants
To,
M/s.Gharonda Builders & Developers, Rep.by is Managing Partner Sri Sunil J.Sachdev, 4-4-932/2 & 3, Kandaswamy Land, Sultan Bazar, Hyderabad, Telangana-500095
Please take notice that out client Sri Nand V.Kumar has instituted a suit for recovery of possession and mandatory injunction against you and another, hence, you are hereby summoned to appear in this court either in person or through counsel on 26.03.2025 at 10.30 a.m. to give your reply, otherwise the matter will be heard in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-
E.POORNACHANDER RAO
N.CHANDRA SEKHAR
SOMA VENKATESWARLU
Advocates
ENS LAW ASSOCIATES
Flat No.104, Golden Green Apartments, Govt. Officers Colony, Erramanzil Punjagutta, Hyderabad-82
9963111101, 9705333770

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT AT IBRAHIMPATNAM
IA NO: 480 OF 2024
IN
IA NO: 280 OF 2022
IN
O.S.NO: 282 OF 2022
Between; -
Putli Begum & Others ...Pets/Plaintiffs
AND
Syed Yousuf & Others ... Respts/Defendants
NOTICE
TO,
1.Syed Arif, S/o. Late Syed Omer, Aged about: 42 years, Occ: Engineer, R/o. 17-1-182/75/2, Bhanu Nagar, Saidabad, Hyderabad. Pin-500059.
2. Syed Farooq, S/o. Late Syed Omer, Aged about: 44 years, Occ: Business, R/o. 17-1-182/75/2, Bhanu Nagar, Saidabad, Hyderabad -Pin-500059
...Proposed Respt No: 24 & 25/Proposed Defendant No:24 & 25
Whereas the above named Petitioners/Plaintiffs filed the suit for Partition and Separate Possession against the defendants along with the proposed respondent no's: 24 & 25/ Proposed defendants No:24 & 25 before the Hon'ble Prl Senior Civil Judge, Ranga Reddy District at Ibrahimpatnam.
Please take notice that the above IA.NO: 480/2024 in IA NO: 280/2022 in OS NO:282/2022 is posted to 19/03/2025 for your appearance and in case of your failure to appear in person or through an Advocate on the said date at 10.30 AM before the Hon'ble Prl Senior Civil Judge, Ranga Reddy District at Ibrahim patnam, otherwise the matter shall be decided based on material available on record.
//BY ORDER OF THE COURT//
Sd/-
N. SANTHOSH KUMAR
V. RAGHUNANDAN GOUD
Advocates
Office at: Flat No: 301, 3rd floor,Viswa Priya Nivas Apts, Dilsukh Nagar, Hyderabad. Cell: 9848933543.

IN THE COURT OF THE MACT CUM-I ADDL CHIEF JUDGE: CITY CIVIL COURTS, AT: SECUNDERABAR.
O.P.NO.468 OF 2024
Between:
Modala Sitaramulu & Another
Vs
Boddu Ganesh & Others
NOTICE
R2.M/s Sri Veeranjaneya Transport, Rep by: Mallela Rajani, Rio H.No. 4-90-1/2 Gudibanda Road, Kodad, Suryapet, Telangana 508206
WHEREAS the Petitioner has filed the above case against you for compensation under M.V Act and Rules and the same is posted for your appearance on 05.03.2025. Hence, you are requested to appear before the said Hon'ble Court, at 10.30 AM either in your person or through your Advocate on the said date, otherwise, the matter will be decided in your absence.
// BY ORDER //
M/s.P.Srinivas, M.Dhanalakshmi, N.Raju Naik, K.Sneha, Advocates.
H.NO.6-18/1, "SHREE" NIVAS, Sreeram Nagar Colony, Anupuram, Kapra, ECIL, Hyderabad-500 062
Mobile: 9246365011.
COUNSEL FOR THE PETITIONERS

IN THE COURT OF THE HON'BLE III METROPOLITAN MAGISTRATE, INTEGRATED FAMILY COURT COMPLEX AT: KALAPATRU
D.V.C. No. 83 of 2024
Between:
Sana Naaz Tabassum ...Complainant
AND
Mohd Mubashir Hussain & 7 others ...Respondents
Notice To Respondents No. 4 to 8
R-4. Arshiya Fatima W/o. Mohd Abdul Ateeq, Aged about: 34 years Occ: Home maker, Presently residing at H.No. 17-1-182/B/65, Near Abu bakar Masjid, Santosh Nagar, Hyderabad, T.S.
R-5. Rafia Fatima, W/o. Syed Wajahat Ali, Aged about: 33 years Occ: Home maker, Presently residing at H.No. 17-1-182/B/65, Near Abu bakar Masjid, Santosh Nagar, Hyderabad, T.S.
R-6. Mohd Mudassir Hussain, S/o. Mohd Khursheed Hussain, Aged about: 38 years Occ: Govt. Employee, Presently residing at H.No. 17-1-182/B/65, Near Abu bakar Masjid, Santosh Nagar, Hyderabad, T.S.
R-7. Rabia Khanam, W/o. Mohd Mudassir Hussain, Aged about: 36 years Occ: Home maker, Presently residing at H.No. 17-1-182/B/65, Near Abu bakar Masjid, Santosh Nagar, Hyderabad, T.S.
R-8. Sana Fatima, W/o. Mohd Adil Hussain, Aged about: 28 years Occ: Home maker, Presently residing at H.No. 17-1-182/B/65, Near Abu bakar Masjid, Santosh Nagar, Hyderabad, T.S.
Take notice that the above Complainant has filed a Complaint for Domestic Violence against you the Respondents and the said case is posted to **07/03/2025**, for your appearance either in person or through an advocate, duly instructed by you otherwise the matter will be decided in your absence.
(By order of Court)
MOHD KHURRAM RABBANI
ADVOCATE,
Office at 11-6-624, A.R. Avenue, Red Hills, Nampally Criminal Court Road, Hyderabad. 500001, T.S.
Mobile No. 9182398825

IN THE COURT OF THE HONBLE XXII JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.No. 713 OF 2025
Between:
Rama Swamy Srinivas & another ...Plaintiffs
AND
1. Tahasildar, MRO Office Ameerpet, Hyderabad
2. All Concerned. ...Defendants
To,
All Concerned
NOTICE
Please take the notice in the above case which is filed by the Plaintiffs against the Defendants & all concerned For Declaration of Legal Heirs to declare the Plaintiffs i.e., Plaintiff No.1 i.e., Rama Swamy Srinivas S/o Late Rama Swamy as Grandson of Late Dhana Bhagyamala and Plaintiff No.2 i.e., Rama D. Vijaya Laxmi W/o Late R. Dayanad as Granddaughter in law of Late Dhana Bhagyamala As legal heirs of Late Dhana Bhagyamala W/o Late Doraswami Mudaliar who are resident of H.No. 7-1-375, Ameerpet, Balkampet, Hyderabad-38. If anybody having any rights, title or interest for the declaration of the legal heirs of Late Dhana Bhagyamala W/o Late Doraswami Mudaliar to appear before the Hon'ble Court i.e., XXI Junior Civil Judge Court, C.C.C. at Hyderabad on 20-03-2025 at 10.30 A.M. along with documents, otherwise matter will be decided on the merits.
(BY ORDER OF THE COURT)
M.M.GOUD, D. NARSIMHA RAO, ADVOCATES,
7-1-977, SHANKER VEEDHI, SECUNDERABAD-03.
Cell No.9246171517

IN THE COURT OF THE III JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDERABAD
E.P.NO.1049 OF 2023
IN
ABR/CF.NO.451 OF 2012
Between:
M/s. SHRIRAM CHITS PVT LTD. (Himayathnagar) Branch ...DECREE HOLDER
AND
Mrs.T.Lakshmi & OTHERS DEBTORS ...JUDGMENT
TO,
2.Mr.M.Sailu, S/o M.Hanumays, Occ: Police Constable, ID No: 2206(CSB), O/o Bala Nagar Police Station, Hyderabad. Presently Working At: Occ: Police Constable, ID No: 2206, O/o Jeedimetla Police Station, Shapur Nagar, Hyderabad. ...JDR. NO.3
Please take notice that the above E.P. is filed for you for recovery of Rs. 5,74,662 /- (Rupees Five Lakhs Seventy Four Thousand Six Hundred Sixty Two Only) and the same posted to 26-03-2025 for your appearance in the Court at 10.30 A.M. if you fail to attend the court on that day the matter will be heard and decided exparte.
(BY ORDER OF THE COURT)
Sri. M.Chandra Shekar
Sri.M.ShivaShekar, Advocates
H.No:11-3-664/191, Parsigutta, Secundrabad-500061.
Cell No. 9030676122

IN THE COURT OF THE HON'BLE II ADDL JUNIOR CIVIL JUDGE: AT: RAJENDRANAGAR
O.S.No.59 OF 2025
BETWEEN:
SMT APARNA SAMALA and Another ...Plaintiffs
1.SMT APARNA SAMALA W/o of late Kothapalli Phani Krishna
2.Kothapalli Pranay S/o late Kothapalli Phani Krishna Both are residing at same address Resident of Myhome Avatar, Block 6, Flat no.1606 Narsingi, vtc Narsingi, K.V. Ranga Reddy, State of Telangana
AND
THE TAHSILDAR AND ANOTHER ...Defendants
To,
ALL CONCERNED ...DEFENDANT NO.2
Please take notice that the Plaintiffs herein has filed the above suit to declare them (Plaintiffs) as the legal heirs of deceased Kothapalli Phani Krishna, who died on 26-06-2019. The above said suit is posted to 28/3/2025 at 10:30 A.M, for your (Defendant No.2) appearance, either in person or through, your learned counsel, failing which the above matter will be decided in your absence as per law.
(BY ORDER OF THE COURT)
V. SRAVANALAXMI
VISHNU CHANDANA
ADVOCATES
PLOT NO. 4, Dream Homes Colony, Gandhamguda Hydershahkote, Hyderabad, Telangana -500091.
Cell No.9989978005

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT AT IBRAHIMPATNAM
IA NO: 481 OF 2024
IN
IA NO: 280 OF 2022
IN
O.S.NO: 282 OF 2022
Between; -
Putli Begum & Others ...Pets/Plaintiffs
AND
Syed Yousuf & Others ...Respts/Defendants
NOTICE
TO,
1.Syed Arif, S/o. Late Syed Omer, Aged about: 42 years, Occ: Engineer, R/o. 17-1-182/75/2, Bhanu Nagar, Saidabad, Hyderabad. Pin-500059.
2. Syed Farooq, S/o. Late Syed Omer, Aged about: 44 years, Occ: Business, R/o. 17-1-182/75/2, Bhanu Nagar, Saidabad, Hyderabad-Pin-500059
...Proposed Respt No: 24 & 25/Proposed Defendant No:24 & 25
Whereas the above named Petitioners/Plaintiffs filed the suit for Partition and Separate Possession against the defendants along with the proposed respondent no's: 24 & 25/ Proposed defendants No:24 & 25 before the Hon'ble Prl Senior Civil Judge, Ranga Reddy District at Ibrahim patnam.
Please take notice that the above IA.NO: 481/2024 in IA NO: 280/2022 in OS NO:282/2022 is posted to 19/03/2025 for your appearance and in case of your failure to appear in person or through an Advocate on the said date at 10.30 AM before the Hon'ble Prl Senior Civil Judge, Ranga Reddy District at Ibrahim patnam, otherwise the matter shall be decided based on material available on record.
//BY ORDER OF THE COURT//
Sd/-
N. SANTHOSH KUMAR
V. RAGHUNANDAN GOUD
Advocates
Office at: Flat No: 301, 3rd floor, Viswa Priya Nivas Apts, Dilsukh Nagar, Hyderabad. Cell: 9848933543.

LOST OF DOCUMNTE
I, MEENA DEVI, W/O, VIKRAM SINGH, aged about 50 years, Occupation: Employer, R/O PLOT Bearing NO.60, H.NO.4-238/4/2, VIVEKANAND ANAGAR, CHINTAL, QUTHIBULLAPUR, HYDERABAD, MEDCHAL MALKAJGIR TELANGANA, **I, LOST Original SALE DEED DOCUMENT vide document: 9588/2016,** went missing while travelling from SHAPUR TO CHINTAL by bus with my original SALE DEEDS was lost.

గౌరవ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, హుజురాబాద్,
IA No. 1372 0f 2022
IN
IA No. 512 of 2018
IN
OS NO. 147 of 2016
Between
చందా చంద్రశేఖర్ మరియు ఇతరులు. ...పిటిషనర్స్
మరియు
చందా సత్యనారాయణ ...రెస్పాండెంట్స్
To
1) చందా కమల W/o. సత్యనారాయణ, R/o. H.No. 16-11-741/D/2, G-2, శ్రీ సత్యసాయి అపార్ట్‌మెంట్స్, విజయ దయాగ్నోస్టిక్స్ పక్కన, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 036.
2) చందా విజయ్ కుమార్ S/o. సత్యనారాయణ, వయసు 38 సంIIలు, R/o. H.No. 16-11-741/D/2. G-2 శ్రీ సత్యసాయి అపార్ట్‌మెంట్స్, విజయ దయాగ్నోస్టిక్స్ పక్కన, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500 036.
3) కొడిత్యాల అనిత W/o. సత్యనారాయణ, వయసు 47 సంIIలు, R/o. సాయి భార్గవి బిల్డ్ ప్యాలెస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రక్కన, పెట్రోల్ పంపు ఎదురుగా, గ్రామము మరియు మండలం మానకొండూర్, జిల్లా కరీంనగర్.
4) గుండా వాణి W/o. రవిచందర్ R/oసక్సెస్ సూపర్ మార్కెట్, పెద్ద మోరి దగ్గర, నయీంనగర్, హనుమకొండ (గ్రా, మండలము, జిల్లా.
పై దరఖాస్తు IA NO. 20 లో మీరు ప్రతివాదులుగా ఉన్నారు. కోర్టు నుండి మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను తీసుకొనలేదు. కావున కోర్టు వారి అనుమతితో ఈ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా పై దరఖాస్తు విచారణ తేది: **27-03-2025** నకు వాయిదా పడినది. కావున మీరు పైన తెలిపిన రోజున ఉదయము గం**10-30**ని॥లకు కోర్టు వారి ముందు స్వయంగా కాని లేదా మీ వకీలు ద్వారా హాజరయి, మీ యొక్క జవాబు గాని లేదా అభ్యంతరములు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షములో పై దరఖాస్తు విచారణ చేయబడును.
// కోర్టు వారి అనుమతితో //
తేది: 03-03-2025
సం/-
కేసరి శేషయ్య, B.Com., LL.M.
అడ్వకేటు, హుజూరాబాద్
#5-22/1, Shivajinagar HUZURABAD-505 468
Cell: 9391720006

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT AT IBRAHIMPATNAM
IA NO: 479 OF 2024
IN
IA NO: 280 OF 2022
IN
O.S.NO: 282 OF 2022
Between; -
Putli Begum & Others ...Pets/Plaintiffs
AND
Syed Yousuf & Others ... Respts/Defendants
NOTICE
TO,
1.Syed Arif, S/o. Late Syed Omer, Aged about: 42 years, Occ: Engineer, R/o. 17-1-182/75/2, Bhanu Nagar, Saidabad, Hyderabad. Pin-500059.
2. Syed Farooq, S/o. Late Syed Omer, Aged about: 44 years, Occ: Business, R/o. 17-1-182/75/2, Bhanu Nagar, Saidabad, Hyderabad - Pin-500059
...Proposed Respt No: 24 & 25/Proposed Defendant No:24 & 25
Whereas the above named Petitioners/Plaintiffs filed the suit for Partition and Separate Possession against the defendants along with the proposed respondent no's: 24 & 25/ Proposed defendants No:24 & 25 before the Hon'ble Prl Senior Civil Judge, Ranga Reddy District at Ibrahim patnam.
Please take notice that the above IA.NO: 479/2024 in IA NO: 280/2022 in OS NO:282/2022 is posted to 19/03/2025 for your appearance and in case of your failure to appear in person or through an Advocate on the said date at 10.30 AM before the Hon'ble Prl Senior Civil Judge, Ranga Reddy District at Ibrahim patnam, otherwise the matter shall be decided based on material available on record.
//BY ORDER OF THE COURT//
Sd/-
N. SANTHOSH KUMAR
V. RAGHUNANDAN GOUD
Advocates
Office at: Flat No: 301, 3rd floor, Viswa Priya Nivas Apts, Dilsukh Nagar, Hyderabad. Cell: 9848933543.

IN THE COURT OF XXIV ADDITONAL CHIEF JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD
AS.No.51 OF 2024
BETWEEN:
Sona Bhagyalaxmi ...Appellant/Plaintiff
AND
Kantilal Jain & others ...Respondents/Defendants
To
G.Bhavani, W/o. Sanjanail, aged about 58 years, Occ: House Wife, R/o. Flat No. 207, ARK Homes, Orchid Block Bolaram, Secunderabad-500010. ...Respondent No.2
Whereas the above named Appellant, has filed appeal against you Whereas the Hon'ble Court has ordered Substitute service of notice in the Appeal through paper publication. Therefore please take notice that, the above Appeal is posted for you appearance to 11.03.2025, and you are directed to appear before the said court on 11.03.2025 at 10.30 A.M., either personally or through an Advocate, failing which the Appeal will be decided according to law.
(By order of the Court)
B.DHANANJAYA
Advocate

IN THE COURT OF THE HON'BLE II ADDITIONAL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT :: KUSHAIGUDA
I.A No.1035 OF 2024
IN
O.S.No.579 of 2024
Between:
SRI S.DEVENDER REDDY & 2 Ors. ...Petitioners/Plaintiffs
AND
M/s.CUBIC LIFE SPACES LLP & 5 Ors. ...Respondents/Defendants
To
Sri.GANGADHARAM SHANKAR SAI SANDEEP S/O.Sri.D. G.SHANKAR RAO, Aged about 35 Years, Occupation: Private employee, R/o. Plot No.39, 3th Floor, Sai Leela Nilayam, DLR Enclave, Sainikpuri, Hyd-500094. ...Respondent no. 3
Sir,
Please take notice that the above plaintiffs filed SUIT FOR DECLARATION OF TITLE, RECOVERY OF POSSESSION AND INJUNCTION against you along with an Interim application When it came up for consideration the Hon'ble Court was pleased to direct the Petitioner/Plaintiff to issue service of notice through Paper Publication to you and posted the matter for appearance on 19-03-2025 at 10.30 A.M. before the above Court either in person or through your Counsel. If none of the parties appear on the above date on the above court the matter will be heard as per law.
(By order of the Court)
D. MADHAVA RAO
G. VINAYA BHUSHAN
T. CHAITHANYA
ASHISH MALATHKER
Advocates,
M/s DMR LAW CHAMBERS
#41, ISHAQ COLONY, WELLINGTON ROAD, SECUNDERABAD
500015, +91 9705494531

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE R.R.DISTRICT AT IBRAHIMPATNAM
IA NO: 478 OF 2024
IN
IA NO: 280 OF 2022
IN
O.S.NO: 282 OF 2022
Between; -
Putli Begum & Others ...Pets/Plaintiffs
AND
Syed Yousuf & Others ...Respts/Defendants
NOTICE
TO,
1.Syed Arif, S/o. Late Syed Omer, Aged about: 42 years, Occ: Engineer, R/o.17-1-182/75/2, Bhanu Nagar, Saidabad, Hyderabad. Pin-500059.
2. Syed Farooq, S/o. Late Syed Omer, Aged about: 44 years, Occ: Business, R/o. 17-1-182/75/2, Bhanu Nagar, Saidabad, Hyderabad- Pin - 500059
...Proposed Respt No: 24 & 25/Proposed Defendant No:24 & 25
Whereas the above named Petitioners/ Plaintiffs filed the suit for Partition and Separate Possession against the defendants along with the proposed respondent no's: 24 & 25/ Proposed defendants No:24 & 25 before the Hon'ble Prl Senior Civil Judge, Ranga Reddy District at Ibrahimpatnam.
Please take notice that the above IA.NO: 478/2024 in IA NO: 280/2022 in OS NO:282/2022 is posted to 19/03/2025 for your appearance and in case of your failure to appear in person or through an Advocate on the said date at 10.30 AM before the Hon'ble Prl Senior Civil Judge, Ranga Reddy District at Ibrahim patnam, otherwise the matter shall be decided based on material available on record.
//BY ORDER OF THE COURT//
Sd/-
N. SANTHOSH KUMAR
V. RAGHUNANDAN GOUD
Advocates
Office at: Flat No: 301, 3rd floor, Viswa Priya Nivas Apts, Dilsukh Nagar, Hyderabad. Cell: 9848933543.

IN THE COURT OF THE HON'BLE IX ADDL.CHIEF JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD
O.S.NO.80 OF 2024
Between:
Smt.Anuradha Subba Raman, ...Plaintiff
And
Sri Rohit Himatlal Shinghala and others ...Defendants
To,
M/s.Gharonda Builders & Developers, Rep.by is Managing Partner Sri Sunil J.Sachdev, 4-4-932/2 & 3, Kandaswamy Land, Sultan Bazar, Hyderabad, Telangana-500095
Please take notice that out client Smt. Anuradha Subba Raman, has instituted a suit for recovery of possession and mandatory injunction against you and others, hence, you are hereby summoned to appear in this court either in person or through counsel on 26.03.2025 at 10.30 a.m. to give your reply, otherwise the matter will be heard in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-
E.POORNACHANDER RAO
N.CHANDRA SEKHAR
SOMA VENKATESWARLU
Advocates
ENS LAW ASSOCIATES
Flat No.104, Golden Green Apartments, Govt. Officers Colony, Erramanzil Punjagutta, Hyderabad-82
9963111101, 9705333770

IN THE COURT OF THE HON'BLE IX ADDL.CHIEF JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD
I.A NO. 340 OF 2024
IN
O.S. NO.81 OF 2024
Between:
Sri Nand V.Kumar, ...Petitioner/Plaintiff
And
Smt.Vipula Shah and another ....Respondents/Defendants
To,
M/s.Gharonda Builders & Developers, Rep.by is Managing Partner Sri Sunil J.Sachdev, 4-4-932/2 & 3, Kandaswamy Land, Sultan Bazar, Hyderabad, Telangana-500095
Please take notice that out client Sri Nand V.Kumar has filed the above Interlocutory Application under Order XXXIX, Rule 1 & 2 of CPC, R/w. Section 151 of CPC for ad-Interim Injunction against you and another, hence, you are hereby summoned to appear in this court either in person or through counsel on 26.03.2025 at 10.30 a.m. to give your reply, otherwise the matter will be heard in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-
E.POORNACHANDER RAO
N.CHANDRA SEKHAR
SOMA VENKATESWARLU
Advocates
ENS LAW ASSOCIATES
Flat No.104, Golden Green Apartments, Govt. Officers Colony, Erramanzil Punjagutta, Hyderabad-82
9963111101, 9705333770

Form No.28
Notice of the day fixed for settling a Sale Proclamation (Order XXI Rule 66 of CPC)
IN THE COURT OF ADDITIONAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI AT: MEDCHAL
EP No.15 of 2017
IN
O.S.No.55 of 2015
Between:
B.Venkatesh Goud ...Decree Holder
AND
1.K.Sheshank
2.Smt. K.Laxmi ...Judgment Debtors
To
1.K.Sheshank S/o K.Jagadishwar, aged about 33 yrs, Occ: Business, 2.Smt.K.Laxmi W/o K.Jagaishwar, aged about 58yrs, Occ: Business, Both R/o 1 & 2 H.No.41-78/1, Sanjapuri, Jagathgirigutta, Quthubullapur Mandal, Medchal-Malkajgiri Dist. ...Judgment Debtors
Whereas in the above-named Suit B.Venkatesh Goud S/o B.Ram dass the Decree Holder has applied for the sale of under mentioned immoveable property
SCHEDULE OF PROPERTY
All that the residential house bearing H.No.41-302/1, admeasuring 100 sq.yards or equivalent to 83.67 sq. meters with plinth area of 400 Sft of RCC(200 SFT commercial plus 200 SFT residential) in survey no.348/1 in Block no. 41, situated at Sanjaypuri, Jagathgirigutta, Quthubullapur Mandal (M&V) under GHMC Limits, Medchal-Malkajgiri Dist. Telangana and bounded by: North : House no. 41-302/NR of Krishna, East: 60 Feet wide road, South : Open place of Srinivasarao, West: H.No. 41-302 of Krishna
You are hereby informed that on the 18 th day of March 2025 has been fixed for settling the terms of the proclamation of sale.
Given under Order of the Court on the 1 st day of March 2023
//By Order of the Court//
M/s. M.V. Swamy & Associates ADVOCATES
SRT 733, Sanathnagar.
Mobile: 9346507505

PUBLIC NOTICE
The General public is hereby informed that my client **RAMAVATH MOHAN SINGH S/o.RAMAVATH SOMLA NAYAK,** aged about 33Yrs., Occ: Farmer R/o.H.No.3-15, Turkapally Thanda, Nizamsagar Mandal, Mohammad Nagar, Tunkepalle, Nizamabad Dist. Telangana state. had lost his below mentioned Sale Deed Document bearing No. 1599/2020, Regd at SRO, Kukatpally of House No. 5-25/1 on part of Plot No. 1 in Sy. No. 10, 11 & 12 admeasuring 200 Sq. Yds or 167.20 Sq.Mtrs situated at Rajarajeshwari Nagar, Old Bowenpally Village, Kukatpally Municipality, Balanagar Mandal, Medchal-Malkajgiri Dist. Telangana.
The General public is hereby cautioned not to deal with said lost document in any manner, and any transaction in respect of said lost document is void and shall not bind on our client and the finder, if any may handover the said document to the undersigned.
J.ASHOK KUMAR, ADVOCATES
Gandimaisamma X-Roads, Dundigal Municipality, Cell: 988-512-0647.

IN THE COURT OF THE HON'BLE IX ADDL.CHIEF JUDGE, CITY CIVIL COURT: AT: HYDERABAD
I.A N.O.341 OF 2024
IN
O.S.NO.80 OF 2024
Between:
Smt.Anuradha Subba Raman, ...Petitioner/Plaintiff
And
Sri Rohit Himatlal Shinghala and others .....Respondents/Defendants
To,
M/s.Gharonda Builders & Developers, Rep.by is Managing Partner Sri Sunil J.Sachdev, 4-4-932/2 & 3, Kandaswamy Land, Sultan Bazar, Hyderabad, Telangana-500095
Please take notice that out client Smt. Anuradha Subba Raman, has filed the above Interlocutory Application under Order XXXIX, Rule 1 & 2 of CPC, R/w. Section 151 of CPC for ad-Interim Injunction against you and others, hence, you are hereby summoned to appear in this court either in person or through counsel on 26.03.2025 at 10.30 a.m. to give your reply, otherwise the matter will be heard in your absence.
(BY ORDER OF THE COURT)
Sd/-
E.POORNACHANDER RAO
N.CHANDRA SEKHAR
SOMA VENKATESWARLU
Advocates
ENS LAW ASSOCIATES
Flat No.104, Golden Green Apartments, Govt. Officers Colony, Erramanzil Punjagutta, Hyderabad-82
9963111101, 9705333770

BEFORE THE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
MVOP NO.748 OF 2019
BETWEEN:
Sri P.Srinivasulu S/o.Kistanna, aged 48 years, Occ: Military (HAV), R/o.H.No.1-20-446, Road No.21, West Venkatapuram, Alwal, Secunderabad, Presently residing at H.No.2-21647-82-A-6 Bag Amberpet, Hyderabad-13 ...PETITIONER
AND
1.Sri Guvalla Venkatesh, S/o. Narsimha, aged 38 years, Occ: Driver of Xylo XUL500 Car B.No. TS-08-FK-0774, R/o. 1-66/A, Engalguda, Ibrahimpatnam, Palkumpalle,Ranga Reddy District. And also at:Sri Guvalla Venkatesh, S/o. Narsimha, aged 38 years, Occ: Driver of Xylo XUL500 Car B.No. TS-08-FK-0774, R/o. Maruthinagar, Khairathabad, Railway Station Back Side, Khairathabad, Hyderabad.
2.Sri Thota Srinivas, S/o. Prasada Rao, aged 45 years, Occ: Owner of Xylo XUL500 Car B.No. TS-08-FK-0774, R/o. Flat No. 101, 1 st Floor, Emirold Lake, Hasmatpet, near Saint Pauls School, Boinapally, Secunderabad-500011.
3.Bajaj Allianz General Insurance Company Limited, Rept, by its Manager registered Office at GE Plaza, Airport Road, Yerwada, Pune, 411006, Maharastra State and also having its Branch Office at 4 th Floor, North East Plaza, Opp Khairatabad RTA Office, Yerramanzil X Roads,Hyd-500082. ...RESPONDENTS
NOTICE
The Petitioner had filed the above M.V.O.P. NO. 748 of 2019 Claim Petition filed for Compensation under section 166 of The M.V.Act 1988,seeking to call for the records relating to the Proceedings in M.V.O.P 748 of 2019 on the file of the Before the Motor Accident Claims Tribunal Chief Judge, City Civil Courts at Hyderabad, and pass an award for compensation against them. The Hon'ble Tribunal was pleased to order for publication of this notice for your appearance and posted the matter to 06.03.2025 in the above M.V.O.P Petition. Therefore you may appear before the Hon'ble Tribunal either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law. Hence, this notice
(BY ORDER OF THE TRIBUNAL COURT, CCC.,HYD)
Sd/-
Ch.Venkat Raman(9537) Advocate,HighCourt
1st Floor, Azam Complex H.No.2-2-647/182/A/32, Shivam Road, Bagamberpet, Hyderabad.Mobile: 98480 21938.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

సంఘసేవకుడు వరప్రసాద్ సంస్మరణ సభ



నవతెలంగాణ-సిటీబ్యూరో

క్రీ.శే డాక్టర్ ఈశ్వరాచారి, సుశీల దంపతుల ఏకైక పుత్రుడు ప్రముఖ సంఘసేవకుడు, విద్యావేత్త దేసోజు వెంకట వరప్రసాద (51)సమాజానికి అందించిన సేవలు చిరస్మరణీయమని బీఎస్ఎఫ్ విశ్రాంత ఉద్యోగి కోల్లూజు గోవిందాచారి అన్నారు. కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో దిల్‌సుఖ్‌నగర్‌లోని ప్రగతినగర్ కమ్యూనిటీ హాల్‌లో వెంకట వరప్రసాద్ సంస్మరణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా బావలు గోవిందాచారి, ఎ.శ్రీనివాస్, అక్కలు అరుణా శ్రీ, ఉమశ్రీ, కరుణాశ్రీ, జయశ్రీ, పద్మశ్రీతో పాటు కుల బంధువులు పి.దేవేంద్రాచారి, పోతులూరుచారి, మల్లయ్యచారి, గోవిందమ్మ, యాదమ్మ, చింతోజు శ్రవణ్ కుమార్, కిరణ్‌కుమార్, సందీప్, రమేశ్, సురేశ్, మణెమ్మ, రుక్మిణి, రోజా, రోజారాణి, కె.సునీల్, స్నేహితులు, అభిమానులు పాల్గొని వెంకట వరప్రసాద్ చిత్రపటానికి నివాళులర్పించారు. సహాయ, సహకారాలు అందించడంలో ఎన్ని ఆటుపోట్లు ఎదురైన ముందుకు వెళ్లుతూ పలువురి చేత ప్రశాంశలు అందుకున్న వ్యక్తి వెంకట వరప్రసాద్ అని వ్యక్తులు కొనియాడారు.

అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించాలి



- డీఆర్వో వెంకటాచారి
- మంజూరైన రుణాలపై సమీక్ష

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల లబ్దిదారులకు రుణాల మంజూరులో జాప్యం లేకుండా అర్హత మేరకు రుణాల అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఈ. వెంకటాచారి సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో డీఐసీ ఆధ్వర్యంలో రుణాల మంజూరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ జిల్లాలోని లబ్దిదారులకు సర్వీస్ సెక్టార్ లలో ఎక్కువగా రుణాలు అందించామన్నారు. షెడ్యూల్ కులాలకు చెందిన 14 మంది లబ్ధిదారులకు టీఎస్ఐ పాస్ మేరకు వివిధ సెక్టార్లలో రుణాలను అందించామనీ, షెడ్యూల్ తెగలకు చెందిన 15 మంది లబ్ధిదారులకు సర్వీస్ సెక్టార్లలో రుణాలను అందించామన్నారు. లబ్ధిదారులు రుణాలకు సంబంధించిన యూటిలైజేషన్ సర్టిఫికెట్స్‌లను సంబంధిత బ్యాంకులలో అందచేయాలనీ ఆయన సూచించారు. రుణాల మంజూరు, యూనిట్ల గ్రౌండింగ్, సబ్సిడీ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో జీఎం డీఐసీ పవన్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమాధికారి కోటాజీ, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ రమేష్, ఎల్డీఎం సుబ్రహ్మణ్యం, డీసీటీవో పుష్పలత, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గోషామహల్‌లో భూ కబ్జా, అవినీతిపై చర్యలు తీసుకోవాలి

- బీఆర్ఎస్ గోషామహల్ సీనియర్ నాయకులు జి.యాదగిరి

నవతెలంగాణ-ధూల్‌పేట్



గోషామహల్ లో అక్రమంగా భూ కబ్జా దారుల పై, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలనీ గోషామహల్ బీఆర్ఎస్ సీనియర్ ఉద్యమ నాయకులు, నియోజక వర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు జి.యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గం పరిధిలోని మోజామ్ జాహి మార్కెట్ కరాచీ బేకరీ పక్క సందులో దళి త పేద ప్రజలు నివాసముండే ప్రభుత్వ స్థలంలో సూర్య మహల్ బస్తీ ఉందన్నారు. పేద ప్రజలు నివాసముండే ఈ స్థలాన్ని కైలాష్ జెన్ అనే భూ బకాసురుడు కొందరికి డబ్బు తో ఎరవేసి కబ్జాకు పాల్పడ్డాడన్నారు. అక్కడ నివాసం ఉన్న గూడు కోల్పోయారన్నారు. పేదలను ఆసరాగా చేసుకుని డబ్బు ముట్టజెప్పి కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని కబ్జా చేసుకున్నారన్నారు.


గత బీఆర్ఎస్ ప్రభుత్వం లో నాంపల్లి ఆర్డీవోకు ఈ భూమి పై బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేయగా ఎమ్మార్వో స్పందించి ఆ స్థలాన్ని సీజ్ చేశారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే భూ బకాసురులు నియోజకవర్గం లో ఉన్నటు వంటి ప్రభుత్వం భూములపై కన్నే సి సంబంధిత ప్రభుత్వ అధికారులతో చేతులు కలిపి భూములను అక్రమంగా స్వాధీనం చేసుకుంటున్నారన్నారు.

ఇప్పటికైనా ఉన్నతాది . కారులు వెంటనే స్పందించి భూకబ్జాదార్లపై, అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ భూమిని కాపాడాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ను కోరారు.

నా సినీ జీవితానికి పునాది వేసింది వంశీ

- ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్

నవతెలంగాణ-కల్చరల్



డబ్బింగ్ కళాకారునిగా జీవనం చేస్తున్న నన్ను ఉషా కిరణ్ నిర్మాత రామోజీ రావును ఒప్పించి ప్రేమించు పెళ్ళాడు సినిమాలో కథా నాయకుడు పాత్ర చేయించిన దర్శకుడు వంశీ నా సినీ నట జీవితానికి పునాది వేశారని ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఆయన దర్శకత్వంలో తాను నటించిన లేడీస్ టైలర్ విజయవంతం కావటంతో ఇక సినీ పరిశ్రమ లో వెనక్కి చూడలేదని రాజేంద్ర ప్రసాద్ వంశీకి చాయా గ్రహకుడు రఘుకు ధన్యవాదాలు తెలిపారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై వంశీ ఇంట ర్నేషనల్, ప్రముఖ గాయని శారద(అమెరికా) నిర్వహణలో ప్రఖ్యాత దర్శకుడు రచయిత సంగీత దర్శకుడు వంశీ సినీ జీవిత స్వర్ణోత్సవ వేడుక ఆత్మీయంగా జరిగింది. ముఖ్య అతిథి గా పాల్గొన్న డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సంస్థ పక్షాన వంశీనీ సత్కరించి మాట్లాడారు. వంశీ తన సినీ అను భవాలు ఎన్నిటినో ఆసక్తికరంగా వివరించారు. అధ్యక్షత వహించిన ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ వంశీ సినిమాలు సంగీత ప్రాధాన్యం గా వుంటాయన్నారు. వేదిక పై నిర్మాత ఏడిద రాజా వేమూరి సత్య నారాయణ, హరి ఎంవి, రఘు నటి జయ లలిత తదితరులు పాల్గొన్న వేదిక పై వంశీ రామరాజు స్వాగతం పలుకగా శారద అకునూరి వంశీ సినిమాలు పరిచయం చేసారు. సుంకర పల్లి శైలజ సుధామయి నిర్వహణలో శారద, వేణు రాము ప్రవీణ్ పాడిన వంశీ సినిమాలోని పాటలు ఆకట్టుకున్నాయి.

పశుసంవర్ధక శాఖ మంత్రిని వెంటనే నియమించాలి

- తెలంగాణ గోశాల ఫెడరేషన్ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్

నవతెలంగాణ-అంబర్‌పేట



తెలంగాణలో పశుసంర్ధక శాఖ మంత్రిని వెంటనే నియమించాలని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ సీఎం రేవంత్‌రెడ్డిని డిమాండ్ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో నారాయణి గోసేవా సదన్‌లో ఖనిజ మిశ్రమ గోధానను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా కాచిగూడలోని గోశాల ఫెడరేషన్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నా నేటకీ పశుసంవర్ధక శాఖకు ఒక మంత్రి లేకపోవడం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పశుసంవర్ధక శాఖ బాధ్యతలను నిర్వహిస్తుండటం తెలంగాణ రాష్ట్రానికి దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రికి ఇప్పటికే వెయ్యి పనులు ఉన్నాయని, పశు సంవర్ధక శాఖకు తగినంత సమయం కేటాయించడం ఆయనకు కష్టమని అందరికి తెలుసునన్నారు. ఆవులు, ఇతర జంతువుల సక్రమ అభివృద్ధి జరిగేలా పశుసంవర్ధక శాఖకు వీలైనంత త్వరగా మంత్రిని నియమించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డిని, రాష్ట్ర గవర్నర్ను కలిసి గోశాలల గూర్చి వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. ప్రతి గోశాలకు పశుగ్రాసం, తాగునీటి వసతి కల్పించాలని, పవర్ బోర్ ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రతినిధులు నిర్మల్ కుమార్ జైన్, ప్రేమ్చంద్ మునోత్, మంజుల మునోత్, రిథేష్ జాగీర్దార్, గోశాల ప్రతినిధులు అమృత్ లాల్ సోనీ, మోహన్, కరుణాకరన్, పవన్ తదితరులు పాల్గొన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్ ఆధ్వర్యంలో గత ఏడాది కాలంగా నగరంలోని పలు చిన్న గోశాలలకు గడ్డి, పశుగ్రాసం రూపంలో నెలనెలా సహాయం అందిస్తోందన్నారు.

'ఉమెన్ ఆఫ్ ది ఇయర్' పురస్కారానికి ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్ ఎంపిక

నవతెలంగాణ-హిమాయత్‌నగర్



అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఏడాది రాష్ట్రం నుంచి ఒకరికి వరించే అవార్డును ప్రముఖ సాహిత్యవేత్త, వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్, ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్ కి 'ఉమెన్ ఆఫ్ ది ఇయర్-2025' ఉత్తమ మహిళా పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ మంగళవారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి, అడ్మినిస్ట్రేషన్ ట్రిబ్యునల్ కోర్టు చైర్మన్ జస్టిస్ వామన్ రావు దేశ్ పాండే, అమెరికా దేశ చికాగో స్టేట్, అమీర్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ చైర్మెన్ ఫరూక్ అలీ ఖాన్, హైకోర్టు ప్రముఖ న్యాయవాది ఇట్టా ఉదయశ్రీ తదితరులు పాల్గొని 7న యూనివర్సిటీలో ఈ అవార్డును ప్రదానం చేస్తారని తెలిపారు. సూర్యా ధనంజయ్ ప్రముఖ విద్యావేత్త, ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు శాఖ అధి పతిగా, ఉమెన్ స్టడీస్ డైరెక్టర్‌గా మరెన్నో పదవులను అలం కరించడమే కాకుండా బాధ్యతగా నిర్వర్తించారని, ప్రస్తుతం వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం హైదరా బాద్ వైస్ ఛాన్సలర్‌గా పని చేస్తున్నారన్నారు.ఆమె ప్రముఖ సృజనాత్మక రచయిత్రి విద్యా, సాహిత్య రంగాలలో ఆమె సాధించిన నైపుణ్యం ఎందరికో స్ఫూర్తిదాయకమన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు శాఖలో ప్రొఫెసర్ గా నియమితులైన మొదటి గిరిజన మహిళ అని, అంతేకాకుండా వీరనారి చాకలి అయిలమ్మ మహిళ విశ్వవిద్యాలయానికి తొలి వైస్-ఛాన్సలర్‌గా చరిత్ర సృష్టించారన్నారు. ఈ స్థాయికి ఎదిగిన మొదటి మహిళా గిరిజన విద్యావేత్తగా ఆమె ఉన్నత విద్యా బోధన, తెలుగు సాహిత్యంలో పరిశోధనలో దాదాపు 26 సంవత్సరాల అనుభవం ఉందన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు శాఖలో ఎంఏ, ఎంఫిల్, పీహెచ్ డీ పట్టా పొందారని, 1999లో ఓయూలో తెలుగు శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమితులయ్యారు. ఆ తర్వాత వెనుకకు తిరిగి చూడకుండా అంచెలంచెలుగా ఎదిగిన విదు షీమణి బోధనలతో పాటు ఆమె యూసీజీ నిధులతో పరిశోధన ప్రాజెక్టులు చేశారని, జాతీయ, అంతర్జాతీయ సెమినా ర్లలో పాల్గొన్నారన్నారు. నూరు కంటే ఎక్కువ వ్యాసాలను ప్రచురించారని, అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, శిబిరాలను నిర్వహించారని, ఆమె సొంతంగా తొమ్మిది పుస్తకాలు రాశారని తెలిపారు. పదకొండు పుస్తకాలను సంపాదకత్వం వహించారు. ఆమె పరిశోధకులకు మార్గనిర్దేశం చేస్తున్నారన్నారు. ఆమె పర్యవేక్షణలో 22 మంది పీహెచ్డీ డిగ్రీలు పొందారని గుర్తు చేశారు. మూడు పోస్ట్ డాక్టోరల్ ప్రాజెక్టులు పూర్తయ్యాయని, ఇప్పటి వరకు ఆమె దాదాపు 25 అవార్డులు అందుకున్నారని, ఆమె అమెరికన్ ఫోక్లోర్ సొసైటీలో సభ్యులుగా ప్రశంసలు అందుకున్నారని, ఆమెకు ఈ పురస్కారం ఇవ్వడం తమకు సంతోషంగా ఉందన్నారు.

గాన సభ నిర్వహణలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నవతెలంగాణ-కల్చరల్

రాబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శ్రీ త్యాగరాయ గానసభ నిర్వహణలో గాన సభ ప్రధాన వేదిక పై వివిధ రంగాలకు చెందిన ప్రతిభా వంత మహిళలకు పురస్కారాలు బహుకరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసన మండలి ప్రతి పక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి పాల్గొని సామాజిక సేవా కార్యకర్త ఆత్మీయ నిర్మలకు సంఘ సేవకురాలు భాగ్య లక్ష్మి కి శ్రీ లతా వర్మకు జానపద గాయని శ్రీ మణి కి పురస్కారాలు బహుకరించి మాట్లాడారు. స్త్రీలు ఆర్థికం గా స్వాతంత్ర్య వున్నప్పుడే వారికి కుటుంబ పరంగా సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. ఇందుకోసం ప్రతి స్త్రీ విద్య నేర్చుకొని స్వయం స్వావలంబనతో ఎదగాలని సూచించారు. గాన సభ అధ్యక్షుడు కళా



జనార్ధన మూర్తి అధ్యక్షత వహించిన సభలో గాన సభ పాలక మండలి సభ్యురాలు గుండవరపు గీతా దేవి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-మల్కాజిగిరి-ఉప్పల్
బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించండి : బన్నాల

నవతెలంగాణ-ఉప్పల్



చిల్కానగర్ డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్‌కు విన్నవించారు. మంగళవారం ఆయనను ప్రధాన కార్యాలయంలో కలిశారు. డివిజన్‌లోని పలు బస్తీల్లో, కాలనీలో సీసీ రోడ్లు, స్ట్రాంగ్ వాటర్ డ్రైన్లు, కమ్యూనిటీ హాల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి కోరారు. కుమ్మరి కుంట, న్యూరామ్ నగర్, సాయిరాం నగర్, బీరప్ప గడ్డ, శ్రీనగర్ కాలనీ, స్ట్రామ్ వాటర్ డ్రైన్లు ఏర్పాటు చేయాలని కోరారు. మర్రిచెట్టు ప్రాంతంలో, న్యూ రాంనగర్ బి బ్లాక్ లో, హనుమాన్ టెంపుల్ పక్క వీధిలో, మరల మైసమ్మ టెంపుల్ వద్ద, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పక్కన, నాగదేవత ఆలయం వద్ద మల్లికార్జున్ నగర్ లో రాఘవేందర్ నగర్ కాలనీలో, బీరప్ప గడ్డలు, శ్రీనగర్ కాలనీలో సాయిరాం నగర్ కాలనీలో నూతన సిసి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కమ్యూనిటీ హాల్లో కొరకు అజ్మత్ నగర్ , మాల సంక్షేమ సంఘం, మల్లికార్జున నగర్ లో, చిల్కానగర్ కుమ్మరి సంఘం, న్యూ రామ్ నగర్ కాలనీలో, చిల్కానగర్ గుట్ట పైన మొదలగు ప్రాంతాల్లో కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు.

అనుమతులు అలా - నిర్మాణాలు ఇలా



- కార్పొరేషన్ ఆదాయానికి భారీగా నష్టం

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో కొందరు గృహ అవసరాల కోసం నిర్మాణ అనుమతులు తీసుకుని వాణిజ్య సముదాయాల నిర్మాణాలు చేపడుతున్నారు. దీంతో కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయం భారీగా తగ్గుతుంది. పీర్జాదిగూడ కార్పొరేషన్ 24వ డివిజన్ వరంగల్ జాతీయ రహదారి పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయానికి కూత వేటు దూరంలో ఓ నిర్మాణదారుడు రెసిడెన్షియల్ అనుమతులు తీసుకుని ఏకంగా ప్రధాన రహదారికి అనుకుని భారీ స్థాయిలో కమర్షియల్ నిర్మాణం చేపట్టాడు. దీనికి కార్పొరేషన్‌లో పని చేసే ఓ ఉద్యోగి మద్దతు పుష్కలంగా ఉండడంతో అతన్ని నిలువరించలేకపోతున్నారు. మరి ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మాణ అనుమతులపై దర్యాప్తు జరిపి కార్పొరేషన్ ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తారా లేదా వేచి చూడాలి.

ఇంటర్ విద్యార్థులకు బెస్ట్ ఆఫ్ లక్


- ప్రశాంతంగా పరీక్షలు రాయండి
- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-కాప్రా

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని ఇంటర్ విద్యార్థులు ఎటువంటి ఆలోచనలను మనసులోకి రానివ్వకుండా, ఒత్తిడిలకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఓ ప్రకటనలో విద్యార్థులకు సూచిస్తూ బెస్ట్ ఆఫ్ లక్ చెప్పారు. ఈ సందర్భంగా ఇన్నాళ్లు పడిన కష్టానికి తగిన విజయం మీకు అందాలని కోరారు. విద్యార్థులకు భవిష్యత్‌కు కీలకమైన మలుపు ఇంటర్ అని పేర్కొన్నారు. పరీక్ష హాల్‌కు సకాలంలో చేరుకోవాలని తెలిపారు. ప్రశాంతంగా పరీక్షలు రాసి లక్ష్యాన్ని చేరుకోవాలని పేర్కొన్నారు.

రోడ్డు మధ్యలో ఉన్న కట్టడాలను తొలగించాలి

నవతెలంగాణ - చర్లపల్లి



మల్లాపూర్‌లోని నోమా ఫంక్షన్ హాల్‌కు ఎదురుగా ఉన్న రోడ్డు పక్కన ఉన్న ఇంటర్నల్ రోడ్డు మధ్యలో ఉన్న కట్టడాలను తొలగించాలని స్థానికులు జీహెచ్ఎంసీ అధికారులను కోరగా జీహెచ్ఎంసీ కాప్రా సర్కిల్ అధికారులు రోడ్డును సందర్శించారు. రోడ్డుపై ఉన్న బాత్రూం, పక్కనున్న కట్టడాలను పరిశీలించారు. రోడ్డు మధ్యలో ఉన్న ఈ కట్టడాల వల్ల తమ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానిక మహిళలు అధికారులకు విన్నవించుకున్నారు.

నాచారంలో మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం

నవతెలంగాణ - చర్లపల్లి



మాదిగ అమర వీరుల దినోత్సవం సందర్భంగా నాచారం జేఏసీ ఆధ్వర్యంలో అమరవీరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తరతరాలుగా అణిచివేయబడిన కులాలు చైతన్యమై వారి హక్కుల కొరకు ఉద్యమాలు మొదలై వారి అస్తిత్వ పునాదులను నిర్మించుకునే ఈ ప్రక్రియలో జరుగుతున్న పోరాటమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమం లక్ష్య సాధనలో, వర్గీకరణ సాధనలో వారి త్యాగం మరువలేనిదన్నారు. స్వాతంత్ర, తెలంగాణ పోరాటంలో అసువులు బాసిన అమరుల తీరుగానే మాదిగ జాతి కొరకు ఈ సమాజంలో మార్పు కొరకు జరిగిన అనేక ఉద్యమాలలో పాలుపంచుకొని ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ఆశయాలు స్మరించుకుంటూ మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం జరుపుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాచారం దళిత సంఘాల జేఏసీ నాయకులు కరాటే శ్రీరామ్, సంజన్న వేముల మారయ్య, దాసరి కర్ణ, కోరపాకు అంజి, చింతా మధు, ఆటో కుమార్, దేవులపల్లి యాదగిరి, శివ, బి ఎన్ రాజు, సంతోష్, ప్రమోద్, నల్ల రాధాకృష్ణ, యాకస్వామి, అశోక్ బాబు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య..బీజేపీ సంబరాలు



నవతెలంగాణ-కాప్రా

కరీంనగర్, అదిలాబాద్ నిజామాబాద్, మెదక్ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్య మొదటి ప్రాధాన్యతలో భారీ మెజారిటీతో ఘన విజయాన్ని సాధించిన సందర్భంగా డాక్టరు ఎ ఎస్ రావు నగర్ డివిజన్ బీజేపీ నాయకులు రాధికా చౌరస్తా వద్ద టపాకాయలు పేల్చి మిఠాయిలు పంచి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. బీజేపీకి భారీ విజయాన్ని అందించిన ఉపాధ్యాయ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షురాలు తుమ్మల సంధ్య నర్సిరెడ్డి, అంబటి వెంకటాచలం, జిల్లా కార్యదర్శి, గిరిగౌడ్, ఉమా శ్రీధర్, సిద్దూరి సంపత్ రావు, ధొంతుల ప్రభాకర్, రజనీకాంత్ రెడ్డి శివకామేశ్వరి,రణం సిద్దేశ్వర్, నర్సిరెడ్డి, సందీప్ చారి, సోమేష్ నాయుడు, గంగాధర్, కరుణాకర్, సాత్విక్,సీ భాగ్యలక్ష్మి, జి భాగ్యలక్ష్మి, ప్రసాద్ , బాలకృష్ణ,పృధ్వి వెనదస్, ఆంజనేయులు, నాగేందర్ మొదలైన పాల్గొన్నారు.

ఎంపీ ఈటలను కలిసిన కట్టమైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు

నవ తెలంగాణ -శామీర్ పేట



శామీర్ పేట కట్టమైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు మంగళవారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీకట్ట మైసమ్మ ఆలయ ప్రాగణంలో విద్యుత్ దీపాల ఏర్పాటు కోసం సహకరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో సోలార్ లైట్లు ఏర్పాటు చేసేలా చూడాలని ఆయనను కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శామీర్ పేట్ కట్ట మైసమ్మ ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

పంటల మద్దతు ధర గ్యారెంటీ చట్టం చేయాలి



నవతెలంగాణ -శామీర్ పేట

పంటల మద్దతు ధర గ్యారంటీ చట్టం చేయాలని , పంటల భీమాను కొనసాగించాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం శామీర్ పేట మండలంలోని బొమ్మరాసిపేటలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రతినిధులు బాలన్న గారి రాజిరెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌరవ అధ్యక్షులు సామల వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నిమ్మల నరసింహ, జిల్లా అధ్యక్షులు డీ.జంగయ్య, జిల్లా కార్యనిర్వాక కార్యదర్శి డి.జి.నరేందర్ ప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో రైతులు కే మహేందర్ రెడ్డి, జి కృష్ణ, వై కృష్ణారెడ్డి, ఎం సత్యనారాయణ రెడ్డి, ఎం నరసింహ, యు సుధాకర్ రెడ్డి,కే రాఘవరెడ్డి, బి కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

బీకేఎస్ జెండా ఆవిష్కరణ

నవతెలంగాణ-శామీర్ పేట



భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం శామీర్ పేట మండల కేంద్రంలో భారతీయ కిసాన్ సంఘ్ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భముగా భగవాన్ బలరాం విగ్రహానికి పూలమాల వేసి పతాకావిష్కరణ గావించిన గ్రామ అధ్యక్షుడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పన్యాల వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి బరంపేట మల్లారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే సురేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కే రాజేందర్ రెడ్డి, ఎస్ ప్రభాకర్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నరసింహారెడ్డి, లక్ష్మారెడ్డి గ్రామ రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
హైదరాబాద్
HMDA
బుధవారం | మార్చి 05, 2025 | www.navatelangana.com

బ్యాంక్ ఉద్యోగి అదృశ్యం



నవతెలంగాణ- నాగోల్

ఎస్ బ్యాంకులో పనిచేసే ఓ ఉద్యోగి విధులకు వెళ్లి ఇంటికి తిరిగి వచ్చి మళ్ళీ బ్యాంకులో పని ఉందని వెళ్లి అదృశ్యమైన సంఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ శివనాగ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగోల్ డివిజన్‌లోని బండ్లగూడ రాఘవేందర్ నగర్ కాలనీ రోడ్ నెంబర్ 2లో తన కుటుంబ సభ్యులతో నివాసం ఉంటున్న ఎస్ బ్యాంకులో పనిచేస్తున్న అత్యం ప్రశాంత్ అనే వ్యక్తి ఈ నెల 3న బ్యాంకు విధులకు వెళ్లి అదే రోజు సాయంత్రం 7:30 గంటల ప్రాంతంలో ఇంటికి చేరుకొని తిరిగి బ్యాంకులో పని ఉందని చెప్పి తన చెక్కుబుక్కులను తీసుకొని టీఎస్ 014300 ద్విచక్రనంతో వెళ్లి తిరిగి రాలేదు. దీంతో అదే రోజు రాత్రి పదిన్నర గంటలకు కుటుంబసభ్యులు అతనికి ఫోన్ చేయగా ఆలస్యంగా ఇంటికి తిరిగి వస్తానని చెప్పాడు. తిరిగి రాకపోవడంతో మరోసారి ఫోన్ చేయగా స్విచ్ ఆఫ్ ఉండడంతో పరిసర ప్రాంతాలలో, బంధుమిత్రుల వద్ద ఆచూకీ కోసం వెతికారు. అయినా ఫలితం లేకపోవడంతో అతని తల్లి లక్ష్మీ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మాతా, శిశు ఆరోగ్య పరిరక్షణలో ఆశాల పాత్ర కీలకం

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి

నవతెలంగాణ-సిటీబ్యూరో



మాత, శిశు ఆరోగ్య పరిరక్షణలో ఆశాల పాత్ర ఎంతో కీలకమని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి అన్నారు. మల్కాజిగిరి, బాలానగర్ పీహెచ్‌సీలలో మంగళవారం నిర్వహించిన 'ఆశా డే' కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. నియమిత గర్భవీక్షణ పరీక్షలు, సంస్థాగత ప్రసవాల ప్రోత్సాహం, నూతన జన్మించిన శిశువుల ఆరోగ్య పర్యవేక్షణ చేయడం ఎంత ముఖ్యమో వివరించారు. పోషకాహారం, ఐరన్ సప్లిమెంటేషన్, అనీమియా నివారణ పై అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. నాన్ కమ్యూనికేబుల్ వ్యాధుల (NCDs) నియంత్రణ లో భాగంగా హైపర్‌టెన్షన్, డయాబెటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి, అవసరమైన వారికి తగిన రిఫరల్ సేవలు అందించాలి అని తెలిపారు. మహిళల మాసిక శుభ్రత, కుటుంబ నియంత్రణ విధానాలు పై అవగాహన కల్పించాలని సూచించారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల సమయంలో విధులు సమయానికి నిర్వహించడం, నివేదికలను సమర్పించడం ఎంత ముఖ్యమో తెలియజేశారు. అలాగే, అన్ని పరీక్ష కేంద్రాల్లో ఓ ఆర్ ఎస్ (ఓరల్ రీహైడ్రేషన్ సాల్ట్) సరిపడా నిల్వలో ఉంచి, అవసరమైన విద్యార్థులకు అందుబాటులో ఉండేలా చూడాలి అని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య సేవలందించడంలో ఎన్ఎంల, ఆశా కార్యకర్తల సేవలను కొనియాడుతూ, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే దిశగా వారు అంతులేని కృషి కొనసాగించాలి అని తెలిపారు.

అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండించండి..

- సీఐటీయూ జవహర్‌నగర్ మున్సిపల్ నాయకులు శివ నారాయణ

నవతెలంగాణ - జవహర్ నగర్



మినీ అంగన్వాడీ లతోపాటు అంగన్వాడి టీచర్స్ లను ప్రభుత్వం పోలీసుల చేత అక్రమ అరెస్టు పాల్పడుతున్నదని సీఐటీయూ జవహర్‌నగర్ మున్సిపల్ నాయకులు శివ నారాయణ ఒక ప్రకటనలో అన్నారు. గత 11 నెలలుగా పెండింగ్ లో ఉన్న మినీ అంగన్వాడీల ఏరియర్స్ వేతనాలను విడుదల చేయాలని, పెరిగిన వేతనాలు వెంటనే అమలు చేయాలని ప్రజా దర్బార్ ప్రజావాణిలో వినతి పత్రాలు ఇవ్వడానికి బయల్దేరు వెళుతున్న మినీ టీచర్లతో పాటు, అంగన్వాడీలను అక్రమంగా రాత్రి నుంచే హౌస్ అరెస్టులు చేయడాన్ని ఖండిస్తున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ నిర్బంధ పాలనకు తెరతీస్తోందన్నారు. ప్రజా పాలన అంటున్న ముఖ్యమంత్రి అంగన్వాడీలను అరెస్టులు చేయడం ఏంటని ప్రశ్నించారు ? అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాల్సింది పోయి, అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్లో పెట్టడం నిర్బంధాన్ని ప్రయోగించడం చేయడం వల్ల సమస్యలు పరిష్కారం కావని అన్నారు. అరెస్ట్ చేసిన అంగన్వాడీలను వెంటనే భేషరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రైతులకు భూసార పరీక్షల పత్రాలు అందజేత



నవతెలంగాణ - శామీర్‌పేట

మూడు చింతలపల్లి మండలం ఉద్దమర్రి గ్రామంలో మంగళవారం శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజిత్తు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇక్రిసాట్ - లారస్ ల్యాబ్ ప్రాజెక్ట్ సంయుక్తంగా రైతులకు భూసార పరీక్షల పత్రాలు రైతులకు అందజేశారు. అనంతరం శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజిత్తు మాట్లాడుతూ రైతులకు వారి నేల ఆరోగ్యంపై మంచి అవగాహన కల్పించడం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం లక్ష్యంగా ఇక్రీసాట్ -లారస్ ల్యాబ్ సంయుక్తంగా కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో, రైతులకు నేల ఆరోగ్య నివేదికలు అందించబడ్డాయి. ఉద్దమర్రి గ్రామం రైతుళ్ళు 216,కేశవపూర్ రైతులు 120 ఈ కార్యక్రమానికీ హాజరై నేల ఆరోగ్య నివేదికలు అందుకున్నారు.డా. పుష్పజీత్ మరియు ప్రాజెక్ట్ బృందం ఈ నివేదికలను,రైతులు వారి నేల పరిస్థితులను అర్థం చేసుకోవడంలో మరియు పంట ఎంపిక, వ్యవసాయ పద్ధతులపై సమాచారంతో నిర్ణయాలు తీసుకోవడంలో సహాయపడతారు.

ఇంటరాక్టివ్ సెషన్ రైతులను ప్రశ్నలు అడగడానికి, వారి అనుభవాలను పంచుకోవడానికి ప్రోత్సహించింది, నేల నిర్వహణ వ్యూహాలపై లోతైన అవగాహనను పెంపొందించింది. ఉత్పాదకత, స్థిరత్వాన్ని పెంపొందించడానికి శాస్త్రీయ నేల నిర్వహణ పద్ధతులను అవలంబించడానికి సామూహిక నిబద్ధతతో ఈవెంట్ ముగిసింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, హార్టీకల్చర్ ఆఫీసర్ మరియు ఇక్రిసాట్ అధికారులు హాజరయ్యారు. ఉద్దమర్రి గ్రామ రైతు సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి ఆంజనేయులు, ఆదర్శ రైతు మల్లారెడ్డి ,కేశవపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

మసీదుల వద్ద మౌలిక వసతుల కల్పనకు కృషి

- కార్పొరేటర్ రావుల శేషగిరి.

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,గాజులరామారం డివిజన్ పరిధిలోని మసీద్,ఈద్గా,దర్గాల వద్ద తగిన మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తానని స్థానిక కార్పొరేటర్,గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి అన్నారు. మంగళవారం గాజులరామారంలోని మజీద్-ఏ-హుస్సేని దర్గాలో నీటి సమస్యపై దర్గా మత పెద్దలతో చర్చించారు.ప్రతి మసీదులో ఏలాంటి నీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు..

నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కట్టుబడి ఉంటానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు.మంగళవారం గాజుల రామారం డివిజన్ పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్(ఏ),కైసర్ నగర్ ఆయా కాలనీల వాసుల విన్నపం మేరకు రూ. 32 లక్షలతో సీసీ రోడ్లు మంజురైనా సందర్భంగా ఆ కాలనీ వాసులతో కలిసి రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కూన మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా ప్రజా శ్రేయస్సు కోసం పని చేస్తానన్నారు.ప్రజల సంక్షేమమే తన సంకల్పం అన్నారు.జిల్లా ఇన్‌చార్జి మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కు కాలనీవాసుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలరాం,రషీద్ బేగ్,పద్మ, లక్ష్మి,మహమ్మద్ తాసిఫ్,లాల్ మహమ్మద్,దుర్గేష్,హైమద్, జమీల్,మహమ్మద్ దావూద్, జబ్బార్, సలీం, అలీమ్, పురుషోత్తం,నరేందర్ రెడ్డి, అబ్దుల్ రజాక్,హబీబ్ రసూల్,కళాధర్ బిలాల్,జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

దరువు అంజన్నకు పరామర్శ

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట



ఓయూ జేఏసీ చైర్మెన్,ప్రజా గాయకులు దరువు అంజన్న మాతృమూర్తి కమ్మరి లలితమ్మ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు.మంగళవారం టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి దరువు అంజన్నను గాజులరామారం డివిజన్ పరిధిలోని ద్వారకనగర్‌లో గల ఆయన నివాసంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరారు.జానకిరామ్,కరుణాకర్ రెడ్డి పాల్గొన్న వారిలో ఉన్నారు.



కొంపల్లి మున్సిపాలిటీ దుల్లపల్లి వాసులు రవీందర్ కుమార్తె వివాహం లో మంగళవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు బైరి శివ కుమార్ గౌడ్, ఆదిరెడ్డి మోహన్ రెడ్డి, దొడ్ల శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి , కోలన్ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ

నవతెలంగాణ - శామీర్‌పేట



శామీర్ పేట కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ చేపట్టగా శామీర్ పేట గ్రామానికి చెందిన శావర్తి గణేష్ వారి కుటుంబ సభ్యులు 50 కేజీల బియ్యం అందజేశారు. అలాగే బండి బాలరాజు గౌడ్- మహేశ్వరి దంపతులు, వారి కుటుంబ సభ్యులు అన్నదానానికి సహకరించారు. భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

పీహెచ్డీ సబ్మిషన్ గడువును పెంచాలి

- ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్

నవతెలంగాణ-ఓయూ

2018లో అడ్మిషన్ పొందిన పరిశోధక విద్యార్థులు కరోనా వల్ల రెండేండ్లు నష్టపోయారు. జాతీయస్థాయిలో పరిశోధక విద్యార్థులకు ఇచ్చే ఫెలోషిప్‌లు, యూనివర్సిటీలు ఇచ్చే ఫెలోషిప్‌లు కూడా లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమై పిహెచ్డీ సబ్మిషన్ చేయలేకపోయామని ఏఐఎస్ఎఫ్ ఒక ప్రకటనలో వెల్లడించింది. కరోనా అనివార్యత వలన యూజీసీ రెండేండ్లు గడువు పెంచినప్పటికీ దాన్ని పాటించడంలో యూనివర్సిటీ విఫలమైందని, గడువుపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం వల్ల అత్యధికంగా గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన మొదటి తరం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, వారు ఈనేండ్లు పడిన శ్రమ వృథా అవుతుందని తెలిపారు. కావున ఇప్పటికైనా ఓయూ వీసీ, రిజిస్ట్రార్ పరిశోధక విద్యార్థుల సమస్యలపై సానుకూలంగా స్పందించి, 2018 పరిశోధక విద్యార్థులకు సబ్మిషన్‌కి గడవు పొడగించి పీహెచ్డీ పూర్తి చేసుకునే అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.

టీఎన్జీవోస్ మహిళా దినోత్సవ వేడుక పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ నాన్ గెజిటెడ్ కేంద్ర సంఘం ఈనెల 7న నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్, కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్, సహాధ్యక్షులు కె.ఆర్.రాజ్ కుమార్ వేడుకలకు హాజరు కావడానికి మహిళా ఉద్యోగులకు ప్రత్యేక అనుమతి కోరుతూ ఇచ్చిన వినతి పత్రంపై స్పందిస్తూ అంగీకారాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ నగర శాఖ అధ్యక్షులు కె.శ్రీకాంత్, కార్యదర్శి హరికృష్ణ, కేంద్ర సంఘ మహిళా సభ్యులు శైలజ, గీత, జిల్లా సభ్యులు సుజాత నగర శాఖ మహిళా సభ్యులు వరలక్ష్మి, కలెక్టర్ కార్యాలయ ఉద్యోగులు, సాహిత్ సాగర్ పాల్గొన్నారు. అనంతరం విక్రమ్ కుమార్, శ్రీకాంత్ మాట్లాడుతూ హైదరాబాద్ జిల్లా హెచ్‌వోడీలలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం పిలుపునిచ్చారు.

డాక్టరేట్ పొందిన తోకల విజయ కుమార్



నవతెలంగాణ-ఓయూ

జనగామ జిల్లా, రఘునాథపల్లి మండలం, కుర్చపల్లి గ్రామానికి చెందిన తోకల వెంకటయ్య సరోజనల కొడుకు తోకల విజయ కుమార్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. 'పబ్లిక్, ప్రయివేట్‌రంగ బ్యాంకులలో డిజిటల్ బ్యాంకింగ్ వినియోగంపై రిస్క్, రివార్డు-కస్టమర్ల ప్రభావం' అనే అంశంపైన డాక్టర్ కొర్రెముల శ్రీనివాస్ కామర్స్ విభాగం ఓయూ పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు ఓయూ నుంచి డాక్టరేట్ అందుకున్నాడు. విజయ కుమార్ తెలంగాణ విశ్వావిద్యాలయంలో ఎం.కామ్ పూర్తి చేసి నెట్, జెఆర్ఎఫ్, సెట్ అర్హత సాధించాడు. అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుండి ఎంబీఏ పట్టా పొందాడు. ఇప్పుడు ఓయూ నుండి అత్యున్నత డిగ్రీ అయినా డాక్టరేట్‌ని పొందాడు. ఇప్పుడు ఓయూలోనే ఆధ్యాపాకునిగా పని చేస్తున్నారు. డాక్టరేట్ పొందిన విజయ కుమార్‌ని కుటుంబ సభ్యులు, గ్రామస్థులు అభినందించారు.

శునకాన్ని తీసుకెళ్తున్న అంబులెన్స్ యజమానిపై కేసు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఓ శునకాన్ని కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం సైరన్‌తో అంబులెన్స్‌లలో అతివేగంగా తీసుకెళ్లిన ఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. అతివేగంగా సైరన్ మోగిస్తూ.. వెళ్తున్న అంబులెన్స్ వాహనాన్ని పంజాగుట్ట ట్రాఫిక్ పోలీస్ అనుమానంతో స్పెషల్ డ్రైవ్ తనఖీలు చేశారు. ముందుగా ట్రాఫిక్ పోలీసుల అంబులెన్స్ లోపల రోగి ఉన్నాడా లేడా అని చూసేందుకు డోర్ తీసి షాక్‌కు గురయ్యారు. స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిత్యం తనిఖీల్లో ఉండే వెస్ట్ జోన్ ట్రాఫిక్ విభాగం ఏసీపీ కట్ట హరిప్రసాద్‌లు.. అంబులెన్స్‌లో పెంపుడు కుక్క తరలింపునూ చూసి డ్రైవర్‌తో పాటు ఉన్న వ్యక్తిని విచారించారు. వారు మియాపూర్‌లోని ఆస్పత్రిలో కుక్కకు వేసేక్టమీ ఆపరేషన్ కోసం తీసుకువెళ్తున్నామంటూ సమాధానం చెప్పారు. దీంతో మనిషి ప్రాణాలు కాపాడే బాధ్యత వహించాలని ప్రభుత్వం ప్రోటోకాల్ ప్రకారం సైరన్ వాహనాలు రహదారులపై ప్రయాణించే వేసులుబాటు ఇస్తే ఇలా చేయడం సమంజసం కాదని అంబులెన్స్ సైరన్ దుర్వినియోగంపై అంబులెన్స్ యజమాని మీద కేసు నమోదు చేశారు. ఇలాంటివి పునరావృత్తం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నీటి సౌకర్యం, డ్రయినేజీ పైప్‌లైన్ ఏర్పాటు చేయండి

- వాటర్‌బోర్డు ఎండీకి డాక్టర్ ముజీబ్ విజ్ఞప్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

గచ్చిబౌలి టీఎన్జీవో ముచువల్లి ఎయిడెడ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీలో నీటి సౌకర్యం, నల్ల కనెక్షన్స్, ప్రెషర్ పెంపు, నూతన డ్రయినేజీ పైప్‌లైన్ వ్యవస్థ ఏర్పాటుతో పాటు అదనపు నీటి పైపులు ఏర్పాటు చేయాలని హెచ్‌డబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఏఎస్‌ను టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి, టీఎన్జీవో గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు, సొసైటీ డైరెక్టర్ కస్తూరి వెంకటేశ్వర్లు, వాటర్‌బోర్డు జీఎం ఖాదర్ నేతృత్వంలో కలిసి సొసైటీ ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి వినతి పత్రం సమర్పించారు. టీఎన్జీవో సంఘం విజ్ఞప్తి మేరకు ఎండీ అశోక్ రెడ్డి వెంటనే స్పందించి టీఎన్జీవో కాలనీ సమస్యలు వెంటనే పరిష్కారయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

మంత్రిని వెంటనే సస్పెండ్ చెయ్యాలి

- డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ మాల మహానాడు జాతీయ అధ్యక్షులు

నవతెలంగాణ-ఓయూ



మాజీ కేంద్ర మంత్రి, ప్రస్తుత మధ్యప్రదేశ్ పంచాయతీ, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ప్రహలాద్ పటేల్ రాజ్‌ఘర్ జిల్లాలో జరిగిన వీరంగన రాణి అవంతి భాయిలోధి విగ్రహం ఆవిష్కరణ సందర్భంగా ప్రజలను బిక్ష గాళ్ళుగా తక్కువ చేసి మాట్లాడటం చాలా సిగ్గు చేటు అని జాతీయ మాలమహానాడు అధ్యక్షుడు డా. పబ్బతి కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతీ ఐదేండ్లకు ప్రజల కాళ్ళు మొక్కి అధికారం పొందుతున్న బీజేపీ లాంటి రాజకీయ నాయకులు నిజమైన బిక్షగాళు అన్నారు. ఎన్నకల ముందు వందల కొలది హామీలు ఇచ్చిన బీజేపీ ఎన్నికల్లో గెలిచిన తరువాత హామీలు అమలు చేయండని అడిగిన ప్రజలు ఎట్లా బిక్షగాళ్ళు అవుతారు. ఇప్పటికే దేశాన్ని అమ్మేసి ప్రజలను మరింత పేదరికంలోకి నెట్టింది బీజేపీ. అది మరిచిపోయి తమ ఓట్లతో ప్రజాస్వామ్యన్ని బతికిస్తున్న ప్రజలను బిక్షగాళ్ళతో పోల్చి అవమాణించిన సదరు బీజేపీ మంత్రిని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి పదవిని రద్దు చేయాలనీ పబ్బతి డిమాండ్ చేశారు.

సంబురాల్లో సికింద్రాబాద్ బీజేపీ నాయకులు



నవతెలంగాణ-ఓయూ

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ అభ్యర్థి మల్కా కొమురయ్య సాధించిన విజయానికి సికింద్రాబాద్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ఘనంగా సీతాఫల్‌మండి చౌరస్తాలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి పటాకులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగ పాణి, కన్వీనర్ కె.నాగేశ్వర్ రెడ్డి, రాచమాల కృష్ణమూర్తి, కనకట్ల హరి, వేణు యాదవ్, పోచయ్య యాదవ్, అనిత అనుష, సరోజ, మంజుల, భానుమతి, డివిజన్ అధ్యక్షులు నరేష్, ఉపేందర్, ఆదర్శ్, సౌందర్య, సాయి, మాజీ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, రాము వర్మ హనుమంతు ముదిరాజ్, బీజేవైఎం మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ గెలుపు రానున్న రోజులలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అందుకు ప్రజలు ముందుగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయ డక్క మోగించారని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్‌లో సత్తా చాటుదామని భరత్ గౌడ్, మేకల సారంగపాణి తెలిపారు.

రెండో రాజధానిగా హైదరాబాద్‌ను అడ్డుకోవడం అంబేద్కర్‌ను అవమానించడమే..

- దక్షిణాది జేఏసీ చెర్మెన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

దేశ రెండవ రాజధానిగా హైదరాబాద్ కాకుండా అడ్డుకుంటామని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ప్రకటించడం అంటే అంబేద్కర్‌ను అవమానిచ్చాడామేనని దక్షిణాది జేఏసీ చెర్మెన్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ అన్నారు. మంగళవారం జేఏసీ కార్యలయంలో కో చెర్మెన్‌లు సుంకే సంపత్, శంకర్‌ల్లో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటు కంటే హైదరాబాద్ దేశ రెండో రాజధానిగా ఐతే 100 రేట్లు అధికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ విషయంలో బహిరంగ చర్చకు తాను సిద్ధమని చిత్తశుద్ధి ఉంటే నా సవాల్‌ను ప్రొఫెసర్ కోదండరాం స్వీకరిచాలని తెలిపారు.